సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 5 - ఆదివారం 11 డిసెంబర్, 2016 సంపుటి : 2 సంచిక 11 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00



## కరెంటు స్థంభాల ఏర్పాటు

**రాజధాని ప్రతినిధి, ఉండవల్లి :** ఉండవల్లిలోని ముఖ్యమంత్రి అతిథి గృహం నుంచి వెలగపూడి సచివాలయం వరకు రహదారులకు యుద్ధప్రాతిపదికన కరెండు స్థంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రకాశం బ్యారేజీ నుంచి ముఖ్యమంత్రి ఇంటి వరకు మాత్రమే కరెంటు సౌకర్యం ఉన్న విషయం తెలిసిందే... ఈ నెల మొదటి నుంచి పూర్తిస్థాయి పరిపాలనను సచివాలయం నుంచే అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకోవడంతో కరకట్టకు ఇరువైపులా ఉన్న ముళ్లతుప్పలను తొలగించి, గోతులను తవ్వుతున్నారు. ఇప్పటికే కరెంటు స్థంభాలను రప్పించారు. ఒకవైపు సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణాలు జరుగుతుండగా మరో వైపు కూలీలు గోతులు తవ్వుతుండగా, మరోవైపు ప్రొక్లెయిన్లు స్థంబాలను నిలుపుతున్నాయి. కరకట్టపై రాత్రిపూట ప్రయాణించ వాహనదారులు ఎక్కడ గుంతలున్నాయో తెలియక ఒక్కోసారి ప్రమాదాల బారిన పడుతుండే వారు. ప్రస్తుతం ఈ కరెంటు స్థంభాల నిలుపుదలతో పరిసర ప్రాంతాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## దివ్యాంగులపై ప్రత్యేక శ్రద్ధ : సీఎం



**రాజధాని ప్రతినిధి,విజయవాడ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో దివ్యాంగుల 300 ఉద్యోగాలును భర్తీ చేస్తామని ప్రకటించారు. అందరికీ ఇళ్లు కట్టిస్తామని, ఈ ఏడాది 2,500 ట్రై సైకిళ్లు పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 1982లో పార్టీ పెట్టినప్పటి నుంచి కోటేశ్వరరావు పనిచేస్తున్నారు, కోటేశ్వరరావును ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరముందన్నారు. సమస్యలను అధిగమించే శక్తి ఉన్న విభిన్న ప్రతిభావంతులు ఉన్నారనీ వారిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. దివ్యాంగుల ఫించన్‌పైనే రూ. 805 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. పేదరికాన్ని నిర్మూలిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, పీతల సుజాతలు పాల్గొన్నారు.

**దుబాయ్ పర్యటన షెడ్యూల్ ఖరారు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుబాయ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 11 నుంచి 14 వరకు దుబాయ్‌లో సీఎం పర్యటించనున్నారు. ఇందులో భాగంగా దుబాయి కింగ్ ప్రిన్స్ క్రౌన్‌తో పాటు బహుళజాతి కంపెనీల సీఈవోలతో చంద్రబాబు భేటీ కానున్నారు. అమరావతిలో మౌలిక వసతుల కల్పనలో భాగస్వామ్యం, ఏపీలో పెట్టుబడుల కోసం చర్చలు జరుపనున్నారు. బాబు వెంట ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం వెళ్లనుంది.



## వంగవీటి, రాంగోపాల్ వర్మ భేటీ

"వంగవీటి" సినిమా నిర్మాణంపై మొదటి నుంచి అభ్యంతరం తెలుపుతున్న వంగవీటి రాధాకృష్ణ, రత్నకుమారిలతో దర్శకుడు రాంగోపాల్ వర్మ శనివారం ఉదయం భేటీ అయ్యారు. సినిమా రూపొందించడానికి ముందే వంగవీటి ప్రత్యర్థులైన దేవినేని కుటుంబ సభ్యులను కలిసిన వర్మ, దాదాపు సినిమా నిర్మాణం మొత్తం పూర్తయిన తర్వాత వంగవీటి రాధాకృష్ణ, రత్నకుమారిలను కలిశారు. సినిమాలో దివంగత రంగా, రాధాల పాత్రలను ఎలా చూపిస్తారన్న విషయమై వాళ్ల అనుమానాలను నివృత్తి చేశారన్నారు.. సినిమా షూటింగ్ ప్రారంభమైన సమయంలో కూడా రత్నకుమారితో భేటీ అయ్యేందుకు వర్మ ప్రయత్నించినా.., రత్నకుమారి అందుకు అంగీకరించలేదు. ఇప్పుడు జరిగిన ఈ భేటీలో వర్మతో పాటు నిర్మాత దాసరి కిరణ్ కుమార్, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని పాల్గొన్నారు.

### ఆర్‌బీఐ తీరుని

## తప్పుబడుతున్నాం

- అన్ని బ్యాంకులకు సమానంగా నగదు ఇవ్వాలి
- సాధారణ పరిస్థితికి ఆరేడు నెలలు

**హైదరాబాద్:** దేశంలో చలామణిలో ఉన్న 84 శాతం విలువైన కరెన్సీని రద్దు చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోకుండా రిజర్వ్ బ్యాంకు వ్యవహరించిన తీరు దారుణమని అఖిలభారత బ్యాంకు అధికారుల సంఘం(ఏఐబీఓఏ) విమర్శించింది. రిజర్వ్ బ్యాంకు వైఖరిని తప్పుపడుతున్నామంది. నోట్ల రద్దుకు ముందు అవసరమైన ఏర్పాట్లు ఆర్‌బీఐ చేయకపోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.నాగరాజన్ తెలిపారు. సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్, తెలంగాణ, ఏపీ విభాగం ప్రధానకార్యదర్శి వి.అనిల్‌కుమార్, ఇతర సభ్యులు ఐ.హరినాథ్, వెంకటేశ్వర్లు, రవిచంద్ర, రాజేంద్రప్రసాద్‌తో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంకులకు మాత్రం రిజర్వ్ బ్యాంకు డబ్బులు ఇస్తోం దని.. వివక్ష లేకుండా అన్ని బ్యాంకులకు సమానంగా నగదు ఇవ్వాలన్నారు. దేశంలో రెండు లక్షల ఏటీఎంలు ఉంటే 35 వేల పనిచేస్తున్నాయని నాగరాజన్ తెలిపారు. డిసెంబరు 30 నాటికి పరిస్థితి మెరుగవుతుందని, సాధారణ స్థితికి రావడానికి ఆరేడు నెలలు తీసుకుంటుందన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. బ్యాంకు ఉద్యోగులను విమర్శించడం సరికాదన్నారు. 'బ్యాకింగ్ రంగాన్ని కాపాడండి' అనే నినాదంతో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు హైదరాబాద్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎస్‌బీహెచ్ సహా ఇతర ఎస్‌బీఐ అనుబంధ బ్యాంకులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.



## వైఎస్ జగన్‌కు ఘనస్వాగతం

**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** నగరానికి చేరుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,శాసనసభ ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికి, నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనస్వాగతం పలికారు. నగరంలోని విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య కుమార్తె వివాహానికి ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## పురస్కారాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** వివిధ సామాజిక అంశాల్లో అత్యంత ప్రతిభాపాటవాలు చూపిన క్రైస్తవులకు పురస్కారాలు అందచేస్తామని ఆసంస్థ కార్యనిర్వాహక సంచాలకులు కేవీ విజయకుమార్ తెలిపారు. సామాజిక సేవ, విద్య,వైద్య, సాహిత్యం, సంగీతం, లలితకళలు, రంగస్థలం విభాగాల్లో విశేష సేవలందించిన క్రైస్తవులు పురస్కారాల కోసం దరఖాసు చేసుకోవచ్చున్నారు. చర్చిల అధిపతులు, క్రిస్టియన్ సంస్థలు, సంఘ పెద్దలు, ఫోటోలు, సంతకం చేసిన సిపార్సులతో, పూర్తి చేసిన దరఖాస్తులను డిసెంబరు 9లోపు కార్యనిర్వాహక సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్సు కార్పోరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావన్‌కోర్, అరవింద క్లాత్ షోరూం పైన, ఎన్టీఆర్ సర్కిల్, పటమట, విజయవాడ చిరునామాకు పంపాలన్నారు. వివరాలకు కార్యాలయ పనివేళల్లో 0866-2491148, 9849901148, 7396284529, టోల్ ఫ్రీ,1800.425.1068 సంప్రదించాలని విజయకుమార్ తెలిపారు. నామినేషన్ ఫారంలను కార్పొరేషన్ వెబ్‌సైట్ డబ్ల్యూ, డబ్ల్యూ, డబ్ల్యూ క్రిస్టియన్ మైనారిటీస్.ఏపీ. ఎన్ఐసి. ఇన్. నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు.



## డా. జీవనలత వితరణ

**రాజధాని ప్రతినిధి, కొల్లూరు:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబరు 1న కొల్లూరు పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్. జీవనలత రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. గర్భిణీలకు పోషకాహారం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి, ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె ప్రజలకు ఉద్బోంధించారు.



## ఈవారం రాజధాని

- మార్చి 1 నుంచి ఇంటర్, 17 నుంచి టెన్త్ పరీక్షలు : మంత్రి గంటా శ్రీనివాసరావు
- పేదలకు రూ.10 వేల ముందస్తు రుణం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఏప్రిల్ 20 -30 మధ్య ఇంజనీరింగ్ , ఇతర పరీక్షలు : మంత్రి గంటా శ్రీనివాసరావు
- ఇంటింటి సర్వే ఇక ఆపేద్దాం : ముఖ్యమంత్రిని కోరిన మంత్రులు
- వెలగపూడి సచివాలయం ఎస్‌బీఐలో నో క్యాష్ బోర్డు
- సచివాలయాలోని తన కార్యాలయంపై చంద్రబాబు అసంతృప్తి
- మొబైల్ నేట్ బ్యాంకింగ్ పై ఐదుగురు ముఖ్యమంత్రులతో కమిటీ చంద్రబాబు సారధ్యం
- జనవరి 25 నుంచి కాపు సత్యాగ్రహ పాదయాత్ర : ముద్రగడ పద్మనాభం
- మార్చినాటికి లింగాపురం రహదారి నిర్మాణం పూర్తి : జడ్‌పీ ఏఈ రమేష్
- రాష్ట్రంలో మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేస్తాం : మంత్రి ప్రత్తిపాటి


అబ్బురపరిచిన నౌకా విన్యాసాలు 2లో

'సనా' స్వచ్ఛ భారత్ 3లో

తెల్లటి బియ్యాన్ని మానండి 4లో

మంచు కురిసే వేళలో... 5లో

మూగబోయిన విప్లవ కంఠం 8లో


# గోడదెబ్బ, చెంపదెబ్బా మాకేనా..?

### వాపోతున్న బ్యాంకర్లు

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** ఒకప్పుడు బాగా డబ్బున్న వాళ్లు కనిపించారను కొండి, వాడికేంటి బాబు వాడే ఒక బ్యాంకు అనే వారు. డబ్బులు ఖర్చుపెట్టే వాళ్లున్నారనుకోండి వాడొక ఏటీఎం అనేవారు. బ్యాంకు ఉద్యోగి కనిపిస్తే వాడికేంటి ఏసీలో కూర్చొని డబ్బులు లెక్కపెట్టుకుంటాడు అనే వాళ్ళు... నోట్లరద్దు తర్వాత పరిస్థితి ఉల్టా (తిరగబడింది)గా మారింది. బ్యాంకుల్లో డబ్బు ల్లేవు.. రిజర్వు బ్యాంకు సరఫరా చేసే అరకొరనోట్లు అందరికీ సర్థలేక అవస్థలు పడుతున్నారు.

డబ్బుల కోసం గంటలు తరబడి నిలబడ్డ సామాన్య జనం వారి అసహనాన్ని బ్యాంకు సిబ్బందిపై చూపుతున్నారు. మొన్నమొన్నటి వరకు నమస్కారమండీ అని మర్యాదగా పలకరించే వాళ్లంతా మా డబ్బులు మాకివ్వకుండా మీ పెత్తనమేంటని గదమాయిస్తున్నారు. ఒకే రోజు వందలాదిమంది అసహనాన్ని భరిస్తూ నిట్టూర్చుతూ రోజులు వెళ్లదీస్తున్నాడు ప్రస్తుత బ్యాంకు ఉద్యోగులు...ఉదయం ఆఫీసుకు రావాలంటే భయమేస్తుందని బ్యాంకు ఉద్యోగులు వాపోతున్నారు. ఆరోజు వచ్చిన నగదుబట్టి ఒక్కొక్కరికి ఎంత ఇవ్వాలో బ్యాంకు అధికారులు ఒక లెక్కకు వచ్చి ఆపై అంతమాత్రమే ఖాతాదారులకు ఇస్తున్నారు. నిజానికి రిజర్వుబ్యాంకు చాలా తక్కువ డబ్బులు పంపుతోంది. అయితే చెప్పడం మాత్రం ఏడీఎంల్లో , బ్యాంకుల్లో సరిపడా నగదు ఉంచాం ఎవ్వరూ ఇబ్బంది పడనవసరం లేదనడం వారిని కలచి వేస్తోంది. ఈ విషయం సాక్షాత్తూ ఎస్‌బీఐ చైర్‌పర్సన్ అరుంధతీ భట్టాచార్యే తెలిపారు. బ్యాంకు అత్యున్నత స్థాయి అధికారుల నుంచి చిన్న స్థాయి ఉద్యోగుల్లో కూడా ఇదే భావన వ్యక్తం అవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నోట్లపంపిణీ సరిగా జరగటం లేదని ఉద్యోగులపై విమర్శలు కురిపించడంతో, గోడదెబ్బ,చెంపదెబ్బా మాకేనా అంటూ బ్యాంకర్లు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే తీవ్ర ఒత్తిడికి గురవుతుంటే అర్థం చేసుకొని కేంద్రం నుంచి మరిన్ని నోట్లు తెప్పించాల్సి పోయి విమర్శలు చేయడం అర్థరహితం అని ఆల్ ఇండియా బ్యాంకర్ల అసోసియేషన్ స్పష్టం చేసింది.



చైతన్య గ్రామీణ బ్యాంక్ వద్ద పడిగాపులు కాస్తున్న ప్రజలు

### డిమాండ్ తగ్గ సప్లై లేదు



రాజధానిప్రాంతం రాయపూడిలోని చైతన్య గ్రామీణబ్యాంకు మేనేజర్ మక్‌సూద్ హసన్ కాషావి మాట్లాడుతూ డిమాండు తగ్గ నోట్లు సప్లై లేకపోవడంతో రైతులు, చిన్నచిన్న వ్యాపారులకు తగినన్ని నోట్లు పంపిణీ చేయలేక పోతున్నామన్నారు. రాష్ట్రానికి చేరుకున్న నగదు సోమవారానికి పంపిణీ అవుతుందనీ, రూ. 2000 నోట్లు మాత్రమే రిజర్వు బ్యాంకు పంపిణీ చేయడంతో ప్రజలంతా చిన్న నోట్ల కోసం బ్యాంకులకు వస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిన్ననోట్లపై దృష్టించాలన్నారు. పెద్ద క్యూలైన్లలో గంటలకొద్దీ నిలబడిన ప్రజల అవసరాలు తీర్చడానికి మా బ్యాంకు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు.

**– హసన్, చైతన్య గ్రామీణ బ్యాంకు మేనేజర్**

### ఆర్‌బీఐని అడగండి



**ముంబై :** ఎస్‌బీఐకి మొత్తం 49 వేల ఏటీఎంలున్నాయి. వాటికిలో 33వేల ఎంటీంలు ప్రస్తుతం పనిచేస్తున్నాయని.. త్వరలోనే మిగిలిన 13 వేల ఏటీఎంలను పునరుద్ధరించడం జరుగుతుందని ఎస్‌బీఐ చైర్‌పర్సన్ అరుంధతీ బట్టాచార్య ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. తమ బ్యాంకుకు చెందిన 67శాతం ఏటీఎంలు పనిచేస్తున్నట్లన్నారు. ఏటీఎంలలో 50-60 శాతం డబ్బు నింపితే పరిస్థితిమెరుగైనట్లు లెక్క. కానీ పరిస్థితో పెద్ద మార్పు కనిపించడం లేదు. రెండు లక్షల ఏటీఎంలలో నగదు లేకమూతపడుతున్నా. రిజర్వుబ్యాంకు మాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బ్యాకింగ్ వ్యవస్థలో నగదుకు కొరతలేదని భరోసా ఇస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో ఎక్కడా ఏటీఎంలలో, బ్యాంకుల్లో డబ్బు లభిస్తున్న దాఖలాలు లేవు. ఆర్‌బీఐ రూ. 2వేలు నోట్లను పెద్దెత్తునముద్రించి చలామణిలోకి పంపింది. రూ. 500 నోట్ల ముద్రణపై దృష్టి పెట్టలేదు. ఎక్కువగా వినియోగించే రూ. 500 నోటు అందుబాటులోకి రాకపోవడంతోనే అసలు ఇబ్బందని అరుంధతి భట్టాచార్య అన్నారు. పరిస్థితి ఎప్పుడు మెరుగుపడుతుందని ఆమె ప్రశ్నించగా.. రిజర్వుబ్యాంకును అడగండని ఆమె ముక్తసరిగా సమాధానమిచ్చారు. ఆర్‌బీఐని సంప్రదించగా, స్పందన కరువైంది.

**– ఎస్‌బీఐ చైర్‌పర్సన్ అరుంధతీ బట్టాచార్య**

### మేం హ్యాపీ...



తుళ్లూరుతో నూతనంగా ప్రారంభించిన సౌత్ ఇండియన్ బ్యాంకు (ఎస్ఐబీ) బ్రాంచ్ అధికారి బదరీ కుమార్ మాట్లాడుతూ నోట్లరద్దు తమకు లాభించిందని, పరిస్థితిని వివరించి మాకస్టమర్ల డిపాజిట్ మొత్తం, అవసరతల మేర నోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. పెద్దనోట్ల రద్దుతర్వాత మా బ్యాంకు ఖాతాదారులకు అందించిన సేవలను దృష్టిలోపెట్టకొని మరింత మంది ఎస్ఐబీలో ఖాతాలను ప్రారంభించారన్నారు. నవంబరు 8 ముందు రూ. 65 లక్షలు ఉన్న డిపాజిట్ల ప్రస్తుతం రూ. 1. 4 కోట్లకు చేరిందన్నారు.

**– బదరీకుమార్**

## వినియోగదారులకు "ఎస్‌బీఐ క్విక్ " యాప్

నోట్లరద్దుతో నెలకొన్న సామాన్యుల ఆవేదనను కొంతవరకు తగ్గించేందుకు ఎస్‌బీఐ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా ఎస్‌బీఐ క్విక్ అనే పేరుతో ఓ బ్యాంకింగ్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌లో ఏటీఎం స్విచ్ ఆన్/ఆఫ్ అనే ఫీచర్ ఉంటుంది. ఈ ఫీచర్ సాయంతో వినియోగదారుడు తనకు అవసరమైనప్పుడుమాత్రమే డబ్బులు డ్రా చేయగలడు. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వ్యక్తి షాపింగ్‌కు వెళ్లే ముందు ఏటీఎం స్విచ్ అనే ఆప్షన్‌ను ఆఫ్ చేస్తే అతని అకౌంట్లో డబ్బులున్నా లేనట్టే చూపిస్తుంది. దీంతో వినియోగదారుడు కాస్త ముందూవెనుకా ఆలోచించి ఖర్చు పెడతాడు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో తన డబ్బుపై తాను పెట్టుకునే స్వీయ నియంత్రణే ఈ 'ఎస్‌బీఐ క్విక్' యాప్. ఇప్పటివరకూ ఈ యాప్‌ను 70లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నారు. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్‌చేసుకోవాలంటే తప్పనిసరిగా ఫోన్ నంబర్‌ను అనుసంధానం చేయాల్సి ఉంటుంది. అన్ని ఆండ్రాయిడ్, విండోస్ ఫోన్లలో ఈ యాప్ పనిచేస్తుంది.

రాజధాని వార్తలు కలం

## మూఢ భక్తికి వీడ్కోలు ఎప్పుడు?

వయస్సు ప్రభావమో లేదంటే బీజేపీతో దోస్తీతోనో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భక్తిపారవశ్యంలో మునిగి తేలుతున్నారు. అంతకు ముందు సీఎంగా ఉన్నప్పుడు ఎప్పుడూ బొట్టుపెట్టుకుని కనిపించలేదుకాని ఇప్పుడు అదిలేకుండా కనిపించడంలేదు.. వాస్తు పిచ్చయితే చెప్పనక్కర్లేదు. సచివాలయం కడుతూ,కూల్చుతూ ఇదొక నిరంతర ప్రక్రియ అయిపోయింది. పదవిలో ఉన్నవారు వ్యక్తిగత జీవితంలో ఎలాఉన్నా వారి పద్దతులు ప్రజలను ప్రభావితం చేసేవిగా ఉండకూడదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ హెచ్‌లో ప్రశ్నించే తత్వం మానవతావాదాన్ని పెంచడం నాయకులు చేయవలసిన పని. అయితే ఆ రెండూ తెలుగురాష్ట్రాలో కరువయ్యాయి. మొదటిసారి అమ రావతి నిర్మాణం నుంచి గోదావరి, కృష్ణా పుష్కరాల వరకు అన్నీ తానై జనా లను పుష్కరఘాట్లలో స్నానాలు చేసేవిధంగా ఏర్పాట్లు చేశామని ఊదరగొట్టారు. నిజానికి ప్రభుత్వం చేయవలసిన పని యాత్రీకులకు సౌకర్యాలు కల్పించడమే.. అందుకోసం రహదారులను అభివృద్ధి చేసి రోడ్డురవాణాను మరింత అందుబాటులోకి తెచ్చి మున్సిపల్ వర్కర్సను రంగంలోకి దింపి పారిశుద్ధ్యపనులు చేయించి ఉంటే సరిపోయేది. ఇంటింటికీ బొట్టుపెట్టి మా సొంతనది (గోదావరి) కృష్ణానదుల్లో పుష్కరాలు తప్పకుండా రావాలి...పుణ్యస్నానాలు చేసి మీరు తరించాలన్నట్లుగా ప్రకటనలు జారీ చేశారు. రెండు తెలుగురాష్ట్రాల్లో తప్ప దేశంలో ఇంక ఏ రాష్ట్రంలోనూ ఈ తరహా ప్రచారం జరగలేదు. ఆంధ్రప్రదేశ్ మరీ ఎక్కువగా ప్రతిస్పందించడంలో ఏ మాత్రం సందేహం లేదు.. నిజానికి ప్రజలను భక్తి పిచ్చిలోకి దించి పబ్బం గడుపుకుంటున్నారని హేతువాదులు ఆరోపిస్తున్నారు. నిన్నటికినిన్న ఉద్ధండ్రా యిని పాలెంలో కార్తీక దీపోత్సవాన్ని మంత్రులు జరిపారు. అది ఎవరికి వారు చేసుకునే పండుగ దీనికి ప్రభుత్వాలు, ప్రచారం చేయడం, మంత్రులు పాల్గొనడం రాజ్యాంగానికి పూర్తిగా వ్యతిరేకం. ఈ రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు తగ్గ గవర్నర్. మొన్నొకసారి పాపాత్ములు ఎక్కువవుతున్నారు. అందుకే గుడుల్లో జనాలు అధికమయ్యారు అని సాక్షాత్తూ చంద్రబాబునాయుడే చెప్పి ప్రస్తుతం అన్ని పండగలు ఆయన ఆధ్వర్యంలో జరపటం గమనార్హం.

దేవుడిని నమ్మిన కుటుంబాల కంటే నమ్మనివారే నిజాయితీగా ప్రవర్తిస్తున్నారని, వారి కుటుంబాల్లోని పిల్లలు మానవతా విలువలు కలిగి ఉన్నారని సర్వేలు చెబుతున్నాయి. మన శక్తి సామర్థ్యాలను తక్కువ అంచనా వేయడం వల్లే దేవుడిని నమ్మడానికి కారణం అవుతుంది. ఇదివరకెన్నడూ లేని భక్తి తెలుగురాష్ట్రాలకు దిగుమతి అయ్యింది. తెలంగాణ ముఖ్యమంత్రి చండీ యాగం జరిపిస్తే, చంద్రబాబుకు శుభం కలగాలని మందిమాగాదులంతా సుబ్రమణ్య యాగం జరిపిస్తున్నారు. లేటెస్టు వార్త ఏమంటే "దివ్వదర్శనం" దీంతో రాష్ట్రంలోని నాలుగు పెద్దదేవాలయాలకు ఎస్సీ,ఎస్టీ, బీసీల కుటుంబాల్లోని ఐదుగురు సభ్యులను ఉచితంగా తీసుకువెళతారంట..ప్రజలు కోరుకునేది తిండి, బట్ట, గూడుకాని తీర్థయాత్రలు కాదు. సైన్సు పెరిగే కొద్దీ శాస్త్రీయ దృక్పధం పెరిగి మూఢ భక్తి పోవాలిగాని, వందల రెట్లు పెరగడం సామాజిక వేత్తలను ఆశ్చర్యపరుస్తోంది. ఏది ఏమైనా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పధం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. మూఢభక్తికి వ్యతిరేకంగా, గుడ్డినమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన పెంచాలి. అందుకోసం రాష్ట్రంలోని మానవతావాదులు, మేధావులు, అభ్యుదయవాదులు, హేతువాదులు, నాస్తికులు, సైన్స్‌వాదులు కార్యక్రమాలు రూపొందించాలి.

## సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా రాకేశ్ ఆస్థానా




**ఢిల్లీ :** సీబిఐ అదనపు తాత్కాలిక సంచాలకుడిగా రాకేశ్ ఆస్థానా నియమితులయ్యారు. సీబీఐ సంచాలకుడు అనిల్ సిన్హా శుక్రవారం పదవీ విరమణ పొందటంతో ప్రభుత్వం ఆస్థానాకు బాధ్యతలు అప్పగించింది. పూర్తిస్థాయి అధిపతిని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయకపోవడమే ఇందుకు కారణం. సీబీఐలో ఇలాంటి పరిణామం జరగడం గత పదేళ్లలో ఇదే మొదటిసారి. రాకేశ్ గుజరాత్ క్యాడర్‌కు చెందిన 1984 బ్యాచ్ ఐపీఎస్ అధికారి.లోగడ ఆయన.. డీఐజీ, ఎస్పీ హోదాల్లో కూడా సీబీఐలో పనిచేశారు. బీహార్‌లో దాణా కుంభకోణం, పురూలియా ఆయుధాల జారవిడత కేసు, అవినీతి పబ్లిక్ సర్వెంట్లపై ఆదాయానికి మించిన ఆస్తుల వేసువంటివి విజయవంతంగా దర్యాప్తు చేశారు.

## దళిత, మైనార్టీలపై దాడులకు వ్యతిరేకంగా 6న నిరసన ధర్నాలు

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** దేశ వ్యాపితంగా, రాష్ట్రంలో దళిత, మైనార్టీలపై దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, వారంతా అభద్రతా భావంతో జీవిస్తున్నారని, లౌకిక వ్యవస్థ ప్రమాదంలో పడిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్క సంవత్సరంలోనే 500 మంది దళితులను ఊచకోత కోశారని, 5వేల కుటుంబాలు ప్రాణాలు అరచేత పెట్టుకుని వేరే ప్రాంతాలకు వలసలు పోయాయన్నారు. దళిత, మైనార్టీపై దాడులు నిరసిస్తూ. లకిక వ్యవస్థను పరిరక్షించాలని కోరుతూ డా॥ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 6న పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇక్కడి దాసరి భవన్‌లో విలేకరులతో రామకృష్ణ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులు దళితులపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడుతూ అభివృద్ధి నిరోధక శక్తులుగా తయారయ్యాయని విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇంకా అంటరానితనం కొనసాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై ఏమాత్రం శ్రద్ధ లేదని, పక్కా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందని, సమస్యలపై ఆందోళన చేసే ప్రజాస్వామ్య హక్కును కూడా కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. హోం మంత్రి చినరాజప్ప నిమిత్తమాత్రుడని, శాంతిభద్రతన్నీ పోలీసుల చేతుల్లో పెట్టేశారని విమర్శించారు.

## మదర్సాలను యూడైస్ చేయించాలి

**రాజధాని ప్రతినిధి-గుంటూరు :** ప్రభుత్వంపరంగా సహాయ సహకారాలను అందిపుచ్చుకోవాలంటే ఉర్దూ పాఠశాలల్లో భాగంగా ఉన్న మదర్సాలను కచ్చితంగా యూడైస్‌లో నమోదు చేయించాలని జిల్లా విద్యాశాఖధికారి కె.వి.శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ పాఠశాలల పర్యవేక్షకులు, ప్రధానోపాధ్యాయులకు నగరంలోని పరీక్షాభవన్‌లో సమీక్షా సమావేశం నిర్యహించారు. కార్యక్రమానికి ఉర్దూ స్కూల్స్ ఇన్‌స్పెక్టర్ ఖుద్దూస్ అధ్యక్షత వహించారు. డీఈవో కార్యక్రమానికి హాజరై ప్రసంగిస్తూ మైనార్టీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపకారవేతన సదుపాయం కల్పించిందని, ఈ క్రయం ఉర్దూ పాఠశాలల్లోని 8,9.10తరగతుల విద్యార్థులకు కచ్చితంగా ఉపకారవేతనాలు అందించేందుకు కృషిచేయాలని అధికారులను ఆదేశించారు.రూ.45 వేల ఆర్థిక సహకారాన్ని పాఠశాలల ద్వారా అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా డిజిటల్ తరగతులు ఏర్పాటు చేసేందుకు సన్నద్ధగా ఉన్నామన్నారు. డీఎస్సీద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయుల్లో పోస్టింగ్‌లు కేటాయించని ఉపాధ్యాయులను ఉర్దూ పాఠశాలలకు సర్దుబాటు చేస్తామని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో బాపట్ల డీఐ మెహతాబ్‌ఆలం, మైనార్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మైనార్టీ ఉపాధ్యాయులు డీఈవోకు ప్రత్యేక సన్మానించారు.




# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**అసెంబ్లీ పనులను పరిశీలించిన స్పీకర్ కోడెల**



**రాజధాని ప్రతినిధి,( అమరావతి) :** అసెంబ్లీ తదుపరి సమావేశాలు ఇక్కడే జరుగనున్నందున నిర్మాణ పనులు వేగవంతం చేయాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆదేశించారు. ఆయన వెలపూడిలోని అసెంబ్లీ భవన సముదాయ నిర్మాణ పనులను పరిధీలించారు. ఈసందర్భంగా సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్‌కు స్పీకర్ పలు సూచనలు చేశారు. శాసనసభ లోపల సభ్యుల సీటింగ్ అమరిక, ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ప్రతిపక్ష నేత, చీఫ్‌విప్, విప్‌ల చంబర్లు ఏవిధంగా వుంటున్నాయో కమిషనర్ వివరించారు. నూతన సభా భవనం అందరికీ సౌకర్యవంతంగా వుండాలని, పర్నీచర్ నాణ్యత విషయంలో రాజీ పడొద్దని కోడెల తెలిపారు. శాసనసభ అంతర్గత సుందరీకరణ నమూనాలను ఎల్‌అండ్‌టీ అధికారులు వివరించారు. తదుపరి శాసనసభ సమావేశాలు ఇక్కడే నిర్వహించాలని నిర్ణయించినందున పనుల్లో వేగం పెంచాలని కోరారు. నిర్మాణం సంస్థ గతంలో డిసెంబరు 15వ తేదీకల్లా పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. కాని తాజా పరిస్థితులు దానికి అనుగుణంగా లేవు, కారణాలేంటని కోడెల వారిని ప్రశ్నించారు. సచివాలయం శాసనసభా ప్రాంగణం సంబంధించి కూడా ఈసందర్భంగా కోడెల సంబందిత అధికారులతో సమాలోచనలు జరిపారు.

# అబ్బురపరిచిన నౌకా విన్యాసాలు



**విశాఖపట్నం :** నౌకా దళ దినోత్సవానికి సన్నాహకంగా విశాఖ సాగర తీరాన తూర్పు నౌకాదళం విన్యాసాలు నిర్వహించింది. ప్రతి ఏటా డిసెంబరు 4న నౌకా దళ దినోత్సవాన్ని ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో భారత నౌకదళం ఆయుధ సంపత్తి, సముద్రంపై పట్ల శత్రువుల గుట్టు తెలుసుకొని మట్టుబెట్టే తీరు. విపత్కర సమయాల్లో అండగా నిలిచే విధానం ఈ విన్యాసాల ద్వారా ప్రజలకు వివరిస్తారు. దీనికి సన్నాహకంగా విన్యాసాలను నిర్వహించారు. డాల్ఫిన్ నోస్ నుంచి ఆర్‌కే బీచ్ వైపు దూసుకొచ్చిన హెలికాప్టర్లు ప్రదర్శన ప్రారంభమైనట్టు తెలియజేయగా, ఆకాశంలో హెలికాప్టర్ల నుంచి పారాచ్యూట్ల సాయంతో కిందకు స్కై డైవర్లు తుఫాన్ గాలుల్ని తట్టుకుంటూ అత్యంత చాకచక్యంగా తీరాన ఏర్పాటు చేసిన వేదికపై ల్యాండ్ అయ్యారు. సముద్రంలో బారుల తీరినట్టు నిల్చొన్న యుద్ధనౌకలు విద్యుద్దీప కాంతులతో వెలిగిపోతూ కనువిందు చేశాయి.

# ఉసూరంటున్న సచివాలయ ఉద్యోగులు

- ఊహించినట్టుగానే బ్యాంకుల ముందు క్యూలు..
- రూ.2 నుంచి 6 వేలు విత్‌డ్రాకు అనుమతి

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఒకటో తారీఖు ఉద్యోగులకు చుక్కలు చూపింది! బ్యాంకర్లు, ఉద్యోగులు, పెన్షనర్లు, ఖాతాదారులు.. అందరినీ ముప్పతిప్పలు పెట్టింది !! భారీ రద్దీని నిభాయించలేక బ్యాంకర్లు, తమ గోడును పట్టించుకోనందుకు సాధారణ ఖాతాదారులు.. అందరూ గగ్గోలు పెట్టారు. జీతాల కోసం చాలా మంది ఉద్యోగులు, పెన్షనర్లు బ్యాంకుల ముందు గంటల తరబడి పడిగాపులు కాశారు. అంత వేచి చూసినా చివరికి ఐదారువేల రూపాయలలోపే చేతికి రావడంతో ఇంటిఅద్దె, పాలబాకీలు, ట్యూషన్లు, కాయగూరకు ఎలా సర్దాలంటూ ఊసూరన్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని జిలాల్లో.. అన్ని ఊళ్లల్లో ఇదే పరిస్థితి. కొందరు పెన్షనర్లు తమ ఖాతాలో అసలు డబ్బులే పడలేదని వాపోవడం కనిపించింది. నవ్యాంధ్ర రాజధాని అమరావతి కొలువైన గుంటూరుజిల్లాలో అనేక బ్యాంకులకు నగదు పంపిణీ కాలేదు. కొన్ని బ్యాకులకు మాత్రం రూ.7 లక్షల దాకా వచ్చింది. నగదు వచ్చిన బ్యాంకుల్లో.. ఎంత మేరకు వచ్చిందో ఆ మొత్తాన్ని ఒక ఖాతాదారుడికి రూ.5 వేల చొప్పున లెక్కించి ఎంత మందికి ఆ నగదు సరిపోతుందో అంతమందికి మాత్రమే ముందుగా టోకెన్లను అందజేశారు. వారికి మాత్రమే డబ్బు ఇచ్చారు. అయితే, ఆ సొమ్ము అందుకున్నవారితోపాటు అసలు ఏమీ రానివారు కూడా బ్యాంకు మేనేజర్లతో గొడవకు దిగారు. ఇంటి అద్దె నుంచి నిత్యావసర సరుకులు, పిల్లల ఫీజులు, ఇతర ఖర్చులకు డబ్బు లేకపోవడం, ఇలా అరకొరగా ఇవ్వడంతో ఇబ్బందిగా ఉందని అందోళన వ్యక్తం చేశారు. వీరి పరిస్థితి మరోలా ఉంది. జిల్లాలో 6 వేల మంది పోలీసులు ఉన్నారని, వారికి బ్యాంకుల వద్ద బందోబస్తుకే సమయం సరిపోతోందని పోలీసు అధికారుల సంఘం నాయకులు ఆవేదన వెలిబుచ్చారు. వారికి ఒక్కొక్కరికీ పదివేల చొప్పున క్యూల్లో నిలబడకుండా అందజేయాలని బ్యాంకు ఉన్నతాధికారులను కోరారు. అటు కృష్ణాజిల్లాలోనూ అదే పరిస్థితి.

**సచివాలయంలో బ్యాంకుల వద్ద భారీ క్యూ**

వెలగపూడిలోని సచివాలయంలో నగదు డ్రా చేసుకోవడానికి ఉద్యోగులు బారులు తీరారు. అయితే, మధ్యాహ్నానికి ఎస్‌బీఐలో నగదు అయిపోవడంతో ఉద్యోగులకు నిరాశే మిగిలింది. సచివాలయ ఉద్యోగులకు బ్యాంకు ఖాతాలు హైదరాబాద్‌లోని ఎస్‌బీహెచ్‌లో ఉండటంతో ఆ బ్యాంకుకు సంబంధించి తాత్కాలిక కౌంటర్‌ను వెలగపూడి సచివాలయంలో ఏర్పాటు చేయడం ఉద్యోగులకు కొంత ఊరట కలిగింది. ఆంధ్రా బ్యాంకు తన ఖాతా ధారులకు మాత్రమే వేతనాలు డ్రా చేసుకునే వీలు కల్పించింది.

## టోల్ కష్టాలు షురూ..



## 28 బ్యాంకులకు రూ.17వేల కోట్ల నష్టం

**న్యూఢిల్లీ :** గత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వరంగ బ్యాంకులు రూ.17,993 కోట్ల నకర నష్టాన్ని చవిచూసినట్లు ప్రభుత్వ గణంకాల ద్వారా వెల్లడైంది. గంగ్వార్ ఈ విషయాన్ని వెల్లడించారు. '2015-16 ఆర్థిక సంవత్సరంలో 28 ప్రభుత్వరంగ బ్యాంకులు మొత్తంరూ.17,933 కోట్ల నికర నష్టాన్ని చవిచూశాయి' అని తెలిపారు. అత్యధికంగా బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.6,089 కోట్లు నష్టపోయింది. ఆ తర్వాత బ్యాంక్‌ఆఫ్ బరోడా రూ.5,396 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.3,974 కోట్లు, ఐడీబీఐ బ్యాంక్ రూ.3,665 కోట్లు, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ రూ.2,897 కోట్లు, యూకో బ్యాంక్ రూ.2,799 కోట్లు, సిండికేట్ బ్యాంక్ రూ.1,643 కోట్లు, సెంట్రల్ బ్యాంక్ రూ.1,418 కోట్లు నష్టపోయాయి. బ్యాంకుల్లో పేరుకుపోయిన నిరర్థక ఆస్తులే నష్టాలకు ప్రధాన కారణం. ఇక తమ పుస్తకాల్లో లాభాలుగా చూపి బ్యాంకుల్లో ఎస్‌బీఐ రూ.9,951 కోట్లు, ఎస్‌బీహెచ్ రూ.1,065 కోట్లు, ఎస్‌బీబీజే రూ.851 కోట్లు, ఆంధ్రా బ్యాంకు రూ.540 కోట్లు ఉన్నాయి. బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా బ్యాంకులకు వచ్చే నాలుగేళ్లలో రూ.70వేల కోట్లు కేటాయించేందుకు ప్రభుత్వం ప్రతిపాదన చేసిందని గంగ్వార్ వెల్లడించారు.

## బంగారంపై ఆంక్షలు వద్దు


**ప్రత్తిపాటి పుల్లారావు**

**రాజధాని ప్రతినిధి, చిలకలూరిపేట :** పెద్దనోట్ల రద్దుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్న తరుణంలో బంగారంపై ఆంక్షలు విధించటం సరికాదని వ్యవసాయశాఖా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్త్రీలు బంగారం పట్ల ఉన్న ఆసక్తితో నగల రూపంలో నిల్వ చేసుకుటారన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజాలు వారి కష్టార్జితాన్ని బంగారం రూపంలో దాచుకునేందుకు ఇష్టపడతారన్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించటంతో ప్రజలు తీవ్ర గందరగోళానికి గురౌతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కన్వీనర్‌గా ఉన్నందున సమస్య తీవ్రతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి, బంగారంపై ఆంక్షలను వాయిదా వేసుకోవాలని కోరనున్నట్లు ఆయన తెలిపారు.

## వచ్చేనెల 25 నుంచి కాపు సత్యాగ్రహ పాదయాత్ర

**ఈ నెల 18 నుంచి దశల వారీ ఉద్యమాలు :ముద్రగడ పద్మనాభం**

**కాకినాడ :** ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జనవరి 25 నుంచి కాపు సత్యాగ్రహ పాదయాత్ర చేపట్టనున్నట్లు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రకటించారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని కాపు ఐకాస నేత వీవై దాసు స్వగృహంలో 13 జిల్లాలకు చెందిన కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల ఐక్య కార్యాచరణ సమితి నేతల సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 18వ నుంచి వివిధ దశల్లో ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్ని జిల్లాల్లో నోటికి నల్ల రిబ్బను ధరించి, పళ్లేలు మోగిస్తూ నిరసన తెలుపుతామన్నారు. మధ్యాహ్నం నుంచి అన్నికులాల పెద్దలను కలిసి సహకారం కోరతామన్నారు. 30న రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రజా ప్రతినిధులను కలిసి వినతి పత్రాలు అందజేస్తామనీ, జనవరి 9 న సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలుపుతామన్నారు. జనవరి 25న తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం నుంచి రావులపాలెం,అమలాపురం మీదుగా అంతర్వేది వరకు కాపుసత్యాగ్రహ పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.





కృష్ణాజిల్లా గన్నవరం మండలంలో
గోవుల అక్రమ రవాణా చేస్తున్నప్పుడు రాజధాని వార్తలు ప్రతినిధి తీసిన దృశ్యం

## ప్రత్యేక హోదా వచ్చేంత వరకు పోరు ఆగదు..



**రాజధాని ప్రతినిధి, కేశవ్ - నెల్లూరు :** ఏపీకీ స్పెషల్ కేటగిరి వచ్చేవంతవరకు ఎన్ ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు జరుపుతామని పీసీపీ ఉపాధ్యక్షులు సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. ప్రజా బ్యాలెట్ కార్యక్రమంలో బాగంగా నెల్లూరు వచ్చిన ఆయన ఇందిరాభవన్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శైలజానాథ్ కేంద్ర, రాష్ట ప్రభుత్వాలపై మండిపడ్డారు. విద్యార్థి యువజన బ్యాలెట్ ద్వారా కోటి మంది విద్యార్థుల సంతకాలు సేకరిస్తామని చెప్పారు. బిజేపీ ప్రభుత్వం ఆర్థిక అరాచకత్వానికి పాల్పడుతోందంటూ విమర్శించారు. మోడీకి భారతీయ ఆర్థిక మూలాలు తెలియవంటూ మోడీ వ్యవహార శైలిని దుయ్యబట్టారు. రాజకీయ లబ్ది కోసమే పెద్ద నోట్ల రద్దు చేశారన్నారు.ఆరునెలల క్రితం నుంచి పెద్ద నోట్లు ప్రింట్ అయితే ఉర్జిత్ పటేల్ సంతకం ఎలా వచ్చిందో చెప్పాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. పెద్ద నోట్ల రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాలిక్, యూత్ కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి కేతంరెడ్డి వినోద్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు చేవూరు దేవకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.శైలజానాథ్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి కేతంరెడ్డి ప్రజా బ్యాలెట్ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు వచ్చిన పీసీసీ ఉపాధ్యక్షులు సాకే శైలజానాథ్‌ను కేతంరెడ్డి శాలువాతో సన్మానించారు.

# నెల్లూరుజిల్లాలో కేటు గాళ్లు


**అరెస్టు చేసిన పోలీసులు**

**రాజధాని ప్రతినిధి, కేశవ్ - నెల్లూరు :** మొదట పేపరు బాయ్ ను పంపుతారు..తాళాలు వేసిన ఇళ్లను ఐడెంటిఫై చేస్తారు..గుట్టు చప్పుడు కాకుండా ఇంట్లో ఉన్నదంతా దోచుకెళ్తారు.. పోలీసులకు సైతం దొరక్కకుండా తప్పించుకుని తిరుగుతూ వచ్చారు. చివరికి గుడిలో దేవుళ్లకు సైతం నిద్ర పట్టనీకుండా చేశారు.. చివరికి వారి పాపం పండింది.. నెల్లూరు, ప్రకాశం జిల్లా పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో దొరికిపోయారు. కావలికి చెందిన సాలేటి లక్ష్మణ్, శేషయ్య, సురేంద్ర,పోలయ్య, కాలేషా అనే ఐదుగురు ముఠా గా ఏర్పడి నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో దొంగతనాలు చేస్తుండేవారు. తాళాలువేసిన ఇళ్లను, దేవాలయాలను టార్గెట్ గా చేసుకుని దోచుకెళ్లేవారు. వీరిపై దాదాపు 21 కేసులు వివిధ పోలీసు స్టేషన్లో నమోదై ఉన్నాయి.. పోలీసులకు సైతం ముచ్చెమటలు పట్టిస్తున్న ఈ ముఠాను నెల్లూరు, ప్రకాశం పోలీసులు వల పట్టుకున్నారు. మద్దూరుపాడు హైవే సమీపంలో అనుమానంగా తిరుగుతుండటంతో అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో అసలు విషయం బయటపడింది. ఇళ్లతో పాటు దేవాలయాల్లో సైతం చోరీ పాల్పడినట్లు విచారణలో నిందితులు వెల్లడించారు.పాత నేరస్తుడు సాలేటి వెంకటేశ్వర్లు అనే పేపర్ బాయ్ తో కలిసి కావలి మండలంలోని ముసునూరు,మద్దూరుపాడు, కావలి టౌన్, కందుకూరు, పామూరు , ఉలవపాడు, వింజమూరు, జలదంకి గ్రామాల్లో చోరీలకు పాల్పడ్డామని విచారణలో ఒప్పుకున్నారు. దీంతో వారి వద్ద నుంచి 12లక్షల విలువ చేసే బంగారం, 2లక్షలు విలువ చేసే వెండి స్వాధీనం చేసుకున్నారు.కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ మీడియాకువెల్లడించారు. కేసును చేధించిన కావలిలో పోలీసులను, ప్రకాశం పోలీసులను ఎస్పీ అభినందించారు.

# 'సనా' స్వచ్ఛ భారత్

ఆమె




**ఉ**న్నత చదువులు పూర్తయ్యాక మంచి ఉద్యోగం చూసుకొని లైఫ్‌ను ఎంజాయ్‌చేయాలని ఎవరైనా అనుకునేదే.. సాదాసీదాజీవితంలో లేని తృప్తి నలుగురుకోసం పనిచేయడంలో ఉన్న ఆనందం కోసం సామాజిక సేవవైపు అడుగులు వేశారు. విజయనగరం రాజవంశీకులు ఆనంద గజపతి రాజు మొదటి కుమార్తె అయిన సంచయితా గజపతిరాజు. ఎన్జీవో ఆర్గనైజేషన్ నెలకొల్పుతానని దానికి తల్లిదండ్రుల సహాయం కోరడంతో వెంటనే వారు వారసత్వాని నిలబెట్టావ్ అంటూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కానీ ఆమె స్థాపించే ఎన్‌జీవో అన్నింటికీ భిన్నంగా ఉండాలని పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో 2011లో 'సనా' అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించారు సంచయిత. స్వచ్ఛమైన నీరు..పరిసరాల పరిశుభ్రత, కోసం పాటుపడే సంస్థ ఇది. ప్రధానమంత్రి మోదీ స్వచ్ఛభారత్‌కి పిలుపునిచ్చే నాటికే ఈ సంస్థ తమ కార్యక్రమాలు ప్రారంభించిది. సొతూరు విశాఖ అయినా...పెరిగింది మాత్రం ఢిల్లీలోనే.. అమ్మ ఉమా విశాఖ పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్నప్పుడు అప్పుడప్పుడు విశాఖకు వస్తుండేవారు. అమ్మతో కలిసి గిరిజన ప్రాంతాలకు వెళ్తుండేవారు. అక్కడి పరిస్థితులు ఆమెపై తెలియని ప్రభావాన్నిచూపేవని చెప్పారు సంచయిత. గిరిజనుల జీవితాన్ని మార్చేసే దిశగా సనా తన కార్యక్రమాలను రూపొందించింది.

దైనందిన జీవితంలో తాగునీరు, పరిశుభ్రత రెండూ ఒకదానితో ఒకటి ముడిపడిఉన్న అంశాలు. ఇవి ఉన్నపుడే ప్రజల జీవన ప్రమాణాలుమెరుగవుతాయి. అమదుకు తానుముఖ్యంగా మంచినీళ్లు,మరుగుదొడ్ల సదుపాయాలపై పనిచేశానని చెపుతారు సంచయిత. తూర్పుగోదావిరి జల్లా తుని ప్రాంతాన్ని ఎంచుకుని పాఠశాలల్లో సౌరశక్తితో పనిచేసే నీటిశుద్ధి ప్లాంట్, బయోటాయిలెట్లు ఏర్పాటుచేశారు. ఆసక్తిగల విద్యార్థులు, టీచర్లనుఎంపికచేసి ప్రత్యేకంగా శిక్షణనిచ్చి ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు వారికే అప్పగించాను. ఎక్కడైనా ఇదే పద్ధతి పాటిస్తూ మూడు నెలలకోసారి సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నారు. సోలార్ ప్యానెళ్లు పాతికేళ్లు, బయోటాయిలెట్లు, పదిహేనేళ్లు సక్రమంగా నిచేస్తాయి. ప్రారంభంలో కాస్త ఖర్చు ఎక్కువగాఉన్నా ప్రయోజనం ఎక్కువకాలం పొందవచ్చు. వేస్ట్‌వాటర్‌ను రీసైకిల్ చేసి టాయిలెట్లకు వినియోగించేఏర్పాటు చేస్తున్నారు.

## ఆర్థిక సహాయం

'గ్లోబల్ ఇంపాక్ట్' పేరొలో గూగుల్ ఓ కాంటెస్ట్ నిర్వహించింది. సాంకేతిక పరిజ్ఞానానిన్ని ఉపయోగించుకుని పనిచేస్తున్న సేవా సంస్థలు తమ కార్యక్రమాలను తెలపాలని కోరింది. వేలాది సంస్థలు దరఖాస్తు చేసుకునానష్త్యఇ. ఆయా సంస్థల పనితీరు ఆధారంగా ఓట్లు వేయాలని నెటిజన్లకు పదిరోజులు సమయం ఇచ్చింది. అత్యధిక ఓట్లు మా సంస్థకు పోలయ్యాయి. ఢిల్లీలో న్యాయనిర్ణేతల ముందు మా సంస్థ పనితీరును వివరించాను. తొలి పది సంస్థల్లో మా సంధకూడా ఎంపికైంఇ. అత్యధికంగా ఐదు లక్షల ఓట్లు సాధించినందుకు...సంచయిత విజేతగా నిలిచారు. మూడుకోట్ల రూపాయలు బహుమతిగా అందాయి. సనా సంస్థకు ఇంతటి గుర్తింపు రావడం ఎంతో ఆనందాన్నిచ్చింది. ఈ ప్రైజ్‌మనీతో మూడేళ్లపాటు కొన్ని గ్రామాలకు 54మిలియన్ లీటర్ల స్వచ్ఛమైన మంచినీరు అందించారు. దీనితోపాటు పది గ్రామాల్లో బయోడైజెస్ట్ టాయిలెట్లు నిర్మించారు.

## ఒరాకిల్ నుంచి లక్ష డాలర్లు

సనా చేపట్టిన వినూత్న ప్రాజెక్టుల సమాచారం సేకరించిన ఒరాకిల్ లక్ష డాలర్లు ఇచ్చేందుకు ముందుకువచ్చింది. ఈ నిధులతోనే పలు ప్రాజెక్టు నిర్వహిస్తున్నారు. 12 పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయి. 1000మంది బాలికలు ఉన్న పాఠశాలలో సుమారు చూ.25లక్షలతో టాయిలెట్లు, మంచినీరు సౌకర్యం కల్పించారు. హరిత పేరిట బయోటాయ్‌లెట్లు, సూర్య సుజలధార, గ్రీన్ సొల్యూషన్స్, సనా వాటర్ శానిటేషన్ పేరిట ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## అనుభవాలు

'సనా' తరపున పలు వేదికలపై తన గొంతు వినిపించారు సంచయిత. యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆహ్వానం మేరకు 30నిమిషాలు ఈ ప్రాజెక్టు గురించ వివరించే అవకాశం లభించింది. న్యూయార్క్‌టైమ్స్ నిర్వహించిన విమెన్ ఇన్ ది వరల్డ్ కార్యక్రమంలో హ్లిరీ క్లింటన్,ఏంజిలినా జోలి ప్రముఖులతో ప్రసంగించేఅవకాశం దక్కింది. జైపూర్‌లో లిటరసీ ఫెస్టివల్‌లో కూడా తన గొంతను నవినిపించారు. ఈ స్థాయికి రావడానకి అమ్మ ఉమ, బాబా రమేష్ శర్మ ప్రోత్సాహమే కారణం. నలుగురికీ సాయం చేయడం ముఖ్యమని అమ్మ,బాబాచెప్పువారు. అంటున్నారు సంచయిత. అశోక్ గజపతిరాజు అంటే ఎంతో అభిమానం. ఢిల్లీ, విశాఖలో 200స్కూళ్లలో తన ప్రాజెక్టులు పూర్తి చేయడమే భవిష్యత్తు లక్ష్యంగాపెట్టుకున్నాను అంటున్నారు సంచయిత.

# మన కోసం

## జనరల్ స్టోర్స్

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మి | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |

## రియల్ ఎస్టేట్

| | | | |
|---|---|---|---|
| శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |

## సెలూన్ షాప్

| | | |
|---|---|---|
| వెస్ట్రన్‌లుక్ | పెనుమాక గోపి | 9908183377 |

## రెస్టారెంట్స్

| | | | |
|---|---|---|---|
| గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| బిర్యానిస్ | విజయవాడ | ------ | 7032202222 |
| శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మి,గణపతి | 9948462515 |
| అతిధి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |
| శ్రీ దుర్గావిలాస్ | మల్కాపురం | కె.వి.రాజు | 94908 50243 |
| అయ్యప్పభోజనం | వెలగపూడి | | 99084 57372 |

## జ్యూయలర్స్

| | | | |
|---|---|---|---|
| లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |

## షాప్స్

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| సి .ఓ వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | వెంకట పున్నారావు | 08645-244484 |
| చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాల . ఖాజ | 9441275466 |
| అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |
| స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 94403 07123 |

## ట్రేడర్స్

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 9908073516 |

## ఎలక్ట్రికల్ వర్క్


| | | | |
|---|---|---|---|
| ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |

## జనాగ్రహంతో రెండు బ్యాంకులు ధ్వంసం

**ఇంఫాల్ (మణిపూర్) :** మణిపూర్ రాష్ట్రంలో రెండు ఎస్‌బీఐ శాఖలపై జనం విరుచుకుపడ్డారు. రెండు బ్యాంకులను ధ్వంసం చేశారు. పెద్ద నోట్లు రద్దుచేసి ఇరవై రోజులైనా కొత్త నోట్లు తగినంత అందుబాటులోకి రాలేదు. దీంతో డబ్బులు కోసం జనం బ్యాంకులు, ఏటీఎంల వద్ద చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు అకౌంట్ నుంచి విత్‌డ్రా చేసేందుకు అనుమతించకపోవడంతో జనంలో ఆగ్రహం కట్టలుతెంచుకుని బ్యాంకులను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో ఒక పోలీసు కూడా గాయపడ్డాడు. బ్యాంకు ఎకౌంట్ నుంచి వారినికి రూ.24 వేలు తీసుకోవచ్చునని కేంద్రం ప్రకటించగా వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. కేవలం రెండు లేక నాలుగు వేలు మాత్రమే తీసుకోవాలని బ్యాంకు సిబ్బంది చెబుతుండటంతో జనం ఆ బ్యాంకులపై విరుచుకుపడ్డారు. బ్యాంకుల్లో ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు.

## నేటి నుంచే సివిల్స్ మెయిన్స్

కృష్ణా జిల్లా కలెక్టరు బాబు.ఎ



**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** సివిల్ సర్వీసెస్‌మెయిన్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టరు బాబు.ఎ అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరు క్యాంపు కార్యాలయ వీడియో కాన్ఫరెన్సు హాలులో కలెక్టరు ఇన్విజిలేటర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్యహించే సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్ష ఆంధ్రాలయోలా కళాశాల కేంద్రంగా 100 మంది విద్యార్థులు రాయనున్నారన్నారు. డిసెంబరు మూడు నుంచి తొమ్మిదో తేదీ వరకు పరీక్షలు రెండు షిఫ్టుల్లో ఉదయం 9నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2నుంచి 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. డిసెంబరు 3,5,6,7, తేదీలలో సివిల్స్ పిరీక్షలు జరగనున్నాయన్నారు. ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కళాశాల యాజమాన్యాన్ని కలెక్టరు ఆదేశించారు. మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ పరికరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాలలోకి అనుమతించకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగు నీరు, ఫ్యాన్లు, వెలుతురు సరిగా ప్రసరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరమై మందులతో ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా పేపర్లను స్ట్రాంగ్ రూమ్ నుంచి కేంద్రాలకు తరలించేటప్పుడు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేపట్టాలన్నారు. నగరంలో నిర్యహించే సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షలను సజావుగా, సక్రమంగా ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అర్బన్ తహసీల్దార్ ఆర్.శివ రావు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## అమరావతిలో 6 విద్యాసంస్థలు

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** అమరావతి రాజధాని నగర పరిధిలో విద్యా సంస్థల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాథికార సంస్థ (ఏపీసీఆర్‌డీఏ) చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జాతీయ, అంతర్జాతీయ విద్యా సంస్థల ఏర్పాటుకు సంబంధించిన ప్రీబిడ్ సమావేశం నగరంలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో జరిగింది. సంస్థ అదనపు కమీషనర్ వి రామమోహనరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో 4 జాతీయ, 2 అంతర్జాతీయ పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు సంస్థ ప్రతిపాదించింది. అబ్బరాజుపాలెం, తుళ్లూరు, మందడంలలో జాతీయ డే స్కూళ్లను ఒక్కో దానిని రెండేసి ఎకరాల స్థలంలో నిర్మించనున్నారు. అలాగే నవులూరులో 4 ఎకరాల స్థలంలో జాతీయ బోర్డింగ్ స్కూలు, తాళ్లాయపాలెంలో 4 ఎకరాల్లో అంతర్జాతీయ డే స్కూలు, నేలపాడులో 8 ఎకరాల స్థలంలో అంతర్జాతీయ బోర్డింగ్ స్కూలు ఏర్పాటును ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. దీనిపై నిర్వహించిన సమావేశంలో అభివృద్ధి అవకాశాలు, మౌలిక సదుపాయాలు, రహదారుల అనుసంధాం, పచ్చదనం అభివృద్ధికి స్థలం కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించారు. దీనిపై ప్రజలకు ఏమైనా సందేహాలుంటే రాతపూర్వకంగా తెలియచేయాలని రామమోహనరావు తెలిపారు. వీటిపై తగిన సమాధానాలు ఇస్తామని, అన్నింటినీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 15 జాతీయ, అంతర్జాతీయ విద్యా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం వీరు ఆయా పాఠశాలల కోసం ప్రతిపాదించిన స్థలాలను సందర్శించారు.

# మీ ఖాతాల వివరాలు వెల్లడించండి

**బీజేపీ ఎంపీలు. ఎమ్మెల్యేలను కోరిన మోడీ**



**న్యూఢిల్లీ :** పెద్దనోట్ల రద్దు అనంతరం జరిపిన లావాదేవీలు తదితర బ్యాంకు ఖాతా వివరాలను పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు వెల్లడించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలు జారీచేసినట్టు బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా తెలిపారు. బీజేపీ మంత్రులు నవంబరు 8 నుంచి డిసెంబరు 31వరకు జరిపిన తమ బ్యాంకు లావాదేవిల వివరాలను జనవరి 1న అమిత్‌షాకు సమర్పించాలని మోడీ ఆదేశించారు. బీజేపీ పార్లమెంటరీ సమావేశంలో మోడీ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్టు అమిత్‌షా వెల్లడించారు. రూ.500,రూ.1000 నోట్ల రద్దు గురించి బీజేపీ నాయకులకు ముందుగానే తెలుసని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ప్రధాని తాజా ప్రకటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. నల్లధనానికి చట్టబద్ధత కల్పించేందుకు ఐటీచట్టసవరణ బిల్లు ప్రవేశపెడుతున్నారన్న ఆరోపణలకు ప్రధాని తోసిపుచ్చారు. ఇది నల్లధనానికి చట్టబద్ధత కల్పించేందుకు కాదు.. పేదల నుంచి లూటీ చేసిన డబ్బును తిరిగి వారి సంక్షేమానికి వినియోగించేందుకేనని మోడీ వివరించారు. నల్లధనంపై కేంద్రప్రభుత్వం పోరాటంలో ఇది కూడా భాగమేనని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్ కుమార్ విలేకరులతో అన్నారు. ఈ స్కీమ్ కింద డిపాజిట్ అయ్యే మొత్తాలపై వసూలయ్యే పన్నులో కొంత భాగాన్ని విద్యుత్, రోడ్లు, టాయిలెట్లు, విద్యవంటి సంక్షేమ కార్యక్రమాలకు వాడతామని ఆయన తెలిపారు. నగదు రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ తోడ్పడాలని, డిజిటల్/మొబైళ్ల ద్వారా లావాదేవీలను మున్సిపాలిటీలతో మోడీ కోరారు. పంచాయితీలు, మున్సిపాలిటిలతో సహా తమ నియోజకవర్గాల్లోని ఇతర పౌర సంఘాలు నగదు రహిత లావాదేవీలు జరిపేలా ప్రోత్సహించాలని పార్టీ ఎంపీలకు అమిత్‌షా సూచించారు. పెద్దనోట్ల రద్దు నేపథ్యంలో పార్లమెంటులో నెలకొన్న ప్రతిష్టంభవనంపై ప్రశ్నించగా శీతాకాల సమావేశాలు మొదలైన మొదటి రోజు నుంచే నోట్ల రద్దుపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రతిపక్షాలు కోరితే మోడీ కూడా ఉభయసభలలో పాల్గొంటారని కుమార్ బదులిచ్చారు.

# ప్రధాని సహా 22 మంది నేతల హత్యకు కుట్ర



**మదురై :** తమిళనాడులోని మధురై నగరంలో జాతీయదర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) పలుచోట్ల దాడులు జరిపి, ముగ్గురు అనుమానిత అల్‌ఖైదా సభ్యులను అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమా దేశంలోని 22 మంది అగ్రనేతల హత్యకు వాళ్ళుకుట్ర పన్నినట్టు పేర్కొంటూ, భారత్‌లోని వివిధ దేశాల రాయబార కార్యాలయాల్ని బెదిరించడంలో వాళ్ళప్రమేయం ఉన్నట్టు అనుమానిస్తున్నామని తెలిపారు. వీరు ముగ్గురూ మైసూరు, కొల్లం, మలప్పురం, చిత్తూరు, నెల్లూరు బాంబు పేలుళ్ల కేసుల్లో నిందితులు. అరెస్టైనవారిని ఎం.ఆసిఫ్ సుల్తాన్ మహమ్మద్, అబ్బాస్ అలీగా గుర్తించారు.వీరిలో కరీమ్‌ను ఉస్మాన్‌నగర్‌లో, ఆసిఫ్‌ను జి.ఆన్.నగర్‌లో, అబ్బాస్ ఆలీ అని ఇస్లామీపురంలో పట్టుకున్నట్టు పోలీసులు చెప్పారు. వారి నుంచి పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. దక్షిణ తమిళనాడులో, మదురై చుట్టుపక్కల అల్‌ఖైదా కార్య కలాపాలపై అందిన నిర్దిష్టమైన సమాచారంలో ఎన్‌ఐఎ ఈ దాడులు నిర్వహించిందని వెల్లడించారు. నిందితులు ముగ్గురూ దక్షిణ తమిళ నాడులో అల్‌ఖైదా శాఖను నడుపుతున్నట్టు తెలుస్తోంది. దేశంలోని వివిధ న్యాయస్థానాల వద్ద సంభవించిన పేలుళ్ళతో వీరికి ప్రమేయం ఉందని పోలీసులు చెబుతున్నారు. మరో ఇద్దరు అనుమానిత అల్‌ఖైతా సభ్యులు హకీం, దావూద్ సులేమాన్‌ల కోసం ఎన్‌ఐఎ గాలిస్తున్నట్టు తెలిపారు.

# నోట్ల రద్దుతో నిరుద్యోగుల పాట్లు

- స్టడీ, కోచింగ్ సెంటర్లకు మూసుకుపోయిన దారులు
- కొత్తనోట్లపై అనుమానాలు
- గ్రూప్స్ అంశాలపై నోట్ల పోటు

**రాజధాని ప్రతినిధి - అమరావతి :** పెద్దనోట్ల రద్దుతో వ్యాపార సంస్థలకు మాత్రమే తీవ్ర నష్టం కలిగించడం లేదు నిరుద్యోగుల తమ భవిష్యత్తుపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యేలా చేసింది. ఎన్నో ఏళ్లుగా నిరుద్యోగులు తమ కళ్లల్లో వత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ ఎట్టకేలకు విడుదలైంది. ఈనెల 8న నిరుద్యోగల ఆశలపై రూ.500,రూ.1000 నోట్ల రద్దు ప్రకటన వారిపై పిడుగు పడినట్లయ్యింది. సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కానిస్టేబుళ్లు, గ్రూప్-2 పరీక్షలకు హాజరయ్యేవారు విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తెనాలి, సత్తెనపల్లి, ఏలూరు, నిడదవోలు, తణుకు, తాడేపల్లి గూడెం, రాజమహేంద్రవరం (రాజమండ్రి), కాకినాడ, సామర్లకోట, అనకాపల్లి, విశాఖపట్టణం, కడప, కర్నూలు, నంద్యాల, చిత్తూరు ప్రాంతాల నుండి వేలాది మంది ఉన్నత విద్యాభ్యాసంతో పాటు పలు కోర్సుల్లో ప్రత్యేక శిక్షణను పొందడానికి తరచూ హైదరాబాద్ వెళ్తూనే ఉంటారు. ఎపిపిఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జారీ అయిన నోటిఫికేషన్‌తో హైదరాబాద్ వెళ్లడానికి సిద్ధపడిన నిరుద్యోగులు ఇప్పుడు డీలాపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

హైదరాబాద్‌లోని చిక్కడపల్లి గాంధీనగర్, హిమాయత్‌నగర్, సంజీవరెడ్డినగర్, అమీర్‌పేట, కూకట్‌పల్లి, కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు, సికింద్రాబాద్ ప్రాంతాలలో కోచింగ్ సెంటర్లు, స్టడీ సెంటర్లు ఎక్కువగా విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. పెద్దనోట్ల రద్దు ప్రకటనతో ఏపి నుండి హైదరాబాద్ వెళ్లాల్సిన వారి తగ్గుముఖం పట్టింది. దీనికి ప్రధాన కారణం పెద్దనోట్ల రద్దు అని స్పష్టంగా తేలింది. హైదరాబాద్‌లోని స్టడీసెంటర్లకు చెల్లించాల్సిన ఫీజుల విషయంలో పెద్దనోట్ల సమస్య తలెత్తింది. హైదరాబాద్‌లో తీసుకునే శిక్షణ రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి లాంగ్‌టర్మ్ (దీర్ఘకాలిక), రెండవది షార్ట్‌టర్మ్ (తక్కువరోజులు) లాంగ్‌టర్మ్ ఫీజుల విషయంలో స్టడీసెంటర్లు ఫీజుచెల్లింపులో కాస్తంత మినహాయింపు, లేదా వాయిదా పద్దతిలో చెల్లించుకునే వీలుంటుంది.

అయితే ప్రత్యేకంగా గ్రూప్స్‌కు నిర్దేశించిన శిక్షణాతరగతులకు హాజరయ్యివారికి ఫీజు విషయంలోఎలాంటి రాయితీలు లేదా, వాయిదా పద్దతులు ఉండవు. నిన్నమొన్నటి వరకూ చలామణిలో ఉన్న రూ.500,రూ.1000 నోట్ల రద్దుతో ఉలిక్కి పడిన నిరుద్యోగులు ఎంతో కాలంగా దాచుకున్న సొమ్మును ఒక్కసారిగా విత్‌డ్రా చేసుకోవడానికి కూడా వీలు లేని విధంగా ప్రస్తుతం బ్యాంకింగ్ నిబంధనలు అమలు చేస్తుంటంతో తీవ్ర ఆందోళనల్లో ఉన్నారు. మరో పక్క బ్యాంకుల్లో నోట్ల మార్పిడి ఈనెల 24వ తేదీ వరకే అనుమతించి, మార్పిడి సమయంలో పాతనోట్ల స్థానంలో కొత్త రూ.2000 నోటు చేతికి అందించడంతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అసలు కొత్త రెండు వేలరూపాయల నోటు మార్కెట్లోకి విడుదల అవుతుందని కానీ, దానికి సంబంధించిన గుర్తులు కానీ రిజర్వుబ్యాంక్ ప్రజలకు వ్యాపారసంస్థలకు వెల్లడించక ముందు విడుదల చేయడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొత్తనోట్లకు సంబంధించిన ఫీచర్లు పూర్తిగా తెలియకముందే.. వాటి స్థానంలో నకిలీ నోట్లు మార్కెట్లోకి విడుదలయ్యాయని, కొత్త రూ.2000ల నోటులో తప్పులు ఉండటంతో ఆనోటును త్వరలో ఆర్‌బిఐ రద్దు చేయనుందనే పుకార్లు షికార్లుచేయడంతో వాటిని కూడా చాలాచోట్ల కోచింగ్, స్టడీసెంటర్లు తీసుకోకపోవడంతో ఏపి నుండి హైదరాబాద్‌కు వెళ్లిన కొంతమంది విద్యార్థులు తిరుగుముఖం పట్టినట్లు తెలుస్తోంది.

## రూ.600 కోట్లు చెల్లించండి


**న్యూఢిల్లీ :** సహారా చీఫ్ సుబ్రతారాయ్‌కు జైలు బయట ఉండాలనుకుంటే రూ.600 కోట్లు ఫిబ్రవరిలోగా చెల్లించాలని సూచించింది. ఈ ఏడాది మే నుంచి రాయ్‌జైలు వెలుపలే ఉన్నారు. ఆయన తల్లి మృతి చెందడంతో కోర్టు ఆయనకు పెరోల్ ఇచ్చింది. ఫిబ్రవరి 6వ తేదీలోగా రూ.600 కోట్లు చెల్లించలేని పరిస్థితిలో తిరిగి జైలుకు రావాల్సి వస్తుందని హెచ్చరించింది. ఆయన పెరోల్ అప్పటి వరకు పొడిగించింది. సహారా గ్రూపునకు... మార్కెట్ నియంత్రణా సంస్థ సెబికి మధ్య గత కొన్ని సంవత్సరాల నుంచి న్యాయపోరాటం కొనసాగుతోంది. సెబి అనుమతి లేకుండా మదుపరుల నుంచి వసూలు చేసిన రూ.24వేలు కోట్లు చెల్లించాలని సేబికోర్టులో కేసు వేయడం.. కోర్టు సెబికి అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిపోయాయి. కాగా సహారా ఇప్పటి వరకూ రూ.11వేల కోట్లు చెల్లించింది. మిగిలిన డబ్బును రెండున్నర సంవత్సరాల్లో చెల్లిస్తామని కోర్టు తెలిపింది. రాయ్ తరపున కోర్టులో వాదిస్తున్న కపిల్ సిబాల్‌ను కోర్టు... మీరు తమ క్లయింట్ వద్ద రూ.1,87,000 కోట్లు ఆస్తులున్నాయని చెప్పారు. వాటిలో రూ.20వేల కోట్లు చెల్లించడానికి ఈ ఆస్తులు పనికిరాకుండా పోతున్నాయా అని ప్రశ్నించింది. దీనికి సిబాల్ స్పందిస్తూ.. మార్కెట్ పరిస్థితి బాగాలేదన్నారు. దీనికి కోర్టుస్పందిస్తూ.. మార్కెట్ బిజినెస్ అనేది మన అవగాహనసుబట్టి ఉంటుంది. వాటిలో కొన్ని మంచివి. కొన్ని చెడ్డవి ఉంటాయని పేర్కొంది. సహారా గ్రైపు చైర్మన్ మార్చి 2014లో అరెస్టు అయ్యారు. చిన్న చిన్న ఇన్వెస్టర్లకు బాండ్లు కట్టబెట్టి కోట్లాది రూపాయలు వసూలు చేశారు. కోర్టు ధికారనేరం కింద ఆయన ఆరెస్టైన విషయం తెలిసిందే.

## తుది గడువు డిసెంబరు 30

పాత నోట్ల డిపాజిట్లకు గడువు పెంపు లేదు

**న్యూఢిల్లీ :** రద్దయిన రూ.500, రూ.1000 నోట్ల డిపాజిట్లకు డిసెంబరు 30 చివరి తేదీగా ఉంటుందని, గడువు పెంచే ఆలోచన లేదని ప్రభుత్వం తెలిపింది. కొత్త నగదును విత్‌డ్రా కోసం, పాత పెద్ద నోట్లను డిపాజిట్ చేసేందుకు బ్యాంకుల వద్ద ప్రజలు క్యూలు కడుతున్నప్పటికీ ఈ అంశంపై రాజ్యసభలో ఒక ప్రకటన చేసింది. 'బ్యాంకులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద సరిపడినంత నగదు అందుబాటులో ఉంది. రూ.100 నోట్లను ఇప్పటికే పెద్ద సంఖ్యలో విడుదల చేశాం' అని ఆర్థిక శాఖ సహాయ మంత్రి అరుణ్ రామ్ మేఘవాలా ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన రూ.100 కన్నా తక్కువ విలువ కలిగిన నోట్లను సరఫరా చేయాలని సూచించడం తర్వాత రూ.500 నోట్లను 1,716.50 కోట్లు, రూ.వెయ్యి నోట్లు 685.80 కోట్లు చెలామణిలో ఉన్నాయి. మరో ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి సంతోష్‌కుమార్ సమాధానమిస్తూ ఏటీఎంలు, శాఖల వద్ద భద్రతను పెంచాల్సిందిగా ఎప్పటికప్పుడు బ్యాంకులకు ఆర్‌బీఐ సూచనలు చేస్తోందన్నారు. సీసీ టీవీల ద్వారా ఏటీఎంల కవరేజీతో సహా అక్కడ ఉండే భద్రతా సిబ్బందికి తగిన శిక్షణ అవసరమని ఆయిన పేర్కొన్నారు. అలాగే దొంగతనాలు, ఇతర భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏటీఎంలు, శాఖలను నిర్వహించేందుకు భద్రత సమీక్షలు, సలహాలను బ్యాంకులు ఇవ్వాలని చెప్పారు.

## మోడీని రాజకీయాల్లో లేకుండా చేస్తా



**న్యూఢిల్లీ :** పెద్దనోట్ల రద్దును వ్యతిరేకిస్తూ మొదటి నుంచి ప్రధాని మోడీ ప్రభుత్వాన్ని గట్టిగా సవాల్ చేసున్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తాజాగా ఒక ప్రతిజ్ఞ చేశారు. నేను బతికినా, చనిపోయినా ఫర్వాలేదు కానీ మోడీని రాజకీయాల నుంచి తరిమికొడతానని మమతాబెనర్జీ ప్రతిజ్ఞ పూనారు. నోట్ల రద్దుకు నిరసనగా కోల్‌కతాలో జరిగిన ర్యాలీలో ఆమె మాట్లాడారు. నోట్ల రద్దుపై చేసిన ప్రకటనను కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండు చేశారు.నోట్ల రద్దు సినిమాలు, వ్యాపారాలు అన్నింటిపై ప్రభావం చూపుతోందన్నారు. సామాన్య ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.

# తెల్లటి బియ్యాన్ని మానండి

## ఆరోగ్యం


డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

ఆంధ్రులకు అన్నం ప్రధానమైన ఆహారం. రోజుకి కావలసిన శక్తిలో సుమారు 70 శాతం పైగా శక్తిని అన్నమే మన శరీరానికి సమాకూర్చుతుంది. మన జీవితానికి అతి ప్రధానమైన అన్నాన్ని మన పూర్వీకులు వడ్లను దంచుకుని వాటిని తినవలసి వచ్చేది. దంచడంతో పోషకపదార్థాలు నశించకుండా అన్నీ మిగిలి ఉండేవి. ఎప్పటి నుండైతే మనిషి మిల్లులను కనుకున్నాడో అప్పట్నుండి బియాన్ని పాలిష్ పట్టడం మొదలు పెట్టారు. ప్రస్తుతం ఆ పాలిష్ పట్టడం అనే జబ్బు ముదిరిపోయి, బియ్యాన్ని ముత్యాల్లా మెరిసేట్లుగా పాలిష్ పట్టి మరీ తింటున్నారు. తొక్కతీసిన బియ్యం ఎర్రగా ఉంటాయి. ఈ ఎర్రటి బియ్యాన్ని ఎక్కువ రోజులు నిల్వ చేస్తే పురుగుపడుతుందని, వాటిని తెల్లగా పాలిష్ పట్టి దాచుకునేట్లుగా ఏర్పాటు వచ్చాయి. పైగా వండుకోవడం తేలిక. నమలకుండా మ్రింగడానికీ తేలిక. బియ్యాన్ని పాలిష్ పడితే ఏమవుతుందో చూద్దాము. ఎర్రటి బియ్యాన్ని పాలిష్ మరలో పోస్తే, ఆ మిల్లు ఆ బియ్యం పై ఒక పొరను చెక్కేస్తుంది. **ఆ చెక్కగా వచ్చి పై పొట్టును మొదటి పాలిష్ (తౌడు) అంటారు. ఈ పై శాతం వరకూ వచ్చేస్తాయి. అవి, ముఖ్యంగా 12 రకాల బి విటమిన్లు, విటమిన్-ఇ, పీచుపదార్థాలు, లిసిథిన్ మొదలైనవి.** ఈ మొదటి పాలిష్‌లో అన్నీ ముఖ్యమైనవి ఉన్నాయి. కాబట్టి ఈ తౌడును మందుల కంపెనీల వారు కొనుక్కుని మందుల తయారీకి వాడతారు. ఈ తౌడును ఖాళీ గొట్టాలలో పోసి, బలానికి గొట్టాలుగా, గొట్టాన్ని రూపాయికి మనకమ్ముతారు. మొత్తం తౌడునే కాకుండా ఆ గొట్టాలలో నిల్వ ఉండటానికి, రంగుకు, వాసనకు కొన్ని ముందులను కలిపి తయారు చేస్తారు. తెల్లటి బియ్యం తిని బి-కాంప్లెక్సు గొట్టాలు వేసుకోవడం ప్రజలకు తేలికగా ఉంది. ఈ మొదటి పాలిష్ తౌడును బలానికని పాలల్లో వాడే పొడుల్లో, ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలలో కలుపుతూ ఉంటారు. మొదటి పాలిష్ పోగా వచ్చిన బియ్యం కొద్ది తెలుపే తప్ప పూర్తిగా తెలుపు రావు. అందుచేత ఈ బియ్యాన్ని మరలా పాలిష్ మరలో పోస్తారు. దాంతో పెద్ద పొరను మిల్లులు లేపేస్తాయి. ఈసారి తెల్లగా మెరిసిపోతూ వస్తాయి. రెండవ సారి వచ్చిన తౌడును (30 శాతం పోషక పదార్థాలుంటాయి). గేదులకు, ఆవులకు, ఇతర పశువులకు, చేపలకు, రొయ్యలకు బలానికి వాడతారు. ఆ తెల్లబియ్యాన్ని మాత్రం వాడుకునేందుకు మనం ఉంచుకుంటాము. ఈ రకముగా తెల్లటి బియ్యాన్ని ఎన్నో సంవత్సరాలుగా మనము తింటూ శరీరానికి ఎంతో నష్టాన్ని కలిగిచుకుంటున్నాము. తెల్లటి బియ్యం వల్ల నష్టాలను తెలుసుకుందాం.

ఏదో మన పెద్దలు దంపుడు బియ్యం తిన్న బలంతో మనల్ని కన్నందుకు, మనం ఇన్నాళ్ళూ ఎన్ని తప్పులు చేసినా ఏ తెల్లటన్నాన్ని తిన్నా ఆ బలం మనల్ని రక్షించింది. మన పిల్లలు మన నుండి పుట్టారు. కాబట్టి మనలు ఉన్న బలం వారిలో లేదు. అలాంటి వారికి మనం పుట్టినపట్నుండీ ఆ తెల్లటన్నాన్ని పెట్టడం వల్ల, ఆ తల్లిదండ్రులకు సేవ చేయాల్సింది. పోయి, ఇప్పుడు పిల్లలకే తల్లిదండ్రులు చేసిపెట్టే రోజులు వచ్చాయి. ఇదంతా ఈ ముడిబియ్యాన్ని పాలిష్‌పట్టి ఉపయోగపడే రెండు పొరలను తీసివేయగా, ఆ పనికి రాని తెల్లటి బియ్యంలో ఏమీ లాభం లేదు. కాబట్టి ఆ తెల్లటి బియ్యాన్ని కేజి 5,6 రూపాయలకో అమ్మాలి. కానీ మనం దానికి వ్యతికేరంగా తెల్లటి బియ్యాన్ని 20,25 రూపాయాలకు కొంటున్నాము. "డబ్బు పోయి శని పట్టడం" అంటే తెల్లటి బియ్యాన్ని కొనుక్కోవడంమే మరి. మనల్ని మనమే మోసం చేసుకుంటున్నాము. తౌడుకు 10,15 రోజులలో పురుగులు పట్టేస్తాయి. ముడి బియ్యంలో అయితే 2,3 నెలలకు గానీ పురుగు పట్టదు. అదే తెల్లటి బియ్యానికైతే 7,8 నెలలైనా పురుగు పట్టదు. బాగా లాభమున్న ఆహారమేదో సరిగా తెల్సుకుని, పురుగులు వాటికే తొందరగా పట్టి తినడం మొదలు పెడతాయి. పురుగులకు ఏది తినాలో ఎందులో లాభమున్నదో తెలుస్తున్నది. అందుచేతనే, మనిషికి అన్నీ ఉన్నా ఆరోగ్యం మాత్రం ఉండడం లేదు.

ఇన్నాళ్ళూ తెల్లటి బియ్యాన్ని తింటే తిన్నాము. ఇక మాత్రం మనందరము ఆ తప్పు జరగకుండా ఇంటిల్లపాదీ ముడి బియ్యాన్ని తినే మంచి అలవాటు చేసుకుందాము. ముడి బియ్యం మాకు దొరకవని తప్పుకునే ప్రయత్నం చేయకండి. మొదటి పాలిష్ పట్టిన బియ్యం కూడా పనికి రావు. పూర్తి ముడి బియ్యం మాత్రం కొనండి. ఇప్పుడు ఎక్కడ పడితే అక్కడ రైతు బజార్లు వచ్చాయి. చాలా చోట్ల అమ్ముతున్నారు. లేదా మీరు బియ్యాన్నమ్మే రైతులను తెచ్చిపెట్టమంటే వారే తెస్తారు. మనకేది కావాలో మార్కెట్‌లోకి అది వచ్చిదిగుతుంది. అలాంటిచోట అయితే చౌకగా దొరుకుతాయి. సూపర్ మార్కెట్‌లలో కూడా దొరుకుతున్నాయి. కొన్ని చోట్ల ఖాదీ భాండార్‌లలో కూడా అమ్ముతున్నారు. మీకు దగ్గర్లో ఎక్కడన్నా రైస్ మిల్లులుంటే, వారివద్దే మనం అడిగి తెచ్చుకోవచ్చు. ఆ బియ్యం నిల్వచేసుకోవడానికి వేప ఆకు బాగా వేసి పట్టి మూటకట్టి ఉంచితే పురుగు పట్టదు. వండు కోవడానికి శ్రమ ఏమీ చాలు. రైస్ కుక్కర్లు వచ్చాయి కాబట్టి, అందులో పెట్టి మూడు కూతల వచ్చాక 10 నిమిషాల పాటు మంటను బాగా తగ్గించి అలా సిమ్‌లో ఉంచితే సరిపోతుంది. పాతబియ్యం అయితే అన్నం జిగురు రాదు. మెత్తగా దూదిలాగా పొట్ట విప్పి ఉడికి ఉంటుంది. ఈ అన్నం అరగదు అనేది అపోహే. మనకి మాంసం ముక్కలు, ఆవకాయ బద్దలు అరగాలేనిది ముడి బియ్యం అన్నం అరగదంటే అది వంక తప్ప మారేమీకాదు. గోధుమలను, రాగులను, జొన్నలను కూడా అన్నంగా వండుకునైనా తినవచ్చు. గోధుమ రవ్వ అయితే ఎర్రటి గోధుమ రవ్వను (జవ్వ గోధుమ రవ్వ) వండుకోండి. పళ్ళు లేనివారు ఈ అన్నం అయితే చాలా బాగా తినవచ్చు. విరేచనం బాగా అవుతుంది. తెల్లగోధుమ రవ్వ అయితే దానినీ పాలిష్ పట్టి ఉంటారు కాబట్టి లాభముండదు. అన్నం బధులుగా రొట్టెలు తిందామనుకునే వారు గోధుమ పుల్కాలు, జొన్న రొట్టెలు, రాగి రొట్టెలు చేసుకోవచ్చు. గోధుమ పిండిని షాపుల్లో కొనవద్దు. గోధుములను పాలిష్ పట్టి పై లాభాన్ని తీసివేసి లోపల పొరను (తెల్లటి బియ్యంలాగా తెల్లటి గోధుమను) మర ఆడించి, ఆ పిండిని పొట్లంలో అందంగా పెట్టి, మాపిండితో అయితే మీ రొట్టెలు ఇలాపొంగును అన్నట్లుగా చూపించి మోసం చేస్తారు. నిజంగా ఆ పిండితో రొట్టెలు చేస్తే అవి బయట పొంగడమే కాదు, మన పొట్టకూడా ఆ తరువాత పొంగుతుంది. అందుచేతనే, గోధుమలను ఆడించి, ఆ పిండితో రొట్టెలను చేసి తినవచ్చు. గోధుమ రొట్టెలు గుళ్ళులాగా రావాలంటే ఆ పిండిలో నువ్వుల పొడిగానీ, వేరుశనగ పొడిగానీ కొద్దిగా కలిపి చేస్తు మెత్తగా ఉంటాయి. మీకు ఏది అందుబాటులో ఉంటే ఆ అన్నాన్ని తినండి. పండును ఆశించి చెట్టుకు మంచి బలమైన పోషణ చేస్తున్నారు. పాలను ఆశించి పశువులకు మంచి తిండి పెడుతున్నారు. అన్నింటికీ పెట్టి చివరకు మనల్ని ఎండ కట్టుకునే పాలిపోయే బియ్యపు అన్నాన్ని తినే సంస్కృతిని ప్రక్కన బెట్టి మంచి బలాన్నందించే ముడిబియ్యాన్నే ముందుచూపుతో వాడుకుందాం. బంధువులు వచ్చినా వారికే మన మంచిని నేర్పుదాం. మొత్తం కుటుంబం అంతా పుష్టిగా తయారవుదాం. మంచి అలవాట్లను మనముందు తరాలకు అందిద్దాం.

### తెల్లటి బియ్యం వల్ల కలిగే నష్టాలు

- బియ్యాన్ని ఉండే 12 రకాల 'బి' విటమిన్స్ 80 శాతం పైగా కోల్పోయి, కేవలం 15,20 శాతం మాత్రమే మిగులుతాయి.
- శరీరానికి బలాన్నిచ్చే 'బి' విటమిన్లు సరిగా లేకుండా ఉన్న తెల్లటి అన్నాన్ని తిన్నందుకు ఎక్కువగా అలసి పోవడం, తర్వగా నీరసం రావడం, పిక్కలు లాగడం, కష్టపడి పనిచేయలేక పోవడం మొదలైనవన్నీ వస్తాయి. ఉదా॥ మన ఇళ్ళలో ఇప్పుడున్న 70,75 సంవత్సరాల ముసలి వారికున్న ఓపిక 50 సంవత్సరాల వారికి లేదు, 50 సంవత్సరాల వారికున్న ఓపిక 25,30 సంవత్సరాల వారికి లేదు, వీరికున్న ఓపిక చిన్న పిల్లల్లో లేదు. దీనికి కారణం చూస్తే ముఖ్యముగా తెల్లటి బియ్యాన్ని తినడం అని స్పష్టంగా తెలుస్తుంది.
- పై పొరలో విటమిన్ 'ఇ' అనేది ఉంటుంది. ఇది త్వరగా ముసలి తనం రాకుండా చేస్తుంది. తెల్లటి బియ్యంలో ఇది పూర్తిగా ఉండదు.
- లిసిథిన్ అనే పదార్థము తెల్లటి బియ్యంలో ఉండదు. ఈ పదార్థము మనలో కొవ్వు,కొలెస్ట్రాల్ పదార్థాలు పేరుకోకుండా నివారించేందుకు క్రొవ్వుకు విరుగుడుగా పనిచేస్తుంది. తెల్లటి బియ్యాన్ని తినేవారికి ఈ రక్షణ శరీరంలో ఉండదు. గుండె జబ్బులు రాకుండా నివారించే శక్తి తెల్లటి బియ్యంలో ఉండదు.
- పీచుపదార్థాలన్నీ బియ్యం పై పొరలలో ఉండడం వల్ల, తెల్ల బియ్యంలో పీచు లేనందువల్ల మలబద్ధకం వస్తుంది. ఎన్ని మందులు వాడినా తగ్గదు.
- తెల్లటి బియ్యం తినేవారు ఎక్కువ బరువు పెరుగుతారు. ఈ బియ్యములో పీచుపదార్థాలు లేనందువల్ల తిన్న ఆహారం ద్వారా వచ్చిన శక్తి, రక్తంలోనికి ఒకేసారి చేరిపోతుంది. దాంతో శరీరము ఈ శక్తి అంతటినీ క్రొవ్వుగా మార్చివేస్తుంది. అదే పీచు పదార్థాలుంటే ఈ ప్రక్రియను ఆలస్యం చేస్తాయి.
- తెల్లటి అన్నం మెతుకులు సన్నగా ఉండే సరికి, సరిగా పంటిక్రింద పడక, నమలకుండా, తేలిగ్గా జారి గొంతులోకి వెళ్ళిపోతూ ఉంటాయి. నమలనందుకు నోటిలో గానీ, పొట్టలోగాని జీర్ణక్రియ సరిగా ఉండదు.
- శరీరానికి ఎక్కువ సేపు వరకూ, ఎక్కువ శక్తిని సమకూర్చలేదు. తిన్న 3,4 గంటలోనే నీరసం వచ్చేట్లుగా చేస్తుంది.
- తెల్లటి బియ్యం తినడం వల్ల 'బి' కాంప్లెక్స్ గొట్టాలు, బలానికి టానిక్కులు తాగవలసిన స్థితిని శరీరానికి కలిగిస్తున్నాము.
- కాళ్ళకు నీరు పట్టడం, తిమ్మిర్లు రావడం లాంటివి ఎక్కువగా జరుగుతూ ఉంటాయి.
- తెల్లటి బియ్యంలో తేలిగ్గా జీర్ణమయ్యే క్రొవ్వుపదార్థాలుండవు. తౌడులోకి ఈ క్రొవ్వు పదార్థాలు వెళ్ళి పోతున్నాయి. ఈ ఉపయోగపడే క్రొవ్వు పదార్థాలు హాని లేకుండా శరీరానికి ఎక్కువ శక్తిని ఇస్తాయి. తెల్లటివి తినే వారికి ఈ శక్తి లోపిస్తుంది.
- తెల్లటి అన్న రుచి ఉండదు. చప్పగా ఉంటుంది. పచ్చళ్ళను ఇందులో ఎక్కువగా తినాలనిపించే విధముగా చప్పదనముంటుంది.

## రవాణా రంగాన్ని ఆదుకోండి

**లారీ ఓనర్స్ అసోసియేషన్ నేతల వినతి**

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** పెద్దనోట్ల రద్దుతో తీవ్ర సంక్షోభంలోకి కూరుకున్న రవాణా రంగాన్ని తక్షణమే ఆదుకోవాలని లారీ ఓనర్స్ అసోసోయేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వై.వి. ఈశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బెంజిసర్కిల్‌లోని అసోసియేషన్ కర్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశాంలో ఆయన మాట్లాడుతూ అసలే కిరాయిల్లెక, ఇన్సురెన్స్, టైర్లు ఇతర పరికరాలు ధరలు పెరిగి ఇబ్బందుల్లో వున్న లారీ రంగంపై పెద్దనోట్ల రద్దు పిడుగుపాటు అయిందన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించే లారీ రంగంలో ఎక్కువగా కార్మికులే వున్నారని, వీరంతా నగదు లావాదేవీలకు అలవాటు పడి వున్నారన్నారు. పెద్దనోట్ల రద్దు, 2వేల నోటుకు చిల్లర దొరక్క వీరంతా ఇబ్బందిపడుతుండగా, మరోప్రక్క వ్యాపార లావాదేవీలు స్థంభించిన కారణంగా కిరాయిలు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో టాక్సులు , ఇన్సూరెన్స్‌లు, ఫైనాన్స్ కిస్తీలు, డ్రైవర్లు క్లీనర్లకు లారీ యజమానులు జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాకపోగా, సాధారణ పరిస్థితికి ఎప్పుడు చేరేకోగలమో కూడా తెలియని అయోమయ స్థితి నెలకొందన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం తమ రంగాన్ని ఆదుకునేందుకు పలు చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ఐఓసీ, మెచ్‌సీపీ, బీపీసీ మూడు కంపెనీల్లో చెల్లుబాటు అయ్యేలా 'కామన్ ఫ్యూయల్ కార్డు' విడుదల చేయాలని దేశవ్యాప్తంగా అన్ని టోల్‌ప్లాజాల్లో వుపయోగపడేలా ఒక ప్రీపెయిడ్ కార్డు జారీ చేయాలని కోరారు. అలాగే రవాణా సజావుగా సాగేందుకు నగదుత విత్‌డ్రాయింగ్ పరిమితిని కరెంట్ ఖాతాల నుండి రూ.5లక్షలు, సేవింగ్ ఖాతా నుండి 3లక్షలకు పెంచాలని, వాహనాలకు చెల్లించాల్సిన నెలవారీ వాయిదాలను 3నెలలు పొడిగించాలని, డీజిల్ రేట్లు తగ్గించి అన్ని రాష్ట్రాల్లో ఒకే రిటైల్ రేటు వుండేలా చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రేసన్ సర్టిఫికెట్లను, ఫిట్‌నెస్ సెంట్రలైజ్ చేయాలన్నారు. టోల్ ఫీజుల మినహాయింపు డిసెంబర్ నెలాకరు వరకు పొడిగించాలని, లారీలకు టాక్సీల తరహాలో ఆలిండియా పర్మిట్లు ఇవ్వాలని, రవాణా వాహనాలకు జీవీడబ్ల్యూపై 10 శాతం మార్జిన్ అమలు చేసి అదనపు లోడును టోల్‌ప్లాజా వద్ద దిగుమతి చేయాలని, తక్షణమే ఈచర్యలు తీసుకొని లారీ రంగాన్ని ఆదుకోవాలని ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## భారీగా పెరిగిన బీఎస్ఎన్ఎల్ లాభం

**న్యూఢిల్లీ :** ప్రభుత్వరంగ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్(బీఎస్ఎన్ఎల్) నిర్వహణ లాభం ఆరీంతలు పెరిగింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి రూ.672 కోట్ల నుంచి రూ.3,855 కోట్లకు చేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. గత ఐదేళ్లలో సంస్థకు ఇదే అత్యధిక నిర్వహణ లాభం కావడం విశేషం. 'మార్చి 2016తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి బీఎస్ఎన్ఎల్ నిర్వహణ ఆదాయం 4.4 శాతం పెరిగి రూ.28,499 కోట్లుగా సమోదైంది.' అని టెలికాం వర్గాలు తెలిపాయి. గతవారం జరిగిన ఏజీఎం సమావేశంలో ఇందుకు సంబంధించిన నివేదికను అందజేసినట్లు తెలిసింది. 2015-16లో ముఖ్యంగా మొబైల్ సేవల విస్తరణలో గణనీయమైన వృద్ధిని నమోదు చేయటంతో పాటు, నెల్‌వర్క్ నాణ్యతను పెంచేందుకు 25 వేల టవర్లను సైతం ఏర్పాటు చేసినట్టు ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఎంటర్‌ప్రైజెస్ విభాగంలో 28శాతం, ల్యాండ్‌లైన్, ఫిక్స్‌డ్ లైన్, బ్రాండ్‌బ్యాండ్ సేవలు 2శాతం పెరిగాయని, ఇక మొబైల్ విభాగంలో 8శాతం వృద్ధిని నమోదు చేసినట్లు తెలుస్తోంది. మొత్తం ఆదాయం 15 శాతం పెరిగి రూ.32,918 కోట్లకు చేరిందని బీఎస్ఎన్ఎల్ వర్గాలు తెలిపాయి.

## పగిలిన బ్యాంకు అద్దాలు

**రాజధాని ప్రతినిధి-అమరావతి :** విత్‌డ్రాల కోసం గంటల కొద్ది నిరీక్షణ చేసిన ఆంధ్రాబ్యాంక్ ఖాతాదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయాన్నే ఎండలో బారులు దీరిన ఖాతాదారులు బ్యాంక్ లోపలికి వెళ్ళేందుకు ప్రయత్నించే క్రమంలో తోపులాటలో బ్యాంక్ డోర్ అద్దాలు పగిలిపోయి ఓ మహిళకు గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు బ్యాంక్ వద్దకు వచ్చి ఖాతాదారులను శాంతపరిచారు. వరుస క్రమంలో నగదు డ్రాకు పంపించారు.

# పన్ను కట్టండి లేకపోతే జైలే

- ఆరేళ్లపాటు లావాదేవీలు చూస్తాం
- ఎగ్గొట్టాలని చూస్తే విచారణ తప్పదు
- విశాఖ 2 ప్రిన్సిపల్ ఓంకారేశ్వరరావు

**కాకినాడ :** ఏ సంవత్సరం సంపాదించిన సొమ్ముకు ఆ సంవత్సరమే పన్ను చెల్లించాలి.. లేకపోతే పెనాల్టీ కట్టాల్సిందే అదీ కూడా కట్టకుండా తప్పించుకోవాలని చూస్తే జైలుపాలు కావాల్సి వస్తుందని ఐటీశాఖ విశాఖపట్నం టూ ప్రిన్సిపల్ కమిషనర్ ఓంకారేశ్వరరావు అన్నారు. లెక్కకు రాని డబ్బంతా నల్లధనమేనన్నారు. పెద్దనోట్ల రద్దుపై వ్యాపారులు, చార్టెడ్ అకౌంటెంట్లు, మీడియా ప్రతినిధులతో కాకినాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత చాలామంది అనేక అడ్డదారుల్లో డబ్బు మారకం చేస్తున్నారనీ, చివరికి దొరికిపోక తప్పదన్నారు. బంగారం, ఖరీదైన వస్తువులు కొనుగోలు, లోన్లు కట్టడం ఏవిధంగా మారకం చేసినా లెక్కల్లో పట్టుకుంటామన్నారు. గడిచిన ఆరు సంవత్సరాలకు సంబంధించి బ్యాంకు లావాదేవీలపై ఆరా తీస్తామన్నారు. ఇక నుంచి బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ లావాదేవీలు జరగాలన్నారు. సంపాదించుకున్న డబ్బు బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకున్న వారెవ్వరికీ ఎలాంటి ఇబ్బందులుండవనీ..డిపాజిట్ డబ్బు ఎలా వచ్చిందో చెప్తే చాలన్నారు. ఇప్పటివరకూ దేశం మొత్తం మీద 8లక్షల కోట్లు డిపాజిట్ అయ్యాయనీ.. మొత్తం 14లక్షల కోట్లలో రెండు లక్షల కోట్లలో రెండు లక్షలకోట్లు డిపాజిట్ కాకపోయినా అది ప్రభుత్వానికి లాభమేనన్నారు. డిసెంబర్ 31 తరువాత బయట ఉండిపోయిన నోట్ల మారకంలో ఉండకపోవడంతో పరోక్షంగా ప్రభుత్వ ఖజానాలో చేరినట్టేనన్నారు. లెక్కచూపించని డబ్బు (నల్లడబ్బు) అని తేలినా ప్రభుత్వ ఖజానాలో 60 వేల కోట్లు పడ్డట్టేనని ఆయన అన్నారు. బినామీలు కూడా ఎవ్వరూ పన్ను నుంచి తప్పించుకోలేరన్నారు. దేశంలోని 40 వేల నుంచి 50 వేల డీమ్యాట్ అకౌంట్లను పరిశీలిస్తామన్నారు. కదిలే ఆస్తులు, కదలని ఆస్తుల విషయంలో ఎవరికి చెందినవో.. వాటి విలువ ఎంతుందో.. వాటి ఆధారాలు.. పన్ను చెందినవిగా పరిగణిస్తామన్నారు.

**కాకినాడలోనే లెక్కలేని డబ్బు రూ.200 కోట్లు**

దేశంలో లెక్కచూపించని డబ్బు లక్షల కోట్లలో ఉందని చెబుతున్న ఐటీఅధికారులు ఆయా ప్రాంతాల్లో ఏ స్థాయిలో ఎంత డబ్బుంటుందో అంచనాకొచ్చారు. నోట్టరద్దుకు ముందే ఈ అంచనా ప్రక్రియ జరిగినట్టు అధికారులు వెల్లడిస్తున్నారు. ఒక్క కాకినాడ ప్రాంతంలోనే 200 కోట్ల రూపాయలు లెక్కల్లోకి రాని డబ్బు ఉన్నట్టు ఓంకారేశ్వరరావు వెల్లడించారు. బ్యాంకులో ఉన్నప్పటికీ చాలామంది లెక్కల్లో చూపించడంలేదన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోనే ఒక కో ఆపరేటివ్ బ్యాంకులో 500 కోట్ల డిపాజిట్ అయ్యిందని, అందులో దాదాపు రూ.100 కోట్లు లెక్కల్లో లేనివేనని ఆయన వెల్లడించారు.

**70 కోట్ల కార్డులున్నా.. లావాదేవీలు డబ్బు ద్వారానే**

కెన్యా లాంటి అభివృద్ధి చెందని చిన్న దేశంలో కూడా 80 శాతం మంది బ్యాంకింగ్ ఛానెల్ ద్వారా లావాదేవీలు జరుపుతున్నారని.. భారత్‌లో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందన్నారు. 80 కోట్ల మంది బ్యాంకు ఖాతాదారుల్లో 70 కోట్ల క్రెడిట్, డెబిట్ కార్డులున్నాయన్నారు. వారంతా డిజిటల్ లావాదేవీలు చేసుకోవడానికి అర్హత ఉన్నప్పటికీ చేయడం లేదన్నారు. రద్దుకు ముందున్న పరిస్థితులు మళ్లీ రావాలంటే నోట్ల ముద్రణకే 14 వేల కోట్లు ఖర్చువుతుందని.. ఒక్కో ఐదువందల రూపాయల నోటు ముద్రణకు 3.50 రూపాయలు ఖర్చువుతుందన్నారు. ఆ స్థాయిలో ముద్రణ జరపకూండా చూసేలా ప్రభుత్వం యోచిస్తుందన్నారు. ప్రభుత్వ ఆలోచన ఆచరణ కావాలంటే డిజిటల్ లావాదేవీలు ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

# చంద్రన్న అడ్వాన్స్ స్కీం!

- దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నవారికి అడ్వాన్స్
- 6 నెలల్లో తిరిగి చెల్లించేలా పథకం

**రాజధాని ప్రతినిధి - అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని నిరుపేదలను పెద్దనోట్ల రద్దుతో కలుగుతున్న ఇబ్బందులు నుంచి గట్టెక్కించడానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. దీనిలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న ఒక్కొక్క కుటుంబానికి రూ.పది వేలు అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రతీ జిల్లాకూ రూ.2 కోట్లు చొప్పున నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు తక్షణం అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం "చంద్రన్న వన్‌టైంస్పెషల్ అడ్వాన్స్ స్కీం" పేరుతో నిధులు పేదలకు అందజేయనుంది. రాష్ట్రంలో వ్యవసాయరంగం, చిన్నతరహా పరిశ్రమలు, ఇతర సేవల్లో రోజుకూలీలుగా పనిచేస్తున్నట్లు వారిని దృష్టిలో పెట్టుకొని ఈ కొత్తపథకాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు ఆర్థికశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ పథకం ద్వారా ప్రతీ ఒక్క లబ్ధిదారుని కుటుంబానికి ప్రత్యేకంగా రూ.10వేలు చొప్పున అడ్వాన్స్ రూపంలో అందజేస్తారు. ఈ పథకం కేవలం ఏపి రాష్ట్రంలో దారిద్ర్యరేఖకుదిగువ ఉన్న వారికి మాత్రమే పరిమితం. ప్రభుత్వం జారీ చేసిన తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతీకుటుంబానికి రూ.1 వేలు చొప్పున ప్రభుత్వం అందజేస్తుంది. జిల్లా కలెక్టర్లకు విడుదల చేసిన రూ.2 కోట్ల నిధుల ఆధారంగా ఆయా జాల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నిధులు అందజేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందజేసిన రూ.10 వేల ప్రత్యేక అడ్వాన్సును తిరిగి 6నెలల వ్యవధిలో ప్రభుత్వానికి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. స్పెషల్ అడ్వాన్స్‌తీసుకున్న మరుసటి నెల నుండి తిరిగి చెల్లించాలి. ప్రభుత్వం నుండి తీసుకుంటున్న అడ్వాన్స్‌కు ఎలాంటి సెక్యూరిటీ, లేదా అగ్రిమెంట్లు లేవు. అడ్వాన్స్ తీసుకుంటున్న వ్యక్తి ఇచ్చే డిక్లరేషన్ ఆధాయరంగా రూ.10 వేలు తీసుకోవచ్చు. అయితే ఎస్సీ,ఎస్టీ వారికి ప్రత్యేకంగా రిజర్వేషన్ అమలులో ఉంటుంది. అడ్వాన్స్ మంజూరు చేసే అధికారులను ఆయా జిల్లాకలెక్టర్లకు కట్టబెట్టారు. జిల్లాపరిధిలో నుండి వచ్చిన దరఖాస్తులను, వ్యక్తిగత హామీ (సెల్ఫ్ డిక్లరేషన్) పరిశీలించిన తరువాత అడ్వాన్స్ మంజూరు చేస్తారు. వీటిని ఆయా మండలాలకు సంబంధించిన వీఆర్‌ఓలు, తహశీల్దారుల దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపిస్తారు. అర్హులైన వారికి నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి నిధులు మళ్లిస్తారు. లబ్ధిదారుల నుండి తిరిగి వాయిదాల పద్ధతిలో వీఆర్‌ఓలు అడ్వాన్స్ సొమ్మును వసూలు చేయాల్సి ఉంటుంది. మండల తహసిల్దార్లు నిర్దేశించిన విధంగా విఆర్‌ఓలు ప్రత్యేక రిజిస్టర్లలో వివరాలు పొందుపరచాలి. చంద్రన్న ప్రత్యేక అడ్వాన్స్ పథకం ద్వానా రూ.10 వేలు పొందేవారు, వారి పూర్తి పేరు, వివరాలు, బిసీ,ఎస్సీ,ఎస్టీ, తెల్లరేషన్‌కార్డు నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్, అడ్వాన్స్‌గా తీసుకునే సొమ్ము వివరాలు, తీసుకున్న అడ్వాన్స్‌ను తిరిగి 6 నెలల్లో చెల్లిస్తానన్న హామీతో కటుంబయజమాని దరఖాస్తు చేసుకోవాలి. అదే దరఖాస్తులో ప్రభుత్వం నుండి పొందిన రూ.10 వేలు 6 నెలలలోగా తిరిగి చెల్లిస్తానని డిక్లరేషన్‌పై తహసిల్దార్, జిల్లా కలెక్టర్‌లు పరిశీలించిన తరువాత వారికి రూ.10 వేలు ప్రత్యేక అడ్వాన్స్ రూపంలో లబ్ధిదారునిబ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తారు.

## వెంకయ్యా.. ముందు మీ కుటుంబ సభ్యుల అకౌంట్లు బయటపెట్టండి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ**

**శ్రీకాకుళం :** కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు కడుపు నిండిపోతే ప్రజలందరికీ ఆకలి తీరినట్టేనా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. శ్రీకాకుళం ఎన్జీవో హోంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రూ.500లు,రూ.1000లు రద్దు చేయడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవని గ్లోబల్ ప్రచారం చేస్తున్న వెంకయ్య నాయుడుకు మాణిక్యవర ప్రసాద్ వడ్డిస్తున్న ఆహార పదార్థాలను చూస్తే అర్థమవుతోందని ఆయన అన్నారు. లాకర్లలలోని పాతనోట్ల కట్టలను తీసి, కొత్తనోట్ల కట్టలతో వెంకయ్య నాయుడు కుబుంబ సభ్యులు నింపారని విమర్శించారు. బీజేపీ నాయకుడు గాలి జనార్ధనరెడ్డి తన కుమార్తె పెళ్లికి రూ. 500కోట్ల ఖర్చు చేశారని ఉదహరించారు. టీడీపీకి చెందిన ఒక శాసనసభ్యుడి ఇంట్లో పెళ్లికి కేవలం డెకరేషన్‌కే రూ.50 లక్షలు ఖర్చుచేశారని, ఈ విధంగా వందల కోట్ల రూపాయలు వారికి ఎలా వచ్చాయని, సామాన్యుడు రూ.2 వేలు కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని, ఇవేవీ వెంకయ్యనాయుడుకు కనిపించడం లేదా అని అన్నారు. ఏ సమస్యలు లేకపోతే ఐదుగురు సీనియర్ ముఖ్యమంత్రులతో సమన్వయ కమిటీ ఎందుకు వేసినట్లని ఆయన ప్రశ్నించారు. వెంకయ్యనాయుడికి చిత్తశుద్ధి ఉంటే తమ కుటుంబ సభ్యుల లాకర్లలో మార్పులపైన, సామాన్య ప్రజలు, చిన్న చిన్న వ్యాపారుల సమస్యలపైన చర్చకు రావాలన్నారు. విదేశాల్లో రూ.31 లక్షల కోట్లు నల్లధనం, నగదు, బంగారం, రియల్ ఎస్టేట్ రూపంలో మూలుగుతుందని, ఆ డబ్బులను తీసుకురాలేని నరేంద్ర మోడీ సామాన్య ప్రజలపై తమ ప్రతాపాన్ని చూపించారని ఆయన విమర్శించారు.

## నోట్ల రద్దుతో మహిళలకు ఇక్కట్లు

**రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని**



**రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) :** పెద్ద నోట్ల రద్దు కారణంగా మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీసం వంటలకు అవసరమైన రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకూమారి మండిపడ్డారు. రోజురోజుకు క్యూలైన్ పెరుగుతున్నదే గాని తగ్గడం లేదని, వృద్ధులు, మహిళలు చిన్నబిడ్డలతో క్యూలైన్లలో గంటల కొద్దీ నిలుచోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరులోని కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సెలవు దినాలలో కూడా బ్యాంకులను పనిచేయించడంలో కేంద్రం విఫలమైందని ధ్వజమెత్తారు. శని, అదివారాలలో వరుసగా వచ్చిన సెలవులు, బంద్ కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యాలనికి గురయ్యారన్నారు. ఫంక్షన్లు, పెళ్లిళ్ళు ఇలా అన్నీ వాయిదాలు పడిపోతున్నాయని, ఎవరి సంపదను వారు ఖర్చు పెట్టలేని పరిస్థితి దాపురించిందన్నారు. నగరాలలో పరిస్థితి ఇలా ఉంటే బ్యాంకులు అందుబాబులో లేని గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలన్నారు. పెద్దనోట్ల రద్దుతో అవినీతి తగ్గకపోగా మరింత పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త రూ. 500 నోట్లు తీసుకురావడంలో, సరిపడ్డ రూ.100 నోట్లను ముద్రించడంలో, బ్యాంకుల్లో సిబ్బందిని పెంచడంలో ఇలా అన్ని విషయాలలో కేంద్రం విఫలమైందన్నారు.

## కుమ్మరుల వృత్తిని దెబ్బతీయొద్దు

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు హెచ్చరిక**



**రాజధాని ప్రతినిధి,(మంగళగిరి) :** ఎన్నో ఏళ్లుగా ఆత్మకూరు చెరువులో మట్టిని తవ్వుకుని ఆ మట్టితో కుండలను తయారు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న కుమ్మరి చెరువుపై ప్రభుత్వం బడాబాబులకు కట్టబెట్టేందుకు జీవోని తెచ్చిందని తక్షణమే జీవోని ఉపసంహరించుకోవాలని లేకపోతే తీవ్ర ఆందోళన చేస్తామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముపాళ్ల నాగేశ్వరరావు హెచ్చరించారు. ఆయన మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో కుమ్మరులకు కేటాయించిన చెరువు వద్ద జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ చేతి వృత్తులను ప్రభుత్వం నాసనం చేసేందుకే పన్నాగం పన్నిందని చేతి వృత్తులను వినాసనం చేస్తుందని అందులో భాగంగానే కుమ్మర్ల చేతి వృత్తిని దెబ్బతీసేందుకు కుమ్మర్లు కుండలను తయారుచేసేందుకు ఉన్న ఈ మట్టి చెరువును బడా కాంకటాక్టర్లకు అప్పగించిందన్నారు. మంగళగిరి పట్టణంలో చల్లని నీటిని అందించేందుకు రకరకాల కుండలను తయారు చేస్తారని మట్టితోనే ఫ్రిజ్‌ను తయారు చేసిన ఘనత మంగళగిరిలో కుమ్మరులకు ఉందని ఆయన అన్నారు. పేదవాడి ఫ్రిజ్‌గా పిలువబడే కుండలకు కుమ్మర్ల జీవనాధారం అని అటువంటి జీవనాధారాన్ని దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోమని ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం అవుతామన్నారు.

## తాడికొండలో వరి కోతలు ప్రారంభం



**రాజధాని ప్రతినిధి ,(తుళ్ళూరు) :** మండల కేంద్రమైన తాడికొండలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది లాం, రావెల, తాడికొండ గ్రామాలలో 666 ఎకరాలలో రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. ఎకరాలకు రూ. 2100లను రైతులు కూలీలకు చెల్లిస్తున్నారు. మిషన్‌కోత అయితే ఎకరానికి రూ.1600 చెల్లిస్తున్నారు. రాజధానిలో పనులు లేకపోవడంతో తుళ్లూరు మండలం అనంతవరం, దుగ్గిరాల మండలం కొండూరుకు చెందిన కూలీలు ఆటోలలో వచ్చి కోతల పనులు ముగించుకుని వెళ్ళుతున్నారు.

# మంచు కురిసే వేళలో...



పొద్దుపొడవక ముందే పొలాల పని

మంచులో రైడింగ్

సచివాలయం రోడ్డులో ...

క్రికెట్ బాల్ కాదు...ఉదయిస్తున్న సూరీడు

కరకట్టపై సూర్యోదయం

కరకట్టపై తండ్రీకూతుళ్ల వాకింగ్

భవానీ ద్వీపం వద్ద నదిలో హాయిగా...

## త్రయంబకేశ్వరునికి రుద్రాభిషేకం

**కోనసీమ న్యూస్-జిన్.రావ్ :** కార్తీక మాసశివరాత్రిని పురస్కరించుకుని అమలాపురం రూరల్ బండారులంకలో భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వరస్వామి ఆలయంలో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ పురోహితుడు గుమ్మిడి సద్గురు సత్యనారాయణ ఆధ్వర్యంలో భువనేశ్వరీ మాతకు సామూహిక కుంకుమ పూజలు, స్వామివారికి లక్ష బిల్వార్చన జరిగాయి. సాయంత్రం ఆలయంలో అఖండ దీపారాధన జరిగింది. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త పివి.కన్నా, చింతా శంకరమూర్తి, కొండా వీరసూర్యనారాయణ, గోళ్ల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## నగర పంచాయితీ అభివృద్ధికి కృషిచేయాలి

**చైర్‌పర్సన్ శాంతకుమారి**



**కోనసీమ న్యూస్-జిన్.రావ్ :** ముమ్మిడివరం నగర పంచాయితీ సమావేశం చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశపు హాలులో 28వ తేది సోమవారం జరిగింది. సమావేశంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు తమ వార్డు సమస్యలపై కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా సమస్యలను పరిష్కరిస్తానని చైర్‌పర్సన్ సభ్యులకు హామీనిచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంలో పనిచేసి నగర పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. వివిధ సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమిషనర్ పి.రవివర్మ అన్నారు. కౌన్సిలర్ కుడుపూడి శ్రీనివాసరావు గృహ నిర్మాణాలు చేపట్టిన వారికే గృహనిర్మాణ పథకంలో రుణాల మంజూరకు అర్హత కల్పించాలని కోరారు. ఇప్పటికే నిర్మాణం చేపట్టిన వాటికి ఇంటి రుణాలు వర్తించవని అధికారులు తెలిపారు. నగర పంచాయితీ ఏర్పాటుకు ముందు ఉన్న లేఅవుట్లలో, సొంతభూముల్లో ఇళ్ళు నిర్మించుకునే వారికి వర్తిస్తాయని తెలిపారు. 18వ వార్డులో సమస్యలపై ఆ వార్డు కౌన్సిలర్ వేటుకూరి బోసురాజు కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. తాను గత 30 సమావేశాల నుండి తమ వార్డు సమస్యలను విన్నవిస్తున్న పట్టించుకోవడంలేదన్నారు. ఈ సమావేశంలో నగర పంచాయితీ సిబ్బంది జీతభత్యాలు, పలు పనులకు సంబంధించి 1వ పద్దు నుండి రూ.10లక్షల 42వేల 533, రెండవ పద్దు నుండి రూ.6లక్షల 99వేల 899 బిల్లులను సమావేశం ఆమోదించింది. ఏజెండా లోని అంశాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. సమావేశంలో నగర పంచాయితీ వైస్‌చైర్‌పర్సన్ దివి మహాలక్ష్మి, వైసిపికి చెందిన ప్రతిపక్షనేత జనిపెల్ల రమేష్‌బాబు, టిడిపి, వైసిపి, స్వతంత్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## డిశంబర్ 3-31 వరకు ప్రపంచ వికలాంగుల దినోత్సవాలు

**ఎన్.సురేష్**



**కోనసీమ న్యూస్-జిన్.రావ్ :** ప్రపంచ వికలాంగుల దినోత్సవాలు పురస్కరించుకుని డిశంబర్ 3 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగ్ మహాసంఘటన్ అధికార ప్రతినిధి ఎన్.సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ వికలాంగ్ మహాసంఘటన్ అధ్యక్షుడు నందూరి రమేష్ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో డిశంబర్ 4న అమలాపురం, 5న కొత్తపేట, 6న కాకినాడ, 9న రాజమహేంద్రవరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా డిశంబర్ 9న క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని, క్రీడాపోటీల్లో పాల్గొనువారు ముందుగా పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. ఆసక్తి గలవారు సెల్ నంబర్ : 9885864940, 9949475686, 9849640432 లను సంప్రదించాలని కోరారు. పశ్చిమ గోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెంలో 10వ తేదిన, ఏలూరు 11న, కృష్ణాజిల్లా విజయవాడలో 13, గుంటూరు జిల్లా గుంటూరులో 14, అమరావతిలో 16, కడప జిల్లా కడపలో 17, నిజామాబాద్ జిల్లా నిజామాబాద్‌లో 18, విశాఖపట్నం జిల్లా విశాఖపట్నంలో 20, విజయనగరంలో 22, శ్రీకాకుళంలో 23, కర్నూలులో 25, అనకాపల్లిలో 27, తెలంగాణా రాష్ట్రంలోని సికింద్రాబాద్‌లో 28, హైదరాబాద్‌లో 29, వరంగల్‌లో 30, 31తేదిల్లో ఆయా ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సంక్షేమ, అభివృద్ధి పథకాలను అవగాహన చేసుకోవాలి

**ఎమ్మెల్యే అయితాబత్తుల**

**కోనసీమ న్యూస్-జిన్.రావ్ :** అమలాపురం పట్టణ పరిధిలోని వార్డుల్లో టిడిపి జనచైతన్య యాత్రలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొని ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అవగాహన చేసుకోవాలన్నారు. పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషిని వివరించారు. వార్డుల్లో తెలుగుదేశం పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ చిక్కాల వినాయకరావు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మెట్ల రమణబాబు, పట్టణ టిడిపి అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, టిడిపి నాయకులు బత్తుల సాయి, జంగా అబ్బాయివెంకన్న, బొర్రా వెంకటేశ్వరరావు, నల్లా మల్లిబాబు, గంపల ప్రసాద్, అనుపోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో అభివృద్ధికి దాతల సహకారం : ఎమ్మెల్యే దాట్ల



**కోనసీమ న్యూస్-జిన్.రావ్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం కల్పించే మౌళిక సదుపాయాల కల్పనకు దాతల సహకారం అవసరమని, దాతలు సహకారమందిస్తే పూర్తిస్థాయిలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కె.కేశవప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుచ్చిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిల్లో కొంతవరకు సౌకర్యాలు కల్పించామన్నారు. దాతలు ముందుకు వస్తే మరిన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అభివృద్ధి కమిటీ సభ్యురాలు బొక్కా రుక్మిణి రూ.15వేల విలువచేసే 60 దుప్పట్లను ఆసుపత్రికి అందజేయగా వాటిని ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ తాడి జానకీరామ్, ఏఎంసి చైర్మన్ గొలకోటి దొరబాబు, టిడిపి నాయకులు చెల్లి అశోక్, మట్టా రాంబాబు, గొల్లపల్లి గోపి, చిక్కాల అంజి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మహాపరినిర్వాణ్ దివస్‌కు 11 ప్రత్యేకరైళ్లు

**ముంబై :** డిసెంబరు ఆరో తేదీన బాబా సాహెబ్ అంబేద్కర్ మహాపరినిర్వాణ్ దివస్ జరుగుతుంది. దీనికి పెద్దసంఖ్యలో ప్రజలు హాజరవుతారని భావిస్తున్న రైల్వే... రిజర్వేషన్ లేని 11 ప్రత్యేక రైళ్ల నడపాలని భావిస్తుంది. నాగపూరు-ముంబై మధ్య మూడు ప్రత్యేకరైళ్లు, ఛత్రపతి శివాజీ టెర్మినస్/దాదర్ నుంచి సేవాగ్రామ్/అజ్నీ/నాగపూరుకు ఆరు రైళ్లు, సోలాపూర్-సీఎస్‌టీ మధ్య రెండు రైళ్లు నడపనున్నట్టు సెంట్రల్ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబరు 4న నాగపూరులో రాత్రి 11.55 గంటలకు బయలుదేరిన ఓ రైలు మరుసటి రోజు మధాహ్నం 2.35 గంటలకు సీఎస్‌టీకి చేరుతుంది. డిసెంబరు 5న ఉదయం 7.50 గంటలకు బయలుదేరిన మరో రైలు మరుసటి రోజు అర్థరాత్రి 12.10 గంటలకు సీఎస్‌టీ చేరుతుంది. ఆ రెండు రోజుల పాటు 11 రైళ్లను నడపనున్నట్టు ఆ ప్రకటన వెల్లడించింది. ఈ రైళ్లలో 12 జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు ఉంటాయని చెప్పింది.

## మత్స్యకారులు ఐక్యమత్యంగా ఉండాలి

**ఎంపి పండుల**

**కోనసీమ న్యూస్-జిన్.రావ్ :** ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం బ్రహ్మ సమేధ్యంలో అగ్నికుల క్షత్రియుల వన సమారాధన జరిగింది. ఈ సమారాధనలో జడ్పిటిసి సభ్యుడు నాగిడి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమలాపురం పండుల రవీంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడుతూ సముద్ర జలాలపై సర్వహక్కులు మత్స్యకారులవేనని, చమురు సంస్థలు సముద్ర జలాల్లో చేపడుతున్న కార్యకలాపాలతో మత్స్యకారులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. మత్స్యకార హక్కులకు భంగం కలిగిస్తు చమురు నిక్షేపాలను తరలించుకుపోతున్నారని చమురు సంస్థలు అగ్నికుల క్షత్రియులపై సముద్రపు దొంగలుగా కేసులు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. చమురు సంస్థలు వ్యవహరిస్తున్న తీరు మునిగే నక్కపై తాడిపండు పడ్డట్టుగా ఉందని చమత్కరించారు. మత్స్యకారులు ఐకమత్యంగా లేకుంటే లబ్ధిపొందేది పరిశ్రమలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిచైర్మన్ నామన రాంబాబు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, మాజీ ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్, చెల్లి వివేకానందం, ఎంపిపి ఆకాశం సత్యనారాయణమూర్తి, డిసిసిబి డైరక్టర్ సానబోయిన మల్లికార్జునరావు, చెల్లి అశోక్, లంకే భీమరాజు, దండుప్రోలు సత్యం, బొమ్మిడి సూరిబాబు, పాలెపు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామల్లేశ్వరునికి నాగాభరణం బహూకరణ



**కోనసీమ న్యూస్-జిన్.రావ్ :** అమలాపురం రూరల్ రెడ్డిపల్లి దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసశివరాత్రిని పురస్కరించుకుని విశేష పూజలు జరిగాయి. రూ.1.36లక్షల విలువచేసే 3.680 కేజీల వెండితో తయారుచేసిన పరమశివుడిని జటాఝూటాన్ని (నాగాభరణం)ను భక్తులు ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగాభరణాన్ని అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మృత్యుంజయ హోమం చేశారు. రాజపత్రి ప్రభాకరరావు, వేదపండితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆక్వా డీలర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం



**కోనసీమ న్యూస్-జిన్.రావ్ :** కోనసీమ ఆక్వా డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా అల్లూరి రమేష్‌రాజు, ఉపాధ్యక్షులుగా బండిగుప్తాపు పాండురంగ, గుబ్బల రాజా, డివి.సత్యనారాయణ, ర్యాలి బుజ్జి, కార్యదర్శిగా ఎం.రామరాజు, కోశాధికారిగా రవి, ప్రధాన కార్యదర్శులుగా పివి.దుర్గరాజు, ఏబిఆర్.వర్మ, కెఆర్‌ఎం.మధు, సభ్యులుగా సయ్యపురాజు సత్యనారాయణరాజు, ఆర్.గోపాలకృష్ణంరాజు, నిమ్మకాయల వెంకటరమణ, ఎంవిఆర్‌ఎస్.సుబ్బరాజు, ఎంవివిఎస్.సుబ్బరాజు, విశ్వనాథరాజు, ఎంఎస్ఎన్.రాజులు ఎన్నికైయ్యారు.

## జాతీయ మహిళా పార్లమెంట్ సదస్సుకు మహ్మద్ యూనస్!

**రాజధాని ప్రతినిధి,అమరావతి :** విజయవాడలో ఫిబ్రవరిలో జరగనున్న జాతీయ మహిళా పార్లమెంట్ సదస్సుకు బంగ్లాదేశ్‌కు చెందిన నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ హాజరవనున్నారు. బంగ్లాదేశ్ వెళ్లిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆయనకు మంగళవారం ఆహ్వానపత్రం అందించారు. సదస్సుకు హాజరవుతానని మహ్మద్ యూనస్ సభాపతికి తెలిపారు. సనవరిలో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో జరిగే ఒక కార్యక్రమానికీ తాను హాజరు అవుతున్నట్లు వెల్లడించారు.

# కార్తీకంలో... వన సమారాధనలు

**కోనసీమ న్యూస్-జిన్.రావ్ :** కార్తీకమాసంలో కోనసీమ వ్యాప్తంగా పలుచోట్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు అన్న సమారాధన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల్లో వివిధశాఖలు, వివిధ ఉద్యోగసంఘాల నాయకులు, వర్తకసంఘాలు, కులాలవారు వన సమారాధనల పేరిట అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి చిక్కం సత్తిరాజు మెమోరియల్ జూనియర్ కళాశాల, మోటూరి సుబ్రహ్మణ్యం-సీతాయమ్మ డిగ్రీ కళాశాల ఆవరణలో మోటూరి వంశీయుల ఆధ్వర్యంలో వన సమారాధన జరిగింది. విద్యా దాత మోటూరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆత్మీక కలయికలు, వనసమారాధనలు సమైక్యతను, స్నేహశీలతను ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటూరి సాయి, మోటూరి కృష్ణ, మాజీసర్పంచ్ మోటూరి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. భట్టుపాలంలో కాపుయువత ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆకేటి అనంతలక్ష్మి, ఎంపిపి శిరంగు రాజా, జడ్పిటిసి దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, సొసైటి అధ్యక్షులు శిరంగు సత్తిరాజు, ఆకుల వెంకటరెడ్డినాయుడు, కోలపల్లి భగవాన్ తదితరులు పాల్గొన్నారు. కొత్తపేటలో వానపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు బండారు సత్తిరాజు ఏర్పాటుచేసిన వన సమారాధనలో కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ కార్తీక వనసమారాధనలు ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ఆత్రేయపురం పులిదిండిలో కనుమూరి శ్రీనివాసరాజు నిర్వహించిన వన సమారాధనలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోట చెల్లయ్య, జడ్పిటిసి మద్దూరి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాట్రేనికోన మండలం కాట్రేనికోనలో వెంకమ్మచెరువు సమీపంలో గ్రంథి నాగేశ్వరరావు తోటలో ఉసిరి చెట్టు వద్ద ఆర్యవైశ్య కార్తీక వనసమారాధన నిర్వహించారు. అనంతరం బంధువు, మిత్ర, అతిథులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముమ్మిడివరం మండలం గాడిలంకలో శ్రీరాజ్యలక్ష్మి(ఆదిలక్ష్మి) అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరిగిన వనసమారాధనలో ఆలయ కమిటీ చైర్మన్ గిరిగి ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి పెద్దిరెడ్డి మునీంద్రరావు, సొసైటి అధ్యక్షుడు మహాదశ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు. కాట్రేనికోన మండలం పల్లంకుర్రు శివాలయం సమీపంలో కృష్ణదేవరాయ కాపుసంఘం ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధన వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు మహిళలు, చిన్నారులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకాశం సత్యనారాయణమూర్తి, ఏడిద చక్రపాణిరావు, ఏడిద సుబ్బారావు, గొలకోటి దొరబాబు, రంబాల బోసు, గణేశుల బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కొనుగోళ్లు ఢమాల్

**ముంబై :** పెళ్లిళ్ల సీజన్ వచ్చిందంటే చాలు బంగారు దుకాణాలు కొనుగోలు దారులతో కళకళలాడిపోతాయి. కాని పెద్ద నోట్ల రద్దు పుణ్యమా అని పెళ్లిళ్ల సీజన్ అయినా అవి వెలవెలబోతున్నాయి. కొనుగోలుదారులు ఎక్కువ మంది లేక వ్యాపారాలు డీలాపడిపోతున్నాయని బంగారు వర్తకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముంబయిలోనే బంగారం క్రయ విక్రయాలు జరిపే అతిపెద్ద మార్కెట్ జవేరి బజార్, పెద్ద షోరూములు, చిన్న చిన్న దుకాణాదారులు ఇప్పుడు కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతి నెలా ముంబయిలో మే, జూన్ వరకు సగటున 15 వేల పెళ్లిళ్లు జరుగుతూ ఉంటాయి. ఆ సమయంలో బంగారం వ్యాపారులకు పండగే. కానీ ఇప్పుడు 90 శాతం కొనుగోళ్లు పడిపోయాయని దుకాణాదారులు వెల్లడించారు. 'పెద్ద నోట్లు రద్దు చేయకముందు అభరణాల కోసం ఆర్డర్లు వచ్చాయి. కానీ ఇప్పుడు డెలివరీ చేస్తామంటే బిల్లులు చెల్లించేందుకు నగదు లేదని వినియోగదారులు తిరస్కరిస్తున్నారు. అని ముంబయిలోని ప్రమిలా జ్యూయలరీ యజమాని ఎస్.కె.వెల్లీ చెబుతున్నారు. కొంతమంది కస్టమర్లు ఆభరణాలు కొనుగోలు చెల్లింపులు వాయిదా పద్దతిలో చేస్తామని వాయిదా పద్దతిలో చేస్తామని అడుగుతున్నారని......అయితే వాటిని తాము తిరస్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎందుకంటే పై స్థాయిలో ముందే చెల్లింపులు చేసి బంగారం తీసుకురావాల్సి ఉండటం



వల్ల అలా వాయుదాల పద్దతికి అంగీకరించేమని అంటున్నారు. మరికొంత మంది ఆదాయపు పన్ను శాఖ నుంచి భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని చెక్కుల స్వీకరణ/ఆన్‌లైన్ చెల్లింపులను నిరాకరిస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారానికి డిమాండ్ పెరగాల్సింది పోయి 90 శాతం వ్యాపారం తగ్గిపోయిందని ముంబై జ్యూయలరీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సురీందర్‌కుమార్ జైన్ పేర్కొన్నారు.


## దేశభక్తి వస్తుందా? : ఓవైసీ



**న్యూఢిల్లీ :** సినిమా ప్రదర్శనకు ముందు జాతీయ గీతం తప్పకుండా ప్రదర్శించాలన్న సుప్రీం కోర్టు తీరుపై మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. దీనివల్ల దేశభక్తి పెరుగుతుందా? అని ప్రశ్నించారు. జాతీయ గౌరవానికి భంగం కలగకుండా నిరోధించే చట్టాన్ని 1971లో అమలు చేశారనీ, కేంద్ర హోంమంత్రిత్వశాఖ జాతీయగీతానికి సంబంధించి ఒక సూచన చేసిందనీ అని ఓవైసీ చెబుతూ, జాతీయ గీతం ఆలసించే సమయంలో పౌరులు లేచి నిల్చోవాలని ఎక్కడాలేదనీ, తక్షణమే ఆ చట్టాన్ని సదరించి, సలహా కమిటీ పున:సమీక్ష చేయాలని ఓవైసీ ప్రభుత్వానికి సూచించారు. ఈ చట్టం రాజ్యాంగాన్నీ, జాతీయ గీతం, జెండా, మ్యాప్‌లను కించపరిచేటట్టూ ఉందని వ్యాఖ్యానించారు. 'సరే.. సుప్రీం కోర్టు తీర్పు శిరోధార్యమే. కానీ జాతీయ గీతం ఆలపించేటప్పుడు పౌరులు కనీసం లేచి నిల్చోవాలి కదా? ఈ తీర్పు వల్లదేశభక్తి, జాతీయత పెరుగుతుందా? అని ప్రశ్నంచారు.

## ఎంపీలంతా క్యూలో నిలబడాలి

**పవన్‌కళ్యాణ్**



**హైదరాబాద్ :** పెద్ద నోట్ల రద్దుతో ఇబ్బందులుపడుతున్న ప్రజల కష్టాలకు కేంద్రంలోని ఎంపీలంతా సంఘీభావం తెలపడానికి బ్యాంకుల దగ్గర క్యూలో నిలబడితే బాగుంటుందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ బిజెపి ఎంపీలు, తెలంగాణ ఎంపీలు కూడా ఎటిఎంలు, తెలంగాణ ఎంపీలు కూడా ఎటిఎంలు, బ్యాంకుల దగ్గర నిలబడి తమ వంతు మద్దతు ప్రకటిస్తే ప్రజలకి కాస్త ధైర్యంగా ఉంటుందని పవన్ శనివారం ట్విట్టర్ ద్వారా తెలిపారు. కర్నూలు జిల్లా నంది కొట్కూరులోని ఎస్‌బిఐలో తన డబ్బులు తాను తీసుకోవడానికి మూడు రోజులుగా ప్రయత్నించి కుదరక బ్యాంకులోనే మరణించిన బాలరాజు కుటుంబానికి పవన్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**విప్లవ నేతకు సెల్యూట్**

క్యూబా విప్లవయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు ఫెడెల్ కాస్ట్రో మృతిపట్ల పవన్ దాగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహానేత కాస్ట్రో నేడు ఈ ప్రపంచాన్ని వదిలి వెళ్లారని, ఆయన మరణం తీరని లోటని ట్విట్టర్ ద్వారా పవన్ సంతాపం ప్రకటించారు. ప్రజల్లో స్ఫూర్తిని నింపిన నాయకుడికి జనసేన సెల్యూట్ చేస్తోందన్నారు. కాస్ట్రో ప్రవేశపెట్టిన అనేక కార్యక్రమాల్లో భాగంగా క్యూబన్ల ప్రజారోగ్యం కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. తాము అమితంగా ఆరాధించే చెగువేరాతో ఫిడేల్ కలిసి సాగించిన పోరాటాన్ని మననం చేసుకుంటున్నామని తెలిపారు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని పవన్ ట్విట్ చేశారు.

## శ్రీవేంకటేశుని దేవస్థానం పాలకవర్గం సమావేశం

**కోనసీమ న్యూస్-జిఎన్.రావ్ :** అమలాపురం పట్టణం మహిపాల వీధిలో వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు పాలకమండలి తీర్మానించింది. దేవస్థానం చైర్మన్ కర్రి రామస్వామి(దత్తుడు) అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్నదానం సత్రం షెడ్డు, ప్రహరీ నిర్మాణం, బేడా మండపంలను అభివృద్ధి చేయడంతో పాటు ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తీర్మానించారు. జమ ఖర్చులను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు బసవా సింహాద్రి, ఆచంట మూలస్వామి, తిక్కిరెడ్డి సురేష్‌కుమార్, పెద్దింటి వెంకటసత్యనారాయణాచార్యులు, పేరూరి విజయలక్ష్మి, తోట విశ్వేశ్వరరావు, ఈవో విఎస్ఎన్.మూర్తి, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధి ఉంటే మీ ఆస్తులు జాతీయం : బేతాళ శరత్



**హనుమాన్‌జంక్షన్ రాజధానివార్తలు దేవసహాయం :** బిజేపి నేత వెంకయ్యనాయుడు వర్గీకరణను పార్లమెంట్‌లో బిల్లు పెడతాం,మాపార్టీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నది అనడం సిగ్గుచేటని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సరోజ్‌శరత్‌బాబు తెలిపారు.మీరు ఇలాగే మాట్లాడితే మాలలు ఏకమై ఈ రాష్ట్రంలో మాలల సత్తాచాటి మీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని హెచ్చరించారు.మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా మీ ఆస్తులను జాతీయం చేయండి. అంతేకాని కులాల మధ్య చిచ్చు పెట్టి మీ రాజకీయ భవిష్యత్ కొరకు ఇలాంటి మాటలు దయచేసి మాట్లాడడవద్దు,దళిత,గిరిజనుల మీద,మీకు మీ ప్రభుత్వాలకు నిజమైన ప్రేమ ఉంటే ప్రతి పేద కుటుంబానికి 3 ఎకరముల వ్యవసాయ సాగుభూమి ఇవ్వండి పక్కా గృహాలు నిర్మించండి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించి అప్పుడు మాట్లాడండి వెంకయ్యనాయుడు మా ఓట్లతో మీరు గద్దెనెక్కి మాకు మీరు వెన్నుపోటు పొడిస్తే సహించేది లేదు.సుప్రీం కోర్టు తీర్పును దయచేసి గమనించండి. ఇలాగే మీరు మాట్లాడితే రాష్ట్రంలో అన్ని బిజేపి కార్యాలయాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## తెలుగుదేశం నేతలకు అపూర్వ స్వాగత, సత్కారాలు!



**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** కలిసిపూడి గ్రామంలో జరిగిన జన చైత్య యాత్రల్లో పాల్గొన్న పార్టీ రాష్ట్ర పరిశీలకులు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజులకు ఘన స్వాగతం లభించింది. అందరినీ అశ్చర్యపర్చే విధంగా, కన్నుల పండుగగా, ఇతర ర్యాలీలను తలతన్నే విధంగా పండుగ వాతావరణంలో, వినూత్న రీతిలో ర్యాలీ ఆకర్షణీయంగా జరిగింది. రాచరీవిగా ఉట్టిపడే విధంగా ఏర్పాట్లు చేసారు. గ్రామ సర్పంచ్ మంతెన రామసీత, తెలుగుదేశం నాయకులు మంతెన చంటిరాజు, కేశబోయినసత్యనారాయణ(తాత). అంగర రామారావుల ఆద్వర్యంలో తమ అభిమాన నేతలపై అడుగడుగునా పూల వర్షం కురిపించారు. బాణా సంచా కాల్పులతో దద్దరిల్లేలా ఏర్పాటు చేసారు. పాదయాత్రలో గ్రామంతటా కార్పెట్స్ పరిచి సాదరంగా ఆహ్వానం పలికారు. గ్రామంలో స్వయంభువుగా వెలిసిన శివ లింగాన్ని నేతలు దర్శించుకుని పాభిషేకం జరిపి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేతలను పుష్ప కిరీటాలు అలంకరించి, దుశ్శాలువలు కప్పి గ్రామాభివృద్ధికి పూర్తి తోడ్పాటు నిచ్చిన ప్రజాప్రతినిధులకు వందలాది మంది గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలను చాటుకున్నారు. యాత్రలో భాగంగా ఉండి ప్రధాన పంటకాలువలో హంస మాదిరిగా పడవను రకరకాల పూల దండలతో అందంగా అలకరించి దారిలో తమ ప్రియతమ నేతలను ఊరేగించి తమ విశ్వాసాలను వెల్లడించారు. ఈ వాహనాన్ని అధిరోమించిన నేతలు ప్రజలకు, అభివాదాలను తెలుపుతూ నాయకులకు, కార్యకర్తలకు విక్టరీ సంకేతాలను చూపుతూ ఉత్సాహపరిచారు. ఈ వాహనంలో ఎంపిపి దలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక తలసి, సమాఖ్య అధ్యక్షురాలు వేగేశ్న అనంతలక్ష్మి, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు వత్సవాయి సుజాత, సర్పంచ్ మంతెన రామలక్ష్మి, చంటిరాజులు పాల్గొన్నారు.


## కలిసిపూడిని అభివృద్ధితో అందలమెక్కించాను!

**ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు**

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** కలిసిపూడి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచానని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. కలిసిపూడి గ్రామంలో జన చైతన్య యాత్ర ఘనంగా జరిగింది. గ్రామ సెంటరులో పార్టీ అధ్యక్షులు కేశబోయిన వెంకట సత్యనారాయణ(తాత) పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం జరిగిన సభకు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ సర్పంచ్ రామసీత, చంటిరాజులు గ్రామాన్ని అన్ని విధాలా తీర్చిదిద్దే సంకల్పంతో కష్టపడి పనిచేస్తున్నారని ప్రసంశించారు. పూల నర్సరీల ద్వారా అన్ని గ్రామాలకు మొక్కలను అందించడంతో అంకితభావంగా సహకరించారని అన్నారు. కాలువ పొడవునా అందమైన మొక్కలను నాటి వాటిని సంరక్షించి జాతీయ రహదారికే వన్నె తెచ్చారన్నారు. వీరి శ్రద్ధాసక్తులను దృష్టిలో ఉంచకుని గ్రామంలో రూ50లక్షల గ్రాంటుతో సీసీ రోడ్లు నర్మిచినట్లు చెప్పారు. మిగిలిన రోడ్లకు మరో రూ40లక్షల అవసరమంటూ వాటిని గ్రాంటు చేస్తానని భరోసా ఇచ్చారు. ఎస్సీ సబ్ ప్లానులో రూ50లక్షలతో సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపానన్నారు.గ్రామంలో దాహార్తిని తీర్చేందుకు ఆర్వో ప్లాంటుకు ఈ కుటుంబం ఆర్థిక సాయమందించారని అన్నారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ మంచి విజన్ ఉన్న నేత ఉండి ఎమ్మెల్యే శివ నేతృత్వంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. జన హృదయాలను ఎమ్మెల్యే గెలుచుకున్నారని కొనియాడారు. చిన్న గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూస్తుంటే హీదయం ఉప్పొంగుతుందన్నారు. సర్పంచ్ రామసీత, నాయకులు చంటిరాజు, మంతెన రమాదేవి, తాత తదితరులు మాట్లాడుతూ తమ హయాంలో మంచి, యువ ఎమ్మెల్యే దొరకడం తమ అదృష్టమన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి, ప్రజా ప్రయోజనాల కోసం కష్టించి పనిచేస్తామన్నారు.ఈయాత్ర సందర్భంగా పలు సీసీరోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఈకార్యక్రమాల్లో తెలుగుదేశం నాయకులు జుత్తిగ శ్రీనివాస్, కొత్తపల్లి గోపాలకృష్ణరాజు, మోపిదేవి నాగశ్రీనివాస్, కరిమెరక శ్రీనివాస్, కునుకు శ్రీనివాస్, అంగర రామారావు, వీరమల్లు వెంకన్న, ఉంగరాల నాగేశ్వరరావు, యిర్రింకి బుజ్జి, కాగిత బుజ్జి, సాయిరాజు, కందుల అప్పలరాజు, కందుల బలరామ్, ముదునూరి కృష్ణరాజు, ప్రాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చరిత్రలో చెరిగిపోని చీకటి దినం

(డిసెంబర్ 6,1992 బాబ్రీమసీదు విధ్వంసం సందర్భంగా)



రాముడు జన్మించిన భూమిలో 16 వ శతాబ్ధంలో బాబ్రీ మసీదును నిర్మించారంటూ హిందూ కరసేవకులు ఉత్తర ప్రదేశ్‌లోని బాబ్రీ మసీదును 1992 డిసెంబరు 6న ధ్వంసం చేశారు. ఈ ఘటనతో దేశంలో హింస పెల్లుబికి అల్లర్లు జరిగాయి. దీంతో సుమారు 2000 వేల మంది తమ ప్రాణాలను కోల్పోయారు. విష్ణుమూర్తి అవతారమైన రాముడు అయోధ్యలో జన్మించాడనీ, అయోధ్యలో రామాలయం ఉందని హిందువులు నమ్ముతున్నారు. దీంతో హిందువులకు అయోధ్య పుణ్యస్థలంగా మారింది. 1525 ముస్లిం రాజు బాబర్ ఫర్గాన నుంచి వచ్చి చిత్తరంగ్ హిందూ రాజు రానా సంగ్రామ్ సింగ్‌ను ఓడించాడని చరిత్రకారులు చెబుతారు. అతని జనరల్ మీర్ బంకీ హిందువుల పవిత్ర స్థలంలో బాబర్ చక్రవర్తి పేరుతో బాబ్రీ మసీదును నిర్మించాడు. అయితే గత నాలుగు వందల ఏళుగా హిందువులు, ముస్లింలు అక్కడ ప్రార్థనలు జరుపుతున్నారు. 1859లో మొదటిసారిగా దీనిపై హిందూ, ముస్లింలకు మత ఘర్షణలు జరిగాయి. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం వారి ఇరు ప్రార్థనా స్థలాల మధ్య రెయిలింగ్‌ను ఏర్పాటు చేసి కోర్టు యథాతథ స్థితిని కొనసాగించింది. అదే కోర్టు ఉత్తర్వులు 1949 వరకు కొనసాగాయి.

కొందరు హిందూవాదులు మసీద్ ఆవరణలో రాముడి విగ్రహాన్ని ఉంచడంతో మళ్లీ గొడవలు తలెత్తాయి. దాంతో ప్రభుత్వం బాబ్రీ మసీదుకు తాళం పెట్టింది. 1980లో విశ్వ హిందూ పరిషత్ ఆ ప్రదేశంలో రామాలయం నిర్మించాలని బీజేపీతో కలసి తన వాదాన్ని బలంగా వినిపిస్తూ ర్యాలీని చేపట్టింది. 1986లో జిల్లా కోర్టు కూడా హిందువుల వాదానికి బలం చేకూర్చి గేటు తాళాలను తెరిపించింది. 1996 డిసెంబరు 6 ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు హిందూ ఉద్యమాన్ని చేపట్టాయి.

అదే సమయంలో దాదాపు 15,00,00 మంది కరసేవకులు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు,బీజేపీ అధినేతలు అద్వానీ, ఉమాభారతి, మురళిమనోహర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి హిందూ నినాదాలు చేస్తూ మసీదును చుట్టుముట్టారు. దీనికి ప్రతిగా పోలీసులు అష్ట దిగ్బంధం చేశారు. అయినా కొందరు యువకులు వారిని దాటుకుంటూ వెళ్లి బాబ్రీ మసీదును ధ్వంసం చేశారు. అలా భిన్నత్వంలో ఏకత్వం దెబ్బతింది. ఈ ఘటన దేశ చరిత్రలో ఎన్నిటికీ మాయని గాయం.

- హుస్సేన్

# కొబ్బరి కార్మికులు టిడిపి సభ్యత్వాలు స్వీకరించాలి

**రాష్ట్ర టిఎన్‌టియుసి నేత గళ్లా**



**కోనసీమ న్యూస్-జిఎన్.రావ్ :** కొబ్బరి కార్మికులంతా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు స్వీకరించాలని, కొత్తగా చేరేవారు ఓటరు గుర్తింపుకార్డు, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్‌తో పాటు రూ.100 సభ్యత్వ రుసుము చెల్లించి రశీదు పొందాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గళ్లా రాము తెలిపారు. అమలాపురం మండల కొబ్బరి ఒలుపు కార్మికసంఘ సమావేశం రూరల్ మండలం రంగాపురంలో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర నేత గళ్లా రాము మాట్లాడుతూ ఇప్పటికే టిడిపి సభ్యత్వం ఉన్నవారు రెన్యువల్ కోసం రూ.100 చెల్లించి రెన్యువల్ చేయించుకోవాలని కోరారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో కార్మికుల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 54లక్షల మంది సభ్యులను చేర్పించారని, ఇప్పటివరకు 1223 మంది ప్రమాదంలో మరణించిన కార్యకర్తలకు రూ.24కోట్లు పైగా పరిహారంగా లోకేష్ అందజేశారని తెలిపారు. 4వేల మంది కార్యకర్తల పిల్లల చదువులకు, పెళ్ళిళ్ల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారన్నారు. టిఎన్‌టియుసి అనుబంధ కార్మికులు తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా చేరి గుర్తింపుకార్డులు పొందాలని అన్నారు. సభ్యత్వం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కోటి మంది సభ్యత్వ లక్ష్య దిశగా లోకేష్ నిరంతర కృషి చేస్తున్నారని రాము అన్నారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షుడు యనమదల సత్యనారాయణ, కార్మిక నేతలు యలగన మహాలక్ష్మి, దూనబోయిన వెంకటేశ్వరరావు, ఎం.ఏసుబాబు, ఉందుర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని రాష్ట్రమే చంద్రబాబు లక్ష్యం : శివ

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** ఉండి ఎమ్మెల్యే శివ ప్రభుత్వ పథకాలనే కాకుండా సొంత ప్రణాళికతో చేబడుతున్న పనులు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. దాతల సాయంతో ఊరూరా ఆర్వో ప్లాంట్లు, ఇంటింటికీ మరుగుదొడ్డి, వ్యక్తిగతంగా ఆదాయం పొందేందుకు, ఆరోగ్యాలు కాపాడుకునేందుకు విత్తనాలు, మొక్కలు, ఔషధ మొక్కలు, నీడనిచ్చే మొక్కలను పంచడమే కాకుండా సరికొత్త యంత్రాలను ప్రవేశపెట్టి రోడ్ల పక్కన, డ్రైనేజీలను క్లీనింగు చేయడం, డంపింగ్ యార్డులను నెలకొల్పడం వంటి చర్యలతో రాష్ట్రానికే దిక్సూచిగా మారాలన్నారు. పారిశ్రామిక వేత్తల కుటుంబంలో పుట్టిన ఎమ్మెల్యే శివ జనంలో జనం కోసం శ్రమించడం ఆశ్చర్యంగా ఉందని అభినందించారు. కలిదిండి పార్కులో మీతో సమావేశం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కలిదిండి అజాతశత్రువుగా అభివర్ణించి నివళులర్పించారు. ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ వితభాషిగా, స్నేహశీలిగా అభివర్ణించారు. ఎంఎల్‌సి , ప్రభుత్వ విప్ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో అమలౌతున్న కార్యక్రమాల వల్లే ఆయనకు ఆదర్శ యువ ఎమ్మెల్యేగా ప్రతిష్టాత్మక అవార్డు వరించిందన్నారు. ఉండి ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ జన చైతన్య యాత్రలను అంకిత భావంతో విజయవంతం చేసిన తెలుగుదేశం కుటుంబ సభ్యుందరికీ అభినందనలు తెలిపారు. తొలుత మాజీ మంత్రి అబ్బారాజు విగ్రహానికి ఎంఎల్‌సిలు జనార్ధన్, అంగర, ఎమ్మెల్యే శివ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్లు మోటుపల్లి వర ప్రసాదు, కొత్తపల్లి గోపాలకృష్ణరాజు, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఎంఎల్‌సి, టీడిపి జాతీయ కార్యాలయ సమన్వయకర్త జనార్ధన్**

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా):** రాష్ట్ర విభజనతో అస్తవ్యస్తంగా ఉన్న అంధ్రప్రదేశ్‌లో అధికారం చేబట్టిన చంద్రబాబు తన నిరంతర శ్రమ, ఆలోచనలతో అభివృద్ధి, సంక్షేమాలను పరుగులు పెట్టించడమే కాకుండా పూరిళ్లు లేని విధంగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఎంఎల్‌సి, టీడిపి జాతీయ కార్యాలయ సమన్వయకర్త జనార్ధన్ అన్నారు. ఉండిలోని కలిదిండి పార్కులో జుత్తిగ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడారు. బాబు పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల పరిస్థితులను ఆకలింపు చేసుకుని, 43లక్షల మందికి ఫించన్లు అందిస్తూ వారి పాలిట పెద్దన్నగా మారారన్నారు. 95లో సిఎంగా ఉన్న చంద్రబాబు ఆదాయాలను ఇచ్చే చెట్లు నాటితే అవి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేక ఫలాలను ఇచ్చాయని ఆతోటలోని కాయలను కాంగ్రెస్ వాళ్లు స్వంతం కోసం కోసుకుని పోయి లక్షల కోట్లు గడించారని ఆరోపించారు. సామాన్యుల ఇళ్ల ముందు సీసీ రోడ్లను మనం చేస్తామా, లేదా అని ఆయన ప్రశ్నించారు. మాజీ సిఎం కుమారుడు జగన్ 40 ఎకరాల్లో ఇళ్లు నిర్మించుకున్నారని ఆయన ఎద్దేవా చేసారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు, బలహీన వర్గాల నివాస ప్రాంతాల ముందు సీసీ రోడ్లు చేస్తున్నామా, లేదా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా అభివృద్ధి పరిచేందుకు బాబు ప్రణాళికాబద్ధమైన కృషి చేస్తున్నారని అన్నారు. అందరికీ విద్య, వైద్యం, సంక్షేమంతో బాటు వ్యక్తిత్వ వికాశానికి బాబు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితితో నిమిత్తం లేకుండా ఇచ్చిన రుణ హామీలను అమలు చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. 45ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని, 15ఏళ్లలో టిడిపి హయాంలో జరుగుతున్న అభివృద్ధితో ప్రతి ఒక్కరూ గుండెపై చేయి వేసుకుని ఆలోచించి టిడిపిని బలోపేతం చేయాలన్నారు.



ఉండిలో ఎంఎల్‌సి జనార్ధన్‌తదితరులు ఘనంగా సత్కరిస్తున్న దృశ్యం

# అందుకే ప్రజల ముందుకు ధైర్యంగా వెళ్లాం!

**ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు**

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అవకాశాలను మించి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినందున జనచౌతన్య యాత్రల్లో మేం జనం ముందుకు ధైర్యంగా వెళ్లగలిగాం, తదనుగుణంగానే ప్రజలు ఆదరించారని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. ఉండి ఏఎంసిలో ప్రజాప్రతినిధులు, పార్టీ గ్రామ కమిటీల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం జరిపి జనచైతన్య యాత్రలపై ఎమ్మెల్యే సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ రేషన్‌కారుటలు, పింఛన్లు, లిట్రిన్లు, సీసీరోడ్లు, రుణమాఫీ, వివిధ వర్గాలకు సబ్సిడీ రుణాల అందజేత, ఇంటింటికీ గ్యాస్ కనెక్షన్‌లు, పండగలకు చంద్రన్న కానుకలు వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సంతృప్తికరంగా చేసినందున యాత్ర సందర్భంలో జనం జేజేలు పలికారన్నారు. గతంలో అయితే ప్రజల అవపరాలను తీర్చలేనందున జనం నిలదీస్తారని భయపడేవారమన్నారు. దీనికి భిన్నంగా జనం వాడవాడలా, గ్రామగ్రామాన సాదరంగా ఆహ్వానం పలికారన్నారు. నేతలు తమ ప్రాంతాలకు వస్తున్నారనే ఆనందోత్సాహాల్లో జనం పూలవర్షం కురిపించారని, బాణాసంచాలతో ఆహ్వానించారని తెలిపారు. అయినా ఇంకా జనం సమస్యలను పరిష్కరించాల్సినవి ఉన్నాయన్నారు. ఇంకా రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఇళు, రుణాలను అందించాలని కోరారని వాటిని సిఎం దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామన్నారు. జన్మభూమిలో కార్డులను, ఫించన్లను అందిస్తామన్నారు. ఫించన్లు అందక పోవడానికి కార్డుల్లో వయస్సు తేడాలు, సదరం ధృవపత్రాలు లేకపోవడమే కారణమన్నారు. సమీపంలోనే క్యాంపులను ఏర్పాటు చేసి అర్హులకు సర్టిఫికేట్లు అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అఖరి సమయంలో కొందరికి ఇళ్ళు కట్టుకోమని హామీలిచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. వాటికి బిల్లులు మంజూరు చేయాలని సిఎం దృష్టికి తచ్చి పరిష్కరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఎస్సీ, ఎస్టీల కాలనీల్లో నిర్మించినా అవినీతి కారణంగా తగిన నాణ్యత లేనందున నేటవి శిధిలావస్థకు చేరాయన్నారు. సిఎంతో మాట్లాడి వాటి పునర్మిణానికి మ్యాచింగ్ గ్రాంట్లు మంజూరైయ్యేలా చూస్తానన్నారు. సమస్యలపై జనం నుంచి ఆర్జీలను స్వీకరించి అనంతరం పార్టీ పరంగా వాటిని సర్వే చేయించి పనులను పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు టీములుగా ఏర్పడి ఇంటింటిసమస్యలను అడిగి వాటిని ఫార్మేట్‌లో నమోదు చేస్తారని, ప్రతి ఇంటికీ టిడిపీ హయాంలో చేసిన మేళ్లను నమోదు చేసి వాటిని వారికి వివరిస్తారన్నారు, కరపత్రాలను అందిస్తారన్నారు. ప్రతి డోర్‌కు స్టిక్కరును అతికిస్తారన్నారు. అనంతరం సమస్యలను మండల స్థాయి అధికారులతో గ్రామాల సభలను ఏర్పాటు చేసి, కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. కిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలకు ముందుగా మాసూళ్లు ముగిసిన వెంటనే రోడ్లను పరిశుభ్రం చేయిస్తామన్నారు. పుంతరోడ్లను నిర్మించి రైతులకు వెపులుబాటు కల్పిస్తామన్నారు. కొన్ని చోట్ల మొక్కలను పాతి రెడీగా ఉన్న ట్రీగార్డులను బిగిస్తామన్నారు. కొన్ని మొక్కలు ఏదుపుగా పెరిగినందున వాటికి ట్రీగార్టులను తొలగించి అవసరమైన చోట్ల ఏర్పాటు చేస్తామన్నారు. జనం ఎక్కువగా ఎలక్ట్రికల్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, సిబ్బంది నిర్లక్ష్యం ఉందని, త్వరలోనే వాటిని చక్క దిద్దుతామన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి స్కిల్ డవలప్మఎంట్ సెంటరును ఉండిఐటిఐటో సిఎం చంద్రబాబుతో ప్రారంభింపు చేస్తానన్నారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్, జడ్‌పి కోఆప్షన్ మెంబరు గేదల జాన్, ఎంపిపి ఆరేటి వెంకటరత్నం, బండారు వేణుగోపాలరావు, సాగిరాజు సాంభరాజు, సాయిరాజులు మాట్లాడుతూ ఈయాత్రల్లో జనం నుంచి లభించిన ఆదరణ నాయకులకు, కార్యకర్తలకు ఉత్తేజం ఇచ్చిందన్నారు. పార్టీ సభ్వత్వాలు, కమిటీల నిర్మాణాల్లో ఈసంబంధాలను ఇముద్చుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి లక్ష్మి, జడ్‌పిటిసిలు తులసమ్మ, బేబీ, మోపిదేవి శ్రీనివాస్, కునుకు శ్రీనివాస్, కందుల బలరామ్, దండు సుబ్బరాజు, సత్తిబాబు, యిర్రింకి బుజ్జి, కాగిత బుజ్జి, అనంతలక్ష్మి, సుజాత, సూర్యనారాయణరాజు, కేశబోయిన తాత, తోట ఫణిబాబు తదితరులు పాల్గొన్నారు.



ఏఎంసీలో జనచౌతన్య యాత్రలపై సమీక్షిస్తున్న ఉండి ఎమ్మెల్యే శివ

## విశ్వమానవత సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

**కోనసీమ న్యూస్-జిఎన్.రావ్ :** విశ్వమానవత సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా కృత్రిమ కాలు అమర్చే వైద్య శిబిరాన్ని డిశంబర్ నెలలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వికలాంగ్ మహాసంఘటన్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వమానవత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లూరి శ్రీనివాస్‌చౌదరి ఆధ్వర్యంలో జరిగే ఈ వైద్య శిబిరానికి దరఖాస్తులు నమోదు చేయించుకోవాలని, చిన్న పిల్లల కోసం ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని వికలాంగ్ మహాసంఘటన్ నేత ఎన్.సురేష్ తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొనేందుకు మెడికల్‌బోర్డు సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు మరియు అంగవైకల్యం కలిగిన రెండు ఫొటోలను తీసుకురావాలని అన్నారు. వివరాలకు సెల్ : 9966673111ను సంప్రందించాలన్నారు.

## ఆర్టిసి రిజర్వేషన్ కౌంటర్‌లో స్వైపింగ్ మిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోనసీమ న్యూస్-జిఎన్.రావ్ :** అమలాపురం ఆర్టిసి డిపో రిజర్వేషన్ కౌంటర్లో ఏర్పాటుచేసిన స్వైపింగ్ మిషన్‌ను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చాలా సులభంగా ఈ స్వైపింగ్ మిషన్ ద్వారా టిక్కెట్లు పొందవచ్చన్నారు. ప్రయాణికులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకుని ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పిఎన్‌విఎం.సత్యనారాయణమూర్తి, ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, యూనియన్ నాయకులు మట్టపర్తి ఈశ్వరరావు, ఎన్‌కె.మూర్తి పాల్గొన్నారు.

## ఉండిలో చైతన్య యాత్రలో కదం తొక్కిన తెలుగుతమ్ముళ్లు!

**సైకిల్ తొక్కుతూ ఉండి అంతా కలియ తిరిగిన ఉండి ఎమ్మెల్యే శివ**

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** నియోజకవర్గ కేంద్రం ఉండిలో జనచైతన్య యాత్రలో తెలుగుతమ్ముళ్లు రెట్టించిన ఉత్సాహంగా కదం దొక్కారు. ఈ యాత్రలు ముగియడంతో ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు ర్యాలీ ముందు సైకిల్ తొక్కుతూ ఉండిలోని వీధులన్నీ కలియ తిరిగారు. దీంతో తెలుగు తమ్ముళ్ళలో ఉత్సాహం చెలరేగింది. ఉండి మార్కెట్ యార్డు నుంచి యాత్ర బయలు దేరింది. అన్ని వార్డుల్లో సీసీ రోడ్లకు ప్రారంభోత్సవాలు చేస్తూ, కొన్నింటికి శంకుస్థాపనలను ఉండి ఎమ్మెల్యే జరిపారు. చంద్రబాబు నాయకత్వం, ఎమ్మెల్యే శివ నాయకత్వాలు వర్ధిల్లాలని, తెలుగుదేశం జిందాబాద్ నినాదాలతో ఉండి మార్మోగింది. అడుగడుగునా తమ ప్రియ నేతలపై పూల రేకులను కురిపించారు. దండిగా బాణాపంచా మోతలతో ఉండి దద్దరిల్లింది. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాత్రలు ముగింపు కావడంతో నాలుగు మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఎంపిపిలు లక్ష్మి, పిన్నంరాజు వాణీ, ఆరేటి వెంకటరత్నం, పాలా వెంకటరత్నం, జడ్‌పిటిసి కరిమెరక తులసి, మన్నె లలితాదేవి, నేతల బేబి, సాగిరాజు సాంభరాజు, మంతెన సాయిరాజు, వైస్‌ఎంపిపి మంతెన కృష్ణకుమారి తదితరులు మాట్లాడారు. ముగింపు సభను మాజీ మంత్రి అబ్బరాజు పార్కులో జరిపారు.



# తీరని కష్టాలు




## మేధావులు పెరిగారు...

ఆంధ్రప్రదేశ్‌లో మేధావుల సంఖ్య మరీ పెరిగిపోయింది. అందుకే పిచ్చి కుదిరింది, రోకలిని తలకు చుట్టమన్నారు. రోకలిని తలకు ఎవరు చుట్టాలో తెలీక అమాయక ప్రజలు తల్లడిల్లుతున్నారు. దేశంలో నల్ల డబ్బును అడ్డుకునేందుకు పెద్దనోట్ల రద్దు అంటూ భారత ప్రధాని ప్రకటించేశారు. దీనికి ముందుగానీ, తర్వాత గానీ కనీస కసరత్తులేదని ఎన్నో సంఘటనలు రుజువు చేశాయి. కిలోబియ్యం రూపాయికే సర్కారు అందిస్తుంది. కానీ అవి తీసుకోవాలంటే మీకు డెబిట్ కార్డు తప్పనిసరి. ఇంటిముందుకు వచ్చేపాలవాడు స్వైప్ మిషన్ తేకుంటే పాలు తీసుకోకండి. మరి పాలు ఎలా..? పెద్ద నోట్ల కారణంగానే నల్లడబ్బు ఉందంటే మరి రెండువేల రూపాయలు నోటు ఎందుకు విడుదల చేశారో తెలీదు. ఇక సామాన్యుడు ఎవరైనా తనవద్ద ఓ పదో పరకో వెయ్యి నోట్లు దాచుకుంటే అవి మార్చుకోవడానికి బ్యాంకుల ముందు ఓ నాలుగురోజులు క్యూలైన్లలో నిల్చొని, 75 మంది పైగా ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వచ్చింది. ప్రభుత్వానికి నాలుగు వేలు ఇవ్వడం వేస్టనిపించింది. ఇంకేముంది ఆ పరిధిని రూ.2500కు కుదించారు. లక్షల కోట్లు బ్యాంకుల్లో జమ అయ్యాయన్నారు. బాగుంది. కానీ అవి నల్లడబ్బు కాదు. కేవలం సామాన్యుడు లెక్కల ప్రకారం స్వేదం చిందించి సంపాదించిన డబ్బు మాత్రమే.

**బిగ్‌బజార్‌లో నగదు మార్పిడి ఎలా సాధ్యం**

రెండోకథ ఏంటంటే... ఆర్బీఐ నుంచి వచ్చిన నగదు సరాసరి నల్లబజారుకు తరలిపోయింది. అందుకు రిజర్వు బ్యాంకు అధికారుల దృష్టికి వచ్చిన ఎన్నో నిదర్శనాలు కలిపిస్తాయి. సామాన్యుడు క్యూల్లో కష్టపడితే నల్లకుబేరులు దర్జాగా ఓ 20-25 శాతం లంచంతో బ్రహ్మాండంగా నల్లడబ్బును మార్చుకున్నారు. అంటే బ్లాక్ అనేది వ్యవస్థల ప్రక్షాళనతోనే సాధ్యం తప్ప ఇలా జరిగేది కాదని తేలిపోయింది. ఇక నోట్ల రద్దు విషయం కార్పొరేట్ ముందే తెలుసని ఓ వార్త హల్ చల్ చేసింది. దీన్ని ఖండించేందుకు, అంగీకరించేందుకు ఏ ఆధారం లేదు. జాతీయ బ్యాంకులు తమ ఏటిఎంలలో డబ్బులు పెట్టలేక తాళాలు వేస్తే బిగ్ బజార్ వంటి కార్పొరేట్లు రోజుకు కనీసం రూ.30 కోట్ల వరకు మార్పిడికి అవకాశం ఇచ్చాయి. ఇదెలా సాధ్యం అని ప్రశ్నించకండి. నమో..




నమ: అనుకోవడం మినహా ఏమీ చేయలేం...

**ఆంధ్రారూటే వేరు...**

దేశంలో...కాదు..కాదు.. ప్రపంచంలో ఎక్కడ ఏ గొప్ప జరిగినా నేనే కారణం అని చెప్పే ఏపీ సీఎం చంద్రబాబునాయుడు.. నవంబర్ 8 నుంచి ఇప్పటి వరకు మూడు రకాల పల్లవిని అందుకున్నారు. ఇకటి నోట్ల రద్దును నేనే కారణం అనేది మొదటి మాట ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతో కొత్త పాట మొదలెట్టారు. చిల్లర సమస్య పరిష్కరించాలని. ఇదెలాగూ తప్పనిసరిగా చేయాల్సిన అంశం. సో ఈ ఘనత ఆయన ఖాతాలో పడిపోవాలని తాపత్రయం. ఇప్పుడు మరో చరణం అందుకున్నారు. రెండు రోజుల్లో నగదు రహిత లావాదేవీలు చేయాలని, ప్రస్తుతం నెలకొన్న నోట్ల కొరత సమస్యను సులభంగా అధిగమించే ఏకైక మార్గం నగదు రహిత చెల్లింపులే. ఇపుడు ఇదే విషయమై ప్రభుత్వం విస్తృతం ప్రచారం చేపట్టింది. ప్రజలతో జరిపే లావాదేవీల్లో ఈ పోస్, స్వైప్ మిషన్లను వాడుతుందట. వ్యాపార, వాణిజ్య సంస్థలూ ఈ మిషన్లువాడాలట. ఇక్కడా పక్కదేశాల ప్రస్తావన లేకుంటే ఆయన బాబు ఎలా అవుతారు. రేషన్ షాపుల్లోనూ బియ్య కోసం డెబిట్ కార్డులు, డెబిట్ కార్డులున్నవాడు రేషన్ షాపులకు ఎందుకు వెళ్తాడో బాబుకే తెలియాలి.

దేశంలో 13 రాష్ట్రాల్లో నారాయణకు విద్యా సంస్థలు ఉన్నాయి. ప్రీ ప్రైమరీ స్కూల్ నుండి ప్రొఫెషనల్ కాలేజీల దాకా దేన్నీ వదలకుండా అన్ని స్థాయిల్లో నారాయణ విద్యాసంస్థలు స్థాపించారు. నారాయణ కాలేజీ వెబ్ సైట్ ప్రకారం సుమారు రూ.3 లక్షల మంది పిల్లలు ఆయన విద్యా సంస్థల్లో చదువుతున్నారు. నారాయణ విద్యాసంస్థలు అంటే ఫీజులు భారీగానే ఉంటాయి. ఒక్కో విద్యార్థి మీద కనీసం ఏడాదికి రూ.5 వేలు లాభం వచ్చినా నారాయణ ఏడాది సంపాదన రూ.150 కోట్లు అయ్యింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నామినేషన్‌తో పాటు దాఖలు చేసిన అఫిడవిట్‌లో తన ఆదాయం రూ. 46 లక్షలు (రూ.46,11,410) అని ప్రకటించారు. భార్యా పిల్లలకి కలిపి మరో మూడున్నర కోట్లు వస్తుందనీ, 2012 – 13 ఆర్థిక సంవత్సరంలో తమ కుటుంబ ఆదాయం సుమారు రూ.4 కోట్లు అని అఫిడవిట్‌లో తెలిపారు. జనాల లెక్క ప్రకారం రూ. 150 కోట్లు ఉంటుంది. ఆయనేమో రూ.4 కోట్లు అని చెబుతున్నారు.

## విద్యా వ్యాపారానికి లైసెన్స్ ఇవ్వండి

నారాయణ విద్యాసంస్థల్లో చదివే రూ.3 లక్షల మంది పిల్లల్లో, ఒక్కొక్కరి నుండి వ్యక్తిగతంగా ఆయన ఏడాదికి కేవలం రూ.130 మాత్రమే లాభం తీసుకుంటే రూ.4 కోట్లు అవుతుంది. మనదేశంలో విద్యా వ్యాపారం అనుమతించరు (షాక్ అవకండి ... పేపర్ మీద, మన చట్టాల్లో అలాగే ఉంది). నారాయణ విద్యాసంస్థలని నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ నడుపుతుంది. దాదాపు ప్రైవేటు విద్యాసంస్థలు అన్నీ ఎదో ఒక సొసైటీ పేరు మీద నడుస్తాయి. విద్యాసంస్థల నిర్వహణ ద్వారా వచ్చే లాభాల్లో కేవలం 15% మాత్రమే యాజమాన్యం తీసుకోవచ్చు. మిగిలినది విద్యాసంస్థ అభివృద్ధికి ఖర్చు పెట్టాలి. సో, నారాయణ విద్యాసంస్థలు ఈ నిబంధన పాటిస్తున్నాయేమో మనకి తెలియదు. సొసైటీ రికార్డులు చూస్తే కాని మనకి తెలియదు. కాబట్టి, మంత్రి నారాయణ వ్యక్తిగత ఆదాయం ఏడాదికి నాలుగు కోట్లు అని, నారాయణ సొసైటి ఆదాయం రూ.150 కోట్లు ఉండొచ్చుని సరిపెట్టుకుందాం. నోటి లెక్కలు వేసినా నారాయణ స్కూల్స్‌కి ఇంతకన్నా చాలా రెట్లు ఎక్కువ ఆదాయం వస్తుంది. ఆ డబ్బుంతా వాళ్ళు లెక్క చూపించుకోలేరు లెక్క చూపించని డబ్బుని బ్లాక్ మనీ అంటారు. సో, విద్యా వ్యాపారం చట్ట విరుద్ధం అనే నిబంధన కారణంగా బ్లాక్ మనీ పోగుబడటం తప్ప అటు ప్రభుత్వానికి లాభం లేదు, ఇటు జనానికి ఎప్పుడూ లాభం లేదు. ప్రభుత్వం పారదర్శకత పాటిస్తే విద్యా వ్యాపారానికి లైసెన్స్ ఇచ్చి టాక్స్‌ల పరిధిలోకి తెచ్చి, నల్లడబ్బుని అరికడదాం... ఇప్పుడు ఈ కథనం సోషల్ మీడియా హల్‌చల్ చేస్తుంది.

ప్రపంచంలో ఏ దేశమైన ప్రజలు దాచుకున్న కష్టార్జితాన్ని విత్‌డ్రా చేయడానికి లేకుండా చేసిందా? అని ప్రధాని మోడీని అడగాలనుకుంటున్నా.....

నోట్ల రద్దు వ్యవస్థీకృత లూటీ, చట్టబద్ధమైన దోపిడి మాత్రమే

- మన్మోహన్



## దేశంలో నోట్ల కొరతకు కారణం

- దేశంలో 74% ప్రజలు తమ పేరును రాయగలరు
- గ్రామాల్లో కేవలం 6% ప్రజలు మాత్రమే ఏటీఎంలను ఉపయోగిస్తారు.
- దేశంలోని 2లక్షల ఏటియంలకు కేవలం 3 వేల మంది టెక్నిషియన్లు ఉన్నారు. వారికి కూడా హార్డువేర్ & సాఫ్ట్‌వేర్ పరిజ్ఞానం లేని వారు. వాళ్ళు చేసేదల్లా కేవలం ఏటీఎంలను నింపడమే... అదీ 5 నెలల్లో 20 వారాలు ఏటీఎంలో డబ్బుని పెడతారు.
- పెద్దనోట్లు రద్దుకానప్పుడు ఏటీఎంల్లో రూ.40లక్షలు వేసేవారు ప్రస్తుతం వాటిలో రూ.2.5 లక్షలు మాత్రమే పెడుతున్నారు.
- నివేదికలు : పీపుల్స్ రీసర్చ్ ఇండియా కన్స్యూమర్ ఎకానమి, (ప్రైస్)2, నోట్ల రద్దుతో 2 లక్షల ఏటీఎంలలో 15 వేల ఏటియంలు మాత్రమే కొత్తనోట్ల విడుదల చేయటానికి రెడీగా ఉన్నాయి.(ఇండియన్ ఎక్స్‌ప్రెస్, నవంబరు 16,2016)

**ఏటీఎంల పునరుద్ధరణ**

- ఏటీఎంలను నింపేపనిని టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో చేస్తారు. ఆ ప్రాంతానికి ఆర్‌బీఐ విడుదల చేసినదాన్ని బట్టి గ్రామీణప్రాంతాలకు ప్రాధాన్యత నిస్తారు. రోజుకు 12 వేల నుంచి 14 వేల ఏటీఎంలను కొత్త నోట్లకు అనుగుణంగా మార్చుతున్నారు.


- నెట్ సేకరణ బోస్

## ప్రభుత్వం రక్షించేదెవరిని ?

**రోజుకు రూ.1,110 కోట్లు దోచేస్తున్న కార్పొరేట్లు**

నోట్ల మార్పిడిలో వారం రోజుల్లోనే దేశ వ్యాప్తంగా 55 మంది సామాన్య ప్రజలు మరణించారు..అది మీకు తెలుసా...తెలిసి నటిస్తున్నారా...నల్లధనం వున్న వారు ఎవరు క్యూలో బ్యాంకుల దగ్గర రోజుల తరబడి నిలబడి నోట్లు మార్చుకొన్నారా..ఎవ్వరైనా చనిపొయారా...సామాన్య ప్రజలు బ్యాంకులో దాచుకొన్న డబ్బులను కార్పొరేట్ దొంగలు 2 లక్షల కోట్లను అప్పుగా తీసుకొని తిరిగి కట్టకుండా ఎగ్గొట్టారు. వారు కట్టాలిసిన ఏడు లక్షలకోట్లు నరేంద్రమోడీ ప్రభుత్వం రద్దు చేసింది. దేశ ప్రజలకు చెందవలిసిన కార్పొరేట్ వర్గాల ప్రత్యేక్ష పన్నులు 33.35 లక్షల కోట్ల బకాయిలు కట్టకుండ ఎగ్గొట్టారు. ..వారిని ఈ ప్రభుత్వం రక్షిస్తుంది. బీజేపీ అధికారంలోకి వచ్చాక 2014-15లో మాఫీ అయిన కార్పొరేట్ పన్ను 5లక్షల 89వేల కోట్ల రూపాయలకు పెరిగింది. గత 10ఏళ్లలో మాఫీ అయిన కార్పొరేట్ పన్నులన్నీ కూడుకుంటే మొత్తం 42లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. అంటే రోజుకు రూ.1,110 కోట్లు ప్రతి రోజూ కార్పొరేట్లు దోచుకుంటున్నారు. సామాన్య ,మధ్యతరగతి ప్రజలు మాత్రం పన్నులు కడుతూనే ఉన్నారు.. బ్యాంకుల ముందు క్యూలు కడుతూనే ఉన్నారు...

అది కూడా ఒకరోజుకి రూ.2500 పరిమితితో! మోడీ ఎన్నికల ముందు వందరోజుల్లో విదేశాల్లో ఉన్న 80 లక్షల కోట్ల నల్ల ధనాన్ని దేశంలోకి తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు వారి బ్యాంకు అకౌంట్లో వేస్తాము అని చెప్పినా మీరు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా కూడా




నిమ్మకు నీరెత్తినట్లువున్నారు.సామాన్య ప్రజల వద్ద నల్లధనం ఉండదు...వారు పెద్దనోట్ల రద్దుకు వ్యతిరేకం కాదు..

దేశంలో 85% నోట్లను రద్దు చేసేటప్పుడు ఏమాత్రం ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయక పోవడం ఎంత వరకు న్యాయం 500/1000 నోట్లు రద్దు చేసి 2000 నోట్లు ప్రవేశ పెట్టి చిల్లర సమస్యను ప్రజల పైకి అన్యాయంగా రుద్దటం అన్యాయం కాదా...మరో పేద్ద నోటును రంగ ప్రవేశం చేయించి పెద్ద నోట్ల రద్దును ఎలా సమర్థించుకోగలరు? దీనికి మేం సపోర్టు చేయాలా... దీనిని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.


**- సామాన్య భారతీయ పౌరుడు**

## నోట్ల రద్దుతో రూ.1.28 లక్షల కోట్లు నష్టం

**(50 రోజుల్లో జరిగే నష్టం)**

పారిశ్రామిక రంగాలకు 61,500 కోట్లు నగదు నష్టంతో పరిశ్రమకు కావాల్సిన ముడి సరుకులను అందించలేవు. నోట్ల రద్దుతో వినియోగదారులకు కొత్త నోట్లు అందించడంతో బ్యాంకు కార్యకలాపాలు పూర్తిగా స్థంభించాయి.దీంతో 35,100 కోట్లు నష్టం ఆర్‌బీఐ, ప్రభుత్వానికి కొత్త నోట్లు ముద్రించడానికి, రవాణాకు, జాతీయ రహదారుల్లో టోలు నష్టం–రూ.16,800 కోట్లు నష్టం ప్రజలకు ఉత్పాదక రంగంలోని పనులకు వెళ్లకుండా క్యూలో నిటబడటం వల్ల -1500 కోట్ల నష్టం. మొత్తంమీద నోట్ల రద్దుతో దేశానికి రూ.1.28 లక్షల కోట్ల నష్టం.

## తహసీల్దార్ చిట్టిబాబు సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే అయితాబత్తుల



**కోనసీమ న్యూస్–జిఎన్.రావ్ :** విధి నిర్వహణలో విత్తన సేవలతో పాటు సామాజిక సేవా రంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న తహసీల్దార్ నక్కా చిట్టిబాబు సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఇటీవల రెడ్‌క్రాస్ సంస్థ నుండి అవార్డును అందుకున్న తహసీల్దార్ చిట్టిబాబు సన్మాన మహోత్సవాన్ని స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ విధి నిర్వహణలో నిత్యం తీరిక లేకుండా ఉండే ఉద్యోగులు సామాజిక సేవలో సైతం ఆయా సేవలను అందించడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ విరాళాల సేకరణలో ప్రతిభ కనబరిచిన తహశీల్దార్ చిట్టిబాబుకు అవార్డు రావడం ప్రసంశనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. కేశవదాసు రాంబాబు, ఆర్డీవొ జి.గణేష్‌కుమార్, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, మాజీ ఎమ్మెల్యేలు చిల్లా జగదీశ్వరి, కుడుపూడి చిట్టబ్బాయి, బిసి కార్పోరేషన్ డైరక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, కౌన్సిలర్ దేవరపల్లి శాంతికుమార్, రెవెన్యూ సంఘ నేత వివిఎస్.దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగులోనే పాలన ఉండాలి

**రాజధాని ప్రతినిధి ,(తుళ్ళూరు) :** నవ్యాంధ్రరాజధాని పాలన తెలుగులోనే ఉండాలని పి. గౌరీ శంకర్ సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ మేరకు మహారాక్ష్మలోని మహాబలిపురం, నుంచి బొదలుకుని రాజధాని వరకు తన సైకిల్‌యాత్రను కొనసాగించినట్లు తెలిపారు. రాజధాని ప్రాంతం రాయపూడిలో తన ప్రచారం ముగించుకుని రాజధాని అమరావతిలోని గ్రామాల్లో పర్యటిస్తున్నామన్నారు. పాలనా వ్యవహారాలన్నీ తెలుగులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. తెలుగు భాషా ప్రాంతాలన్నింటిలో తన సైకిల్ యాత్ర ఉంటుందన్నారు.

## సద్గురు నారాయణగిరి స్వామి పూజా మహోత్సవాలు



**కోనసీమ న్యూస్–జిఎన్.రావ్ :** తూర్పుగోదావరి జిల్లా అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామంలో సమాధి పొందిన యోగిపుంగవుడు సద్గురు సూర్యనారాయణగిరి స్వామివారికి మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. విలసవిల్లి గ్రామంలో బసవయ్య అగ్రహారం రంగా సెంటర్‌లో నారాయణగిరి స్వామివారి ఆలయం ఉంది. ప్రతి ఏటా మార్గశిర మాసంలో షష్ఠి రోజు నుండి మూడు రోజుల పాటు నారాయణగిరి సమాధి వద్ద భక్తులు ఏకాహం, పూజలు జరుగుతాయి. అన్నసమారాధన కూడా నిర్వహిస్తారు. గ్రామస్తుల కథనం ప్రకారం 1920-1930 ప్రాంతంలో కేరళ నుండి భిక్షాటన కోసం వచ్చిన సూర్యనారాయణగిరి ధర్మప్రచారం చేస్తూ ఆధ్యాత్మిక భావాలతో ప్రజలకు చేరువై ఇక్కడే ఉండిపోయారని, గ్రామమంతా నారాయణగిరి అంటూ ఆప్యాయంగా పిలుస్తూ ఆయనను ఇంట్లో మనిషిగా చూసుకునేవారని స్థానికులు చెబుతారు. మహా పురుషుని పేరును రోజూ తలచుకోవాలని గ్రామంలో ఇంటిలో ఒకరికైనా నారాయణగిరి స్వామివారి నామకరణం పెట్టుకుంటామని చెబుతున్నారు. 1949 సంవత్సరం మార్గశిర బహుళ షష్ఠి రోజున నారాయణగిరి యోగా నిద్రలోనికి వెళ్లిపోయారు. అప్పటి నుండి ఆ రోజున గ్రామస్తులు ఆయనకు పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయనను యోగిగా చూసి సమాధి వద్ద మందిరం నిర్మించి ప్రతీ గురువారం భజనలు, ప్రసాద వితరణలు చేస్తారు. ఆయన లేకపోయినా, నమ్మకంతో తామంతా ఏడాది ఒకసారి సమాధికి మొక్కుతామని గ్రామానికి చెందిన సలాది లక్ష్మీనారాయణగిరి తెలిపారు.

## అమలాపురం పురపాలక సమావేశం



**కోనసీమ న్యూస్–జిఎన్.రావ్ :** అమలాపురం పురపాలక సంఘ సమావేశం మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు హాలులో చైర్మన్ చిక్కాల వినాయకరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కాంట్రాక్టర్ల తీరుపై వైసిపికి చెందిన ప్రతిపక్ష నేత చెల్లుబోయిన శ్రీనివాస్, వైసిపి కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిది నెలలు గడచినా కాంట్రాక్టర్లు ఎందుకు పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. గత మూడు సమావేశాల్లో ఒక కాంట్రాక్టరు వ్యవహార శైలిపై కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడంలేదన్నారు. కౌన్సిలర్లను అప్రతిష్ట పాలు చేసేవిధంగా కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 14వ వార్డులో అభివృద్ధికి పనికి మెటీరియల్ పెట్టినట్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారి చెప్పారని చైర్మన్ పేర్కొన్నారు. అయితే వార్డులో ఎక్కడ మెటీరియల్ దించాలో చెప్పాలని కౌన్సిలర్ ప్రశ్నించారు. ఒకదశలో అధికారపక్ష సభ్యులతో ప్రతిపక్ష సభ్యులు వాగ్వివాదానికి దిగారు. విద్యుత్‌నగర్ ప్రాంతంలో మున్సిపల్ లే అవుట్ సామాజిక స్థలంలో పార్కు అభివృద్ధికి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నేత చెల్లుబోయిన శ్రీనివాసరావు సూచించారు. టిపిఎస్ నిధులు రూ.207 కోట్లు త్వరలో పురపాలకసంఘానికి జమ కానున్నట్లు, సదరు ఆ నిధులతో 30 వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చైర్మన్ ప్రకటించారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ పరిధిలోని గడియార స్తంభం సెంటర్, దానిని ఆనుకుని ఉన్న షాపింగ్ కాంప్లెక్సుల సముదాయాన్ని నో లాస్, నో ప్రాఫిట్ ప్రాతిపదికన డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూషన్ ఆధ్వర్యంలో తొలగించేందుకు మున్సిపల్ చైర్మన్ చిక్కాల వినాయకరావు(గణేష్) అధ్యక్షతన కౌన్సిల్ అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్ణయించింది. ప్రతిపక్ష నేత చెల్లుబోయిన శ్రీనివాస్ ఈ విషయాన్ని ప్రస్తావించి వివరణ ఇవ్వాలని కోరారు. విలువైన షట్టర్లతో పాటు ఆదాయం వచ్చే వీటికి సంబంధించి బహిరంగ వేలం నిర్వహించకుండా ఆదాయానికి గంటి పెట్టారని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన చైర్మన్ గతంలో మీ కౌన్సిల్ హయాంలో 17, 20 వార్డులో మున్సిపల్ భవనాల తొలగింపులో మీరు ఏ విధానాన్ని అవలంబించారో ఇప్పుడు మేము అదే విధానాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ భవనాల తొలగింపు విషయంపై డిఈని అడిగితే ఈ విషయం తనకు తెలియదని చెప్పారని శ్రీనివాస్ అన్నారు. అయితే అధికారులు వివరణ ఇవ్వకుండానే చైర్మన్ జోక్యం చేసుకుని నేను అధికారులకు చెప్పే చేస్తున్నానని స్పష్టం చేశారు.షాపింగ్ కాంప్లెక్సులోని షాపులను ఖాళీ చేయమని ఎన్నిసార్లు కోరినా వారు చేయలేదని, అందుకే తొలగించాల్సి వచ్చిందని వివరించారు. మొత్తంమీద డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణలో నో లాస్, నో ప్రాఫిట్ ప్రాతిపదికన గడియార స్తంభం, షాపింగ్ కాంప్లెక్సులో బ్రిక్ డెబ్రిస్, ఆర్‌సిసి డెబ్రిస్, స్టీల్‌ను తొలగిస్తామని చెప్పారు. ప్రస్తుతం తొలగించిన షట్టర్లు సర్క్యులర్ బజార్‌లో ఉన్నాయని, ప్రస్తుతం ఉన్న ఐరన్ స్క్రాప్‌తో పాటు వాటిని వేలం నిర్వహిస్తామని చైర్మన్ వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, టిడిపి, వైసిపి, స్వతంత్ర కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సర్వే సమగ్రంగా ఉండాలి

**ఆర్డీవొ గణేష్‌కుమార్**



**కోనసీమ న్యూస్–జిఎన్.రావ్ :** అమలాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవొ జి.గణేష్‌కుమార్ వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవొ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలులో భాగంగా ప్రజాసర్వే సమగ్రంగా ఉండాలని అన్నారు. సర్వేలో భాగంగా ఆయా ప్రాంతాల్లో వలసలు వెళ్లినవారు, మృతిచెందినవారి వివరాలను సమగ్రంగా క్షేత్రస్థాయిలో విచారించి వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. డిశంబర్ 15నాటికి నీటి తీరువా వసూలు నూరు శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్య చర్యల్లో భాగంగా గుర్తించిన డంపింగ్‌యార్డుల స్థలాలను వెంటనే గ్రామ పంచాయితీలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లకు సూచించారు. ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకం కింద లబ్ధిదారులకు నివేశన స్థలం స్వాధీన పత్రాలను మూడు రోజుల్లో మంజూరు చేయాలని, నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని దీనిపై చర్యలు చేపట్టాలని ఆర్డీవొ ఆదేశించారు.

# మూగబోయిన విప్లవ కంఠం



కడసారి చూపు కోసం నిద్రలు మాని ప్రహరీ గోడలపై ఎదురు చూపు

దేశ సంపద ప్రజలకే చెంది, దేశప్రగతికోసం ప్రతిఒక్కరూ బాధ్యతగా శ్రమించి, అవసరాలకు తగ్గట్లుగా సంపదను వినియోగించుకోవడమే కమ్యూనిజం. అంతే కాని చాలా మంది అనుకున్నట్లు అరాచకవాదం కాదు..

మనిషిలో స్వార్థం పెరగకుండా, తరతరాలకు సంపాదించకుండా జనం హితం కోరే కమ్యూనిజాన్ని ఈనాటికి కూడా బ్రతికించిన విప్లవ నిప్పు కణిక ఫిడెల్ కాస్ట్రో. అతని సాహసం అసామాన్యం...

మన రాష్ట్రంలో ఒక జిల్లా అంత కూడా లేని దేశం..బానిసత్వంలో మగ్గిపోతుంటే గెరిల్లా దాడులు జరిపి పరాయి పాలనకు చరమగీతం పాడిన సాహసి కాస్ట్రో.. అతని చెలికాడు చెగువీరా ఇద్దరు ఈ ప్రపంచానికి మేటి యుగపురుషులని చెప్పక తప్పదు. అఖండ (యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ రిపబ్లిక్) రష్యా ముక్కలుగా మారి, కమ్యూనిజం అంతరిస్తుంటే, చైనా నెమ్మదినెమ్మదిగా క్యాపిటలిస్టుగా పంథా మారుతున్నా తన దేశంలో కమ్యూనిజాన్ని అజేయంగా నిలిపిన వీరుడు కాస్ట్రో. ఏ దేశం సౌభాగ్యంగా ఉన్నా అక్కడ అమెరికా కాలుపెట్టి, రాజ్యాలను కబళించి మధ్య ఆసియానంతటినీ ఈ రోజు రణరంగాంగా మార్చినా, తన దేశంవైపు చూడటానికి కూడా భయపడేట్లు అమెరికాను శాసించాడు. 638 సార్లు అమెరికా తనపై హత్యాయత్నాలను చేసినా నిండు నూరేళ్లూ (90ఏళ్ల) బ్రతికి అత్యంత అదృష్టవంతుడు. బహుశా కాస్ట్రో అంత అదృష్టవంతులు కాకపోబట్టే ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్, లిబియా అధ్యక్షుడు ముయమ్మార్ గడాఫీలు అమెరికా కుతంత్రాలకు బలయ్యారు. ఒకప్పుడు పాలు తేనెలు ప్రవహించిన మధ్య ఆసియా ఈ రోజు కాష్టంగా కాలుతుంటే అమెరికా చలికాసుకుంటోంది.

ప్రపంచ దేశాల ప్రభుత్వాలేవీ తమ ప్రజలకు భరోసా ఇచ్చే పరిస్థితుల్లో లేవు. ఒక్క రాజకీయాలు తప్ప అన్నీ ప్రైవేటయిపోయాయి. కార్పొరేట్లే రాజకీయాల్లో ప్రవేశిస్తున్నారు. వారే తమ స్వప్రయోజనాల కోసం ప్రజల్ని పీల్చి పిప్పుచేస్తూ అంతులేని ధనాన్ని పోగేసుకుంటూ, జాతిసంపద కొల్లగొడుతున్నారు. పేద, ధనిక మధ్య అంతరం అంతకంతకూ పెరిగిపోతున్న ఈ పరిస్థితుల్లో ప్రజలకు భరోసా నిచ్చే కమ్యూనిజమే కావాలని ప్రపంచ దేశాలు కోరుతున్నాయి. అయితే మీడియా మొత్తం పెట్టుబడుదార్ల గుప్పెట్లో ఉండటంతో కమ్యూనిజానికి వ్యతిరేక ప్రచారం జోరుగా ఉంటోంది.

## సోషలిజం నుంచి పెట్టుబడిదారుల వైపు

సోషలిస్టు దేశమైన మన దేశంలో ఒకప్పుడు నిరుపేదలకు ప్రభుత్వం భూమిని పంచింది. బ్యాంకులు జాతీయం చేసింది. ఇళ్లు కట్టించింది. లోన్లు మంజూరు చేసింది. అయితే ప్రస్తుతం అవన్నీ రాజకీయ నాయకుల ఎన్నికల్లో వాడే శుష్క వాగ్ధానాలుగా మిగిలిపోయాయి. వేల ఎకరాలు బడాబాబుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. పైసాపైసా ప్రజలు కష్టపడి దాచుకున్నది లక్షల కోట్లు కార్పొరేట్ సంస్థలకు రుణాలుగా వెళ్లిపోయాయి. దివాళా దిశలో బ్యాంకులు, విదేశాలకు అప్పు ఎగవేత దారులు, ఉరితాడుకు రైతులు, జీవశ్చవంలా సామాన్యుడు బ్రతుకుతున్నారు. ఇంచమించు ప్రపంచం అంతా ఇంతే... అందులో ప్రత్యేకం క్యూబా...

వీరుడు మరణించినా తరతరాలు ఆయన వీరత్వం ప్రజలకు స్ఫూర్తి నిస్తూనే ఉంటుంది. కమ్యూనిస్టు, సోషలిస్టు దేశాలు క్యాస్ట్రో మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నాయి. క్యూబా కన్నీటి సంద్రంగా మారింది. ఆయనలేకుండా ఎలా బ్రతికేదంటూ వాపోతోంది. పెట్టుబడీ అగ్రదేశం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఒక క్రూరుడు చనిపోయాడంటూ ఇకపై ప్రజాస్వామ్యం వైపు క్యూబా ప్రయాణించాలని పిలుపునివ్వడం కమ్యూనిస్టు దేశాలకు ఆగ్రహం తెప్పిస్తోంది.

## అమెరికా జాత్యాహంకారం


అమెరికా జాత్యాహంకారానికి కేరళ ప్రజలు ధీటుగా జవాబిచ్చారు. దేశం మొత్తంమీద మొదటి కమ్యూనిస్టు రాష్ట్రం మాదే అని, ఆయన మా ఆరాధ్యనాయకుడని వారు తెలిపారు. ఎప్పుడైనా భారత్ సందర్శిస్తే ట్రంప్‌కు నల్లజెండాలతో నిరసన తెలుపుతామని ఆ రాష్ట్రం తెలిపింది.

## మన కమ్యూనిస్టులు

దేశంలో మొదటి తరం కమ్యూనిస్టులుకు ఇప్పటి వారికి మధ్య చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో పుచ్చలపల్లి సుందరయ్య అసలు సిసలు సోషలిజం, కమ్యూనిజానికి చిహ్నంగా నిలిస్తే, కేరళ కమ్యూనిస్టు నేత ఊమెన్‌చాందీ ఇప్పటికీ సాధారణ జీవితం జీవిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో సుదీర్ఘ పాలన అందించిన కమ్యూనిస్టు నేత జ్యోతిబసు తన వారసులెవరినీ రాజకీయాల్లోకి తీసుకు రాకున్నా పారిశ్రామిక వేత్తలుగా నిలదొక్కుకున్నారు. అంటే ఒక రకంగా ఆయన తన కమ్యూనిజాన్ని, సోషలిజాన్ని తన వారసులకు అందించలేకపోయారు. ఈనాడు అమెరికాను సామ్రాజ్యవాద దేశంగా పేర్కొనే ఈనాటి బడాబడా కమ్యూనిస్టు నేతలంతా తమ పిల్లల్ని అమెరికా చదువులకోసం, సంపాదనకోసం పంపుతున్నవారే...

పుట్టుకతో కమ్యూనిస్టు కాకపోయినా కాస్ట్రో తుది శ్వాసవరకు సోషలిజానికి, కమ్యూనిజానికి బద్ధుడై బ్రతికారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, వర్గవిబేధాలు, దోపిడీ, దౌర్యన్యం, అణచివేత లేని సమసమాజం కోసం అహరహం శ్రమించారు. పాలనా బాధ్యతలనుంచి తప్పుకున్నా సోషలిజం, కమ్యూనిజాలపై చివరి వరకు అనేక శీర్షికలను పత్రికలకు అందించారు. పోరాటతత్వం, సాహసం , సత్యం వైపు నడిపించే ఆయన రచనలు ప్రపంచవ్యాప్త ప్రజలకు దిక్సూచిగా నిలుస్తాయనడంలో సందేహంలేదు.




## పరిపూర్ణ మానవతావాది కాస్ట్రో

ఫిడేల్‌కాస్ట్రో పరిపూర్ణ మానవతా వాది, ఆశ్రిత పక్షపాతి, ప్రపంచంలో ఎక్కడ అణిచివేతలు ప్రారంభమైనా అక్కడ తాను ప్రత్యక్షమయ్యేవాడు. మానవులంతా సమానమేనని, నీరు, నింగి, గాలి, ఎండ మాదిరిగా భూమి, సహజవనరులు, హక్కులు, అధికారాలు అందరికీ సమానమని గాండ్రించిన కంఠం ఆయనది. లక్షా ,పదివేల చదరపు కిలోమీటర్లలో కోటీ 26లక్షల జనాభా కలిగిన అతి చిన్న దేశం క్యూబా. 10 మంది అమెరికా అధ్యక్షుల ఆంక్షలు తట్టుకొని 99.8 శాతం అక్షరాస్యతను సాధించింది. 30వేల మంది డాక్టర్లను 40 పేద దేశాలకు, 50 వేల హెల్త్ వర్కర్లను 66 దేశాలకు పంపింది. 2015లోతల్లి నుంచి బిడ్డలకు హెచ్ఐవీ సోకకుండా జాగ్రత్తలు తీసుకున్న మొదటి దేశం. ప్రపంచంలో మొదటిసారి మహిళా సైనికులను ఆయన ఏర్పాటు చేశారు. మహిళలు మరింత బాధ్యతతోనూ, క్రమశిక్షణతోనూ పనిచేస్తారని మహిళానియామకాలను వ్యతిరేకిస్తూ ప్రశ్నించిన వారికి ధీటుగా జవాబు చెప్పారు. ప్రస్తుతం మనదేశంతో సహా అనేక దేశాలు ఈ ఒరవడిని అందిపుచ్చుకున్నాయి. ఆ చిన్న దేశంలో వ్యభిచారం ఉండదు.. ప్రతిమహిళా విద్యావంతురాలే.. దేశ ఉత్పాదకరంగంలో తన శక్తిసామర్థ్యాలను వినియోగిస్తారు. పురుషులతో దాదాపు సమానంగా గౌరవించబడేది ఒక్క క్యూబాలో మాత్రమే..ఒక్కమాటలో చెప్పాలంటే కాస్ట్రో ఈ శతాబ్దపు మహోన్నత వ్యక్తి .. అణచివేతలుంటే తిరుగుబాటులుంటాయని, సమ సమాజం నిర్మితమయితే ఉగ్రవాదానికి చోటుండదని తన ప్రతి క్రియతోనూ చాటిన యుగపురుషుడు కాస్ట్రో...

**- బోస్**

**హవానా :** క్యూబా విప్లవ పోరాటయోధ ఫిడెల్ క్యాస్ట్రో చితాభస్మం యాత్ర నాలుగురోజులపాటు 800 కిలోమీటర్ల దూరం సాగింది. చివరిన క్యూబా తూర్పున గల శాంటియాగో నగరానికి తీసుకువెళ్లారు. క్యాస్ట్రోకు అంతిమ వీడ్కోలు పలికేందుకు కొంత మంది రాత్రి నుంచే ఇళ్లవెలుపల నిర్మించిన ప్రహరి గోడల మీద పడుకుని వేచి ఉన్నారు. అక్కడ డిసెంబరు 4వ తేదీన అంతిమ సంస్కారం నిర్వహించారు. శవపేటికకు క్యూబన్ చిన్న జాతీయ పతాకాన్ని అలంకరించి 4వ తేదీ ఉదయం 7 గంటలకు పుష్పాలతో అలంకరించి ఆకుపచ్చని సైనిక వాహనంలోకి చేర్చారు. 50 సంవత్సరాలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ప్రియతమ నేతకు అంతిమ వీడ్కోలు పలుకుతూ హవానా వీధుల్లో రెండు వైపులా ప్రజలు బారుతీరి నిలుచుకున్నారు. చితాభస్మం యాత్ర క్యాస్ట్రో చేపట్టిన సామాజిక, ఆర్థిక సంస్కరణల మూలంగా అభివృద్ధి చెందిన గ్రామీణ ప్రాంతాల మీదుగా ప్రయాణించింది. హవానాలోని రెవల్యూషన్ ప్లాజాలో జరిగిన సంతాప సభలో క్యూబా, మెక్సిలో, ఈక్వెడార్, బొలివియా, వెనిజులా, దక్షిణాఫ్రికా దేశాల అధ్యక్షులు ఇంకా అనేక చిన్నచిన్న దేశాల నేతలు పాల్గొని క్యాస్ట్రోకు నివాళి అర్పిస్తూ ప్రసంగించారు.


# త్వరలో అమరావతికి విద్యుత్ సైకిళ్లు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** చైన్నయ్‌కి చెందిన వెల్‌టెక్ డాక్టర్ ఆర్ ఆర్, డాక్టర్ యస్. ఆర్. విశ్వ విద్యాలయం స్మార్ట్ సైకిళ్లను అమరావతి రాజధానిలోకి రానున్నాయి. దీనికి సంబంధించి పర్మిషన్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదించాల్సి ఉంది. ఫ్రెంచి కంపెనీ సహకారంతో అధునాతనమైన పర్యావరణ కాలుష్యరహిత నమూనా సైకిళ్లను తయారుచేసారు. వెల్‌టెక్, ఫ్రాన్స్‌కోల్‌తో కలసి నమూనాను తయారు చేయనున్నారు. ఫ్రెంచ్ యూనివర్సిటీ అనుబంధ సంస్థ సెంట్రల్ సూపర్‌టెక్ టెస్టింగులు నిర్వహించనుంది. పూనేకు చెందిన జోషీ ఎలక్ట్రానిక్స్ ఈ సైకిళ్లను ఉత్పత్తి చేయనుంది. సైకిలు చక్రాలకు వీల్ చైర్‌లకు విద్యుత్ శక్తిని హైఫ్రీక్వేన్సీ ఇంజను ద్వారా సెన్సార్‌తో ఏర్పాటు చేయనుందని ఫ్రెంచ్ కంపెనీ ఫ్రాంకోయిస్ బెర్నాట్ తెలిపారు. ఈ సైకిళ్ల ద్వారా పర్యావరణ కాపాడుకోవచ్చని ప్రో ఛాన్సలర్ చంద్రశేఖర్ తెలిపారు. ఎక్కువ సైకిళ్లను ఉత్పత్తి చేసి సైకిలు ధరను తగ్గిస్తామన్నారు.



# 2018 నాటికి బందరు పోర్టు

## మంత్రులు దేవినేని, కొల్లు





**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** మచిలీపట్నం పోర్టు నిర్మాణాన్ని 2018 నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర తెలిపారు. విజయవాడలోని రాష్ట్ర జలవనరులశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారిద్దరూ మాట్లాడుతూ పోర్టు నిర్మాణాన్ని వచ్చే ఏడాది. ప్రారంభించి 2018కి ఓడను పోర్టుకు తీసుకొస్తామన్నారు. బందరు అభివృద్ధి, పోర్టు నిర్మాణాన్ని అడ్డుకోవడం ప్రతిపక్ష నేతకు తగదన్నారు. పోర్టుతో మచిలీపట్నంతోపాటు టౌన్‌షిప్ ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులను ఏవిధంగా ప్యాకేజీని అందచేసామో అదే రీతీలో బందురుపోర్టు కోసం భూములిచ్చేవారికి ఇస్తామన్నారు. మచిలిపట్నం డెవలెప్‌మెంట్ అధారిటీ (మడ) అభివృద్ధికి బాధ్యతగల అధాకారిని నియమించామన్నారు. బందురు పోర్టు నిర్మాణం కోసం 14వేల ఎకరాల్లో పట్టాభూములివ్వగా, 5200 ఎకరాల ప్రభుత్వ భూమిని అందచేయండ జరుగుతుందన్నారు. టౌన్‌షిప్ కోసం మరో 10వేల ఎకరాలు, మిగిలిన భూమిని పరిశ్రమల కోసం వినియోగించనున్నట్లు వివరించారు.

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు విజయవాడలో డీటీపీ
ఆపరేటర్లు, సబ్ -ఎడిటర్లు,
డిజైనర్లు కావలెను
94406 62699, 96768 44442

విజయవాడ ఆటోనగర్ డిస్పోజబుల్ ఆటోమొబైల్స్
మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులకు, నన్ను ఆదరించి
అధ్యక్షుడిగా గెలిపించిన
మీ అందరికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ...





హబీబుల్లాఖాన్ ఉపాధ్యక్షుడు,
సయ్యద్ హుస్సేన్ ఆత్మీయ బంధువు
మహబూబ్ ఖాన్ సెక్రటరీ
అబ్దుల్ లతీఫ్ అహ్మద్
ముజాహిద్ అహ్మద్
ముజాహిద్ అహ్మద్ జవహర్ ఆటోనగర్, విజయవాడ, 9885217786

# స్వల్పంగా పెరిగిన పెట్రోల్

## తగ్గిన డీజిల్ ధర

**న్యూఢిల్లీ :** చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్ ధరలు లీటరుకు స్వల్పంగా 13పైసలు పెంచింది. డిజిల్ ధరను 12 పైసలు తగ్గించింది. సవరించిన ధరలు అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయి. సవరించిన తర్వాత ఢిల్లీలో లీటరు పెట్రోల్ రూ. 66.10కు చేరుతుంది. ప్రస్తుతం ఉన్న రూ. 65.93తో పోల్చుకుంటే 17పైసలు ఎక్కవ చెల్లించాల్సిన ఉంటుంది. డిజిల్ విషయానికి వస్తే 14 పైసలు తగ్గి రూ. 54.57కి దిగివస్తుంది. ప్రస్తుతం రూ. 54.71కు విక్రయిస్తున్నారు. చివరగా పెట్రోల్‌పై రూ. 1.46 డిజిల్‌పై రూ. 1.53ల ను చమురు మార్కెటింగ్ కంపెనీలు తగ్గించాయి.



శ్రీ కల్కి అందరివారు
ఎం.బేగ్
విశ్వశాంతి ధర్మ స్థాపకులు, దైవ సత్యస్వరూపి,
లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు
3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో
హో హో 1 లా ఇలాహ
హూ హూ 2 ఇల్లల్లాహు
హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహి
8143307812
ఎవరూ నరకాని పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ.

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
రాజధాని వార్తలు క్లాసిఫైడ్స్ - రూ.500/- మాత్రమే
94406 62699, 96768 44442

Editor : Pattan Hussain Khan, Printed and Published by him on behalf of Vastitude media pvt ltd. Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP. 522237. Printed at Jagathi Publications Ltd.D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18